



# న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com





సంపుటి : 21 | సంచిక : 103 | వెల : 4 | సోమవారం 13 ఏప్రిల్ 2026 | www.news9-india.com | హైదరాబాద్ | విశాఖపట్నం | పేజీలు : 12

# ఇంటర్ ఫలితాలు విడుదల

**హైదరాబాద్ :** కె.కేశవరావు, ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిలు ఇంటర్‌బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు.
తెలంగాణ ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాలు విడుదలయ్యాయి. ఈ మేరకు ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు, ప్రభుత్వ విద్యాశాఖ కార్యదర్శిలు ఇంటర్‌బోర్డు కార్యాలయంలో విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 3,23,807 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా, తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ మేరకు ఫలితాలను విడుదల చేసిన అనంతరం వివరాలను కేశవరావు వెల్లడించారు.ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాల కోసం ఈ లింక్‌పై క్లిక్ చేయండిఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల కోసం ఈ లింక్‌పై క్లిక్ చేయండి5:38, 12 2026 రాజన్న సిరిసిల్లా 58.69 శాతం ఉత్తీర్ణతఇంటర్ ద్వితీయ సంవత్సరంలో మొదటి మూడు జిల్లాలు వరసగా మేడ్చల్ 82.73 శాతం, జయశంకర్ - భూపాలపల్లి 82.34 శాతం, కొమురంభీమ్ 82.16 శాతం ఉత్తీర్ణత సాధించాయి. చివరి మూడు జిల్లాలు ఆదిలాబాద్ 62.50 శాతం, వరంగల్ 60.80 శాతం, రాజన్న సిరిసిల్లా 58.69 శాతం ఉత్తీర్ణత సాధించారురికార్డు సమయంలో సమాధాన పత్రాల మూల్యాంకనం పూర్తి ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం మార్చి 15 నుంచి ఏప్రిల్ 1వ తేదీ మధ్య 20 కేంద్రాల్లో సమాధాన పత్రాల మూల్యాంకన ప్రక్రియను రికార్డు సమయంలో పూర్తి చేసి, వేగంగా ఫలితాలను ప్రకటించారు.'గత ఏడాదితో పోల్చితే ఈసారి ఉత్తీర్ణత శాతం పెరిగింది'గత ఏడాదితో పోల్చితే ఈసారి ఉత్తీర్ణత శాతం పెరిగిందని అధికారులు తెలిపారు. విద్యార్థులు తమ ఫలితాలను సులభంగా తెలుసుకునేందుకు ఇంటర్ బోర్డు పలు మార్గాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. అధికారిక 2:28్రావీ, 12 ాజూతీ 2026 ఇంటర్ ఫస్ట్ ఇయర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా టాప్‌విడుదలైన ఇంటర్ మొదటి ఏడాది ఫలితాల్లో మేడ్చల్ జిల్లా తొలి స్థానంలో నిలిచింది. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొదటి స్థానం దక్కించుకుంది. గతేడాదితో పోలిస్తే ఉత్తీర్ణతశాతం పెరిగింది. ఇంటర్ మొదటి సంవత్సరం 66.20 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. రెండో ఏడాది విద్యార్థులు 70.58 శాతం ఉత్తీర్ణలయ్యారు.



## మహిళల రిజర్వేషన్ అమలుకు
# కేంద్రం తొందరపాటు

**న్యూ ఢిల్లీ :** కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శలు గుప్పించారు. బంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి మహిళా రిజర్వేషన్ల చట్టం అమలు చేయడానికి మోదీ సర్కార్ యత్నిస్తోందని ఆరోపించారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ల చట్టం అమలుకు కేంద్రం తొందరపెడుతోందన్న భావనను బలపరు స్తోందని విమర్శించారు. ఈ మేరకు భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఖర్గే లేఖ రాశారు. చట్టాన్ని ఎందుకు ఇప్పటివరకు అమలు చేయలేదు : ఖర్గే"ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రత్యేక సమావేశానికి సంబంధించిన మీ ( మోదీ) లేఖ నాకు అందింది. నారీ శక్తి వందన్ అధినియం-2023ని పార్లమెంట్ 2023 సెప్టెంబర్‌లో ఏకగ్రీవంగా ఆమోదించింది. ఈ కీలకమైన చట్టం తక్షణమే అమలులోకి రావాలని నేను అప్పుడే డిమాండ్ చేశాను. ఈ చట్టాన్ని తక్షణమే అమలు చేయడానికి విస్తృత ఏకాభిప్రాయం ఉందని మీరు (మోదీ) లేఖలో పేర్కొన్నారు. అయినప్పటికీ దాన్ని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదు. " అని ఖర్గే పేర్కొన్నారు. కాగా, ఏప్రిల్ 16 నుంచి నారీ శక్తి వందన్ అధినియంపై చర్చించేందుకు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు ప్రధాని మోదీ ఇటీవలే లేఖ రాశారు.



## కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై ప్రభుత్వం
# శరవేగంగా చర్యలు

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుల్లో భాగంగా ఉన్న బ్యారేజీల పునరుద్ధరణపై రేవంత్ సర్కార్ ఫోకస్ పెట్టిన సంగతి తెలిసిందే. తాజాగా.. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ మూడు బ్యారెజీల మరమ్మతుల పనులు వేగవంతం చేయాలని.. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. నేడు కాళేశ్వరం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై సెక్రటేరియట్‌లో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పునరుద్ధరణ పరీక్షపై ఆఫ్రీ ఇండియా ప్రతినిధులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఆఫ్రీ ఇండియాతో పాటు ఐఐటీ ముంబయికి డిజైన్ల బాధ్యతలు అప్పగించారు. డిజైన్లను ఖరారు చేసి సెంటర్ వాటర్ కమిషన్?కు పంపాలని నిర్ణయించారు. మరమ్మతు పనుల కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయాలని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి సూచించిన విషయాన్ని గుర్తు చేశారు. మేడిగడ్డ దగ్గర ఎన్డీఎస్ఏ సూచనతో డ్రిల్లింగ్ చేస్తూ పరీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు.కాగా, కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులోని మూడు బ్యారేజీలకు మరమ్మతులు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని సీఎం రేవంత్ అధికారులను ఇప్పటికే ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనల మేరకు వీలైనంత త్వరగా ఈ పనులను వేగవంతం చేయాలని చెప్పారు. ప్రాజెక్టు మరమ్మమతుల కోసం ప్రత్యేక కార్యాచరణను రూపొందించి నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. మరమ్మత్తులకు సంబంధించిన ఏజెన్సీలన్నింటిని అప్రమత్తం చేసి పనుల్లో వేగం పెంచాలని సూచించారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న పరీక్షలు, నమూనాల సేకరణను వర్షాకాలం ముందే పూర్తి చేయాలని స్పష్టం చేశారు.నీటిపారుదల శాఖ, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీల నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టేషన్స్‌తో టీమ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి పనిలో సెంట్రల్ వాటర్ కమిషన్ సభ్యులు ఉండేలా చూడాలన్నారు. మేడిగడ్డలో కుంగిపోయిన పిల్లరే కాకుండా మొత్తం 1.6 కిలోమీటర్ల బ్యారేజిని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అధికారులు వివరించారు. మేడిగడ్డ దగ్గర 500 బోరు బావులు తవ్వడానికి సంబంధించి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకు కావాల్సిన యంత్రాలను సమకూర్చుకుని వీలైనంత త్వరగా పని పూర్తి చేయాలని ఆదేశించారు. మరమ్మతులకు సంబంధించి డిజైన్లు సిద్ధం చేయాలని సూచించారు. డిసెంబరు వరకు చేయాల్సిన పనులపైన పూర్తి షెడ్యూల్ సిద్ధం చేయాలన్నారు. పనుల్లో జాప్యం జరగడానికి వీలు లేదని, నిధుల విషయంలో ఇబ్బంది రానివ్వమని స్పష్టం చేశారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంపు ఏర్పాటు చేయాలని సూచించారు. పనులు ప్రారంభం అయ్యాక తాను స్వయంగా వచ్చి పరిశీలిస్తానని చెప్పారు.




## ఇరాన్ వైఖరి వల్లే చర్చలు
# బెడిసికొట్టాయి



పాకిస్థాన్ వేదికగా ఇరాన్‌తో జరిగిన శాంతి చర్చలు ఎలాంటి ఒప్పందం లేకుండానే విఫల మైన నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హ ర్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపో కలను అడ్డుకునేలా తక్షణమే సముద్ర దిగ్బంధనాన్ని ప్రారంభించాలని అమెరికా నౌకాదళాన్ని ఆదేశించారు. ఈ కీలక జలమార్గంపై వ్యూ హాత్మక నియంత్రణ సాధించడం ద్వారా, ఇరాన్ ఆర్థిక వనరులను, వారికున్న ప్రధాన బలాన్ని పూర్తిగా దెబ్బతీయాలని ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ జలాల్లో ఇరాన్‌కు సుంకం చెల్లించిన ప్రతి నౌకను వెంబడించి అడ్డుకోవాలని తమ నౌకాద ళానికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు ట్రంప్ వెల్లడించారు. అవసరమైతే వాటిని ఆదేశించినట్లు ట్రంప్ తన 'ట్రూత్ సోషల్' పోస్ట్‌లో పేర్కొన్నారు.

## సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని
# తుక్డే-తుక్డే గ్యాంగ్ బెదిరిస్తోంది

తృణమూల్ కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయి లో విరుచుకుపడ్డారు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ. ఉత్తర బంగాల్ అభివృ ద్ధికి సరిపడా నిధు లు కేటాయి ంచకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. అదే క్రమంలో మదర్సాలకు సుమారు రూ. 6,000 కోట్లు కేటాయించారని విమర్శించారు. ఈ ప్రాంత ప్రజల కనీస అవస రాలను విస్మరించి, బుజ్జగింపు రాజకీ యాల్లో బిజీగా ఉందన్నారు. ఈశాన్య భారతాన్ని దేశాన్ని కలిపే వ్యూహాత్మకమైన సిలిగుఢి కారిడార్‌ను విడదీస్తామని 'తుక్డే-తుక్డే' ముఠా బెదిరిస్తోందన్నారు. అలాంటి వారికి ఎపీజ తన బుజ్జగింపు రాజకీయాల కోసం వీధుల్లో నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇచ్చిందని ప్రధాని ఆరోపించారు. ఉత్తర బంగాల్ నగరమైన సిలిగుఢిలోని కవాఖాలి మైదానంలో జరిగిన ఎన్నికల సభలో ప్రసంగించారు. ఈశాన్య ప్రాంతానికి ముఖద్వారంగా నిలిచే ఈ కారిడార్‌ను భారీ ఎత్తున అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు."దేశంలో ఒక 'తుక్డే-తుక్డే' గ్యాంగ్ ఉంది. అది సిలిగుఢి కారిడార్‌ను దేశం నుంచి విడదీస్తామని బెదిరిస్తోంది. వారు ఈశాన్య ప్రాంతాన్ని దేశం నుంచి వేరు చేయాలని కోరుకున్నారు. బుజ్జగింపు రాజకీయాలకు పాల్పడే ఎపీజ, అటువంటి వ్యక్తులకు వీధుల నుంచి పార్లమెంటు వరకు మద్దతు ఇస్తోంది. అదే ఎపీజ యొక్క నిజస్వరూపం. బీజేపీ దృష్టిలో సిలిగుఢి కారిడార్ అనేది దేశం, భద్రత, సమృద్ధికి సంబ ంధించిన ఒక కీలక మార్గం. ఈ ప్రాజెక్టు బం గాల్, సిక్కింలో రవాణా అనుసంధానాన్ని, వాణి జ్యాన్ని, పర్యాటకాన్ని భారీగా పెంపొందిస్తుంది.



## రేవంత్ రెడ్డి పేదల ఇళ్లు
# కూలగొడుతున్నారు.



**సిద్దిపేట జిల్లా, ఏప్రిల్ 12 :** సీఎం రేవంత్ రెడ్డి పేదల ఇళ్లు కూలగొడుతున్నారని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పేదల బతుకులు, ఇళ్లు కూల్చడానికి హైడ్రా తెచ్చారని ధ్వజమెత్తారు. (ఆదివారం) సిద్దిపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హరీశ్‌రావు సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్‌లకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడా రు. కాంగ్రెస్ పాలన ఏంటో రాష్ట్ర ప్రజలకు అర్థమైందని విమర్శించారు. రేవంత్ రెడ్డి కొత్త పథకాలు ఇవ్వలేదని, కేసీఆర్ హయాంలో ఉన్నవాటిని బంధు చేశారని ఆగ్రహించారు. గ్రామసభలు, వార్డు సభలో కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీస్తున్నారని అన్నారు. తెలంగాణ ఆరు గ్యారెంటీలు అమలు చేశామని కేరళ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి గొప్పలు చెబుతున్నారని విమర్శిం చారు. కేసీఆర్ రాకముందు 23 లక్షల పెన్షన్లు ఉండేవని.. కేసీఆర్ వచ్చాక 20లక్షలు పెంచి మొత్తం 43లక్షలకు పెన్షన్లు ఇచ్చారని ప్రస్తావిం చారు. రేవంత్ రెడ్డిది ఇంట్లో ఈగల మోత, బయట పల్లకి మోత అని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలే, ఉత్త ముచ్చట్లేనని సెటైర్లు గుప్పించారు. మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడగడానికి బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఏ మొహం పెట్టుకొని వస్తారని ప్రశ్నించారు. సిద్దిపేట అభివృద్ధిలో రాష్ట్రానికి ఆదర్శమని ఉద్ఘాటించారు. రేవంత్ రెడ్డికి సిద్దిపేట పగ, కుట్ర అని హరీశ్‌రావు ఆరోపించారు.

## ప్రముఖ గాయని ఆశా భోంస్లే మృతిపై
# సీఎం రేవంత్ విచారం



**హైదరాబాద్, ఏప్రిల్ 12:** ప్రముఖ గాయని ఆశా భోంస్లే మరణంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆదివారం ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో.. 'ఆశా భోంస్లే మరణం దేశంలోని సాంస్కృతిక, కళారంగాలకు తీరని లోటు. భారతీయ సంగీత రంగానికి ఆమె అందించిన సేవలు చిరస్మరణీయం. ఆశా కుటుంబ సభ్యులకు, అభిమానులకు, సంగీత ప్రపంచానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. ఆశా ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా' అని అన్నారు.లెజెండరీ గాయని ఆశా భోంస్లే మరణంపై రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆశా భోంస్లే మరణం కేవలం సినీ రంగానికే కాకుండా, యావత్ సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. ఏడు దశాబ్దాలకు పైగా వేల సంఖ్యలో పాటలు పాడి.. సంగీత ప్రియులను అలరించిన ఆమె గొంతు అమరం అంటూ కీర్తించారు. ఆశా భోంస్లే శాస్త్రీయ సంగీతం నుంచి పాప్ సాంగ్స్ వరకు, అన్ని భాషల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప గాయని అన్నారు. సంగీత రంగంలో ఆమె సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం ఆమెను 'దాదాసాహెబ్ ఫాల్కే', 'పద్మ విభూషణ్' వంటి అత్యున్నత పురస్కారాలతో గౌరవించిందని గుర్తు చేశారు.

## కవిత సంతోషపెట్టకపోయినా ఫర్వాలేదు
# కానీ ఏడిపించొద్దు



**మంచిర్యాల, ఏప్రిల్ 12 :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విషయంలో చెప్పేదేమీ లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు వ్యాఖ్యానించారు. పిల్లలు తండ్రిని సంతోష పెట్టకపోయినా ఫర్వాలేదు.. కానీ ఏడిపించవద్దని తెలిపారు. ఈ రాజకీయం ఉంటుంది, పోతుంది.. కానీ ఇతరులను బాధ పెట్టే తీరు మంచిది కాదని చెప్పుకొచ్చారు. రాజకీయ పార్టీలు ఎవరైనా పెట్టుకోవచ్చని అన్నారు. ప్రజల ఆదరణ లేకుంటే వృథానే కదా అని చెప్పారు. ప్రజల కోణంలో పార్టీ పెడితే తప్పు లేదని వ్యాఖ్యానించారు. వ్యక్తిగత సమస్యలతో పార్టీ పెడితే ఎవరూ పట్టించుకోరని పేర్కొన్నారు. తమకు పొత్తులు కలిసి రావని స్పష్టం చేశారు. పొత్తులతో పోటీ చేసినప్పుడల్లా ఓడిపోయామని ప్రస్తావించారు. 2014, 2018లో ఒంటరిగానే పోటీ చేసి గెలిచామని, అధికారంలోకి వచ్చామని గుర్తుచేశారు. 2023లో కూడా ఒంటరిగానే గట్టి పోటీ ఇచ్చి ఓడిపోయామని కేటీఆర్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌తో. బీజేపీ పొత్తు ప్రచారం అబద్ధం. బీఆర్ఎస్‌తో. బీజేపీ పొత్తు ప్రచారం అబద్ధమని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌తోనే బీజేపీకి అనుబంధం ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. తెలంగాణలో సమస్య లపై మేధావులు ఇప్పుడు ఎందుకు నోరు మెద పట్లేదని ప్రశ్నించారు. ప్రొఫెసర్ కోదండరాం లాంటి వాళ్లు ఇప్పుడు ఎక్కడ ఉన్నారో తెలియ ట్లేదని అన్నారు. బీఆర్ఎస్ పేరు మార్పుపై అధినేత కేసీఆర్‌దే తుది నిర్ణయమని స్పష్టం చేశారు. (ఆదివారం) మంచిర్యాల జిల్లాలో కేటీఆర్ పర్యటించి, పలు కార్యక్ర మాల్లో పాల్గొన్నారు. .డీలిమిటేషన్‌తో కొత్త నాయకత్వానికి అవకాశాలు వస్తాయని కేటీఆర్ స్పష్టం చేశారు. తమ పార్టీ డీలిమిటేషన్‌పై అభ్యంతరాల్లో అర్థం లేదని.. దక్షిణాదికి ఎలాంటి అన్యాయం జరగదని అన్నారు. ఇప్పుడున్న 545 ఎంపీల్లో సౌత్‌కు 24శాతం వాటా ఉందని ప్రస్తావించారు. 50శాతం సీట్ల పెంపుతో కూడా అదే వాటా వస్తుందని అన్నారు. ఇంకా అభ్యంతరం ఎందుకో అర్థం కావడం లేదన్నారు. ఎన్నికల్లో గెలుపు గుర్రాలే తమకు ముఖ్యమని.. ఈ విషయంలో ఎలాంటి మొహమాటం లేదని కేటీఆర్ స్పష్టం చేశారు.

# కరెంట్ కార్మికులపై కనికరం లేని యాజమాన్యం

**విద్యుత్ జేపసి భూపాలపల్లి డివిజన్ జాయింట్ సెక్రటరీ వేముల కిరణ్ గౌడ్**



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి ఏప్రిల్ 12 :** విద్యుత్ ఆర్టిజన్, ఆన్మ్యాన్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 8 నుండి చెప్పట్టిన సమ్మె 5 రోజుల వుతున్న ఇప్పటి వరకు యాజమాన్యం, ప్రభుత్వం పట్టించుకోకుండా చర్చలకు పిలువకుండా కాలయాపన చేస్తుందని విద్యుత్ జేఏసి భూపాలపల్లి డివిజన్ జాయింట్ సెక్రటరీ వేముల కిరణ్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజానికి వెలుగుని పంచెందుకు ప్రాణాలను సైతం పణంగా పెట్టి, విధి నిర్వాహనే ఆరాధ్య దైవంగా భావిస్తూ..రాత్రింబవళ్లు నిరంతరం శ్రమించే కరెంటోళ్ల ను పట్టించుకోకపోగా జెన్ కోలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను కొంతమంది అధికారులు, యూనియన్ లీడర్లు కలిసి కార్మికులను భయభ్రాంతులకు గురిచేసి డ్యూటీ చేసే విధంగా ప్రోత్సహించడం హేయమైన చర్యన్నారు. తెలంగాణ విద్యుత్ సంస్థలోని ట్రాన్స్ కో, జెన్ కో, టిజీ ఎస్పీడీసీఎల్, టీజీ ఎన్పీడీసీఎల్, సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్, ఆన్ మ్యాన్డ్ కార్మికులు, 9 ట్రేడ్ యూనియన్ సంఘాలు ఏకతాటిపైకి వచ్చి జేఏసీగా ఏర్పడి ఉమ్మడి పోరుకు దిగారని, రాష్ట్ర వ్యాప్తంగా సుమారుగా 19061 మంది ఆర్టిజన్లుగా సేవలందిస్తుండగా..ఆర్టిజన్ కార్మికులను ఏపీ ఏసీబీ రూల్స్ అమలు చేయాలని, ఆన్ మ్యాన్డ్ కార్మికుల సంస్థల విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. చనిపోయిన కార్మికుని కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలన్నారు. విద్యుత్ సంస్థలో పని చేస్తున్న సెపరేట్ కార్మికులకు జీవో 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. కార్మికులు సమ్మె నోటీసు ఇచ్చి 4, 5 రోజులు గడిచిన పలు దఫాలుగా నిరసన కార్యక్రమాలు తెలిపిన యాజమాన్యం గానీ, ప్రభుత్వం గానీ, చర్చలకు పిలవకుండా కరెంటు కార్మికులపై కనికరం లేకుండా కాలయాపన చేస్తూ కార్మికుల జీవితాలతో ఆడుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె విరమించేది లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత విద్యుత్ శాఖ మంత్రి నాటి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆదిలాబాద్ నుండి ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆర్టిజన్, ఆన్ మ్యాన్డ్ కార్మికులను కన్వర్షన్ చేస్తామని, ఆన్ మ్యాన్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించి వివిధ రకాల సమస్యలను పరిష్కరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేస్తూ, వేలాది విద్యుత్ కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని ఆయన ప్రభుత్వాన్ని, యాజమాన్యాన్ని కోరారు.

# నూతన వదు వరులను ఆశీర్వదించిన బొమ్మకంటి రమేష్



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12(** వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన నల్లబెల్లి శ్రీను కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బొమ్మకంటి రమేష్ ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బానోత్ భాస్కర్,గాజవేణి రమేష్, గోస్కుల తిరుపతి,గాజవేణి ధనుంజయ,గాజర్ల చరణ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్మీడియట్ ఫలితాల్లో భాషిత జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ






**కుత్బుల్లాపూర్,ఏప్రిల్ 12 :** ప్రభుత్వం ఆదివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఐడిపియల్ లోని భాషిత జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యా రంగంలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, స్థాపించిన తొలి ఏడాదే అనుభవజ్ఞులైన సంస్థలకు దీటుగా విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి రాష్ట్ర ఇంటర్మీడియట్ ఫలితాల్లో రికార్డు స్థాయి మార్కులతో ప్రభంజనం సృష్టించింది. ఎం.పి.సి విభాగంలో ప్రియ కేతన సాయి, ఎం. హన్విక్ 464/470 మార్కులతో స్టేట్ టాపర్లుగా నిలవగా, శిల్పిత హిమాని (463), షేక్ దియా (462), అను మేఘన రెడ్డి (461), చార్విక్ (461) అత్యుత్తమ మార్కులు సాధించారు. బై.పి.సి విభాగంలోనూ దీపికా రాజ్ (433/440), విజయ్ చౌదరి (431), బాలాజీ (428) మార్కులతో తమ మేధస్సును చాటుకున్నారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఛైర్మన్ డాక్టర్ దాయక సత్యనారాయణ, కరస్పాండెంట్ తాటిచర్ల శైలజ, డైరెక్టర్ టి. హేమలత పాల్గొని విద్యార్థులను అభినందించారు. కార్పొరేట్ స్థాయిలో నాణ్యమైన విద్యను అందిస్తూ, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ వహించడం వల్లే ఈ ఘనత సాధ్యమైందని కొనియాడారు. స్టేట్ ర్యాంకులు సాధించిన టాపర్స్ తల్లిదండ్రులను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించింది. తమ పిల్లల విజయంలో తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో విలువైనదని యాజమాన్యం ఈ సందర్భంగా పేర్కొంది. కేవలం అకడమిక్ మార్కులే కాకుండా ఐఐటీ-జేఈఈ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో విద్యార్థులను విజేతలుగా తీర్చిదిద్దడమే భాషిత లక్ష్యమని డైరెక్టర్ టి. హేమలత స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు , సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు.

# ఫిరోజ్‌గూడలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవ వేడుకల

**-- శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు**



**బాలానగర్ ఏప్రిల్ 13 :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మూసాపేట సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్‌గూడలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ పవిత్ర వేడుకకు భక్తులు భారీగా హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత అందంగా తీర్చిదిద్దారు. ఈ మహోత్సవానికి బాలానగర్ డివిజన్ మహిళా మోర్చా నాయకురాలు కేంసారం రూపా నాగరాజు ఆహ్వానం మేరకు రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ఘనంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఎల్లమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని ఆధ్యాత్మిక ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ "భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలైన దేవాలయ ఉత్సవాలు సమాజంలో ఐక్యతను, భక్తిని, సత్సంకల్పాలను పెంపొందిస్తాయి. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి" అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ బీజేపీ సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి, రమేష్, శ్రీశైలం, మల్లేష్, ప్రదీప్ రెడ్డి, మధు తదితరులు, మహిళా మోర్చా కార్యకర్తలు, భక్తులు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజాసమస్యలపై ఏవీ పురంలో సీపీఐ ఇంటింటి కార్యక్రమం

**-- ప్రజా సమస్యలపై గళమెత్తిన నాయకులు**





**బాలానగర్ ఏప్రిల్ 13 :** సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కూకట్ పల్లి మండలం పరిధిలోని ఏవీ పురంలో ఆదివారం సీపీఐ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కూకట్ పల్లి మండల కార్యదర్శి శ్రీ కృష్ణ పాల్గొని, స్థానిక ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏవీ పురంలో నివసిస్తున్న ప్రజలకు గతంలో ఇచ్చిన ఇండ్ల పట్టాలు కొందరికి మాత్రమే అందాయని, నేటికీ అనేక మందికి పట్టాలు అందలేదని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అదే విధంగా, నీటి బిల్లులు అధికంగా వస్తుండటంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే నీటి బిల్లులను తగ్గించాలని, వేసవిలో నిరుపేదల ప్రజలకు తాగునీటి సరఫరా నీటి బిల్లు కట్టలేని పరిస్థితిలో తగ్గించే నిర్ణయాలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ సమస్యల వల్ల రోజువారీ జీవనంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు తెలిపారు. ఈ సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కె. మనోచారి, శ్రీ రాములు, ఉమాదేవితో పాటు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు

# విజ్ఞాన జ్యోతి జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫలితాల జోరు -- విద్యార్థుల అద్భుత ప్రతిభ









**జూబ్లీహిల్స్ : ఏప్రిల్ 12** జూబ్లీహిల్స్ రోడ్ నెం. 2, శ్రీకృష్ణ నగర్‌లోని విజ్ఞాన జ్యోతి జూనియర్ కళాశాల ఈసారి ఇంటర్మీడియట్ ఫలితాల్లో విశేష ప్రతిభను కనబరిచి మరోసారి తన విద్యా ప్రమాణాలను చాటుకుంది. పోటీ ప్రపంచంలో నాణ్యమైన విద్యతో విజ్ఞానవంతులను తయారు చేయడంలో తాము ముందుంటామని ఈ ఫలితాల ద్వారా నిరూపించింది.

ఈ ఏడాది కళాశాల టాపర్‌గా అదునూరి సిరి 987/1000మార్కులు సాధించి మొదటి స్థానాన్ని కైవసం చేసుకుంది. ద్వితీయ స్థానంలో దాసరి సాయి రిషిక్ 976/1000 మార్కులతో నిలిచి తన ప్రతిభను చాటాడు. మూడవ స్థానాన్ని శశాంత్ మరియు నందిని కుమారి ఇద్దరూ 975/1000 మార్కులతో ఉత్తమ ప్రతిభ కనబరచారు. విద్యార్థులు సాధించిన ఈ అద్భుత ఫలితాలు కళాశాల బోధనా ప్రమాణాలు, ఉపాధ్యాయుల నిబద్ధతను ప్రతిబింబిస్తున్నాయి. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం, తల్లిదండ్రుల సహకారం కలిసి ఈ విజయానికి కారణమని కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలను కొనసాగిస్తూ మరింత ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు.

కళాశాల యాజమాన్యం టాపర్స్ ను అభినందించారు. రాబోయే రోజుల్లో మరింత ప్రతిభతో కళాశాలకు మరిన్ని గౌరవాలు తీసుకురావాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది.

1) అదునూరి సిరి.
2) దాసరి సాయి రిషిక్.
3) శశాంక్.
4) నందిని కుమారి.

# గ్రంథాలయాలు విజ్ఞాన గనులు







**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 12 :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పేటలో కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మహమ్మద్ సర్వర్ అహ్మద్ ఆధ్వర్యంలో కలాం ఫౌండేషన్ గ్రామీణ గ్రంథాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రియనేస్తం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు పింగళి నాగరాజు, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సర్వర్ అహ్మద్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సభను ఉద్దేశించి పింగళి నాగరాజు మాట్లాడుతూ గ్రంథాలయాలు, విజ్ఞాన గనులు వీటిని వినియోగించుకోవడం ద్వారా మేధావులుగా రాజకీయ నాయకులుగా, ఉన్నత విద్యావంతులుగా, ఐఏఎస్, ఐపీఎస్, అధికారులుగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే విలువలను తెలియజేసే చరిత్ర గ్రంథాలయాలకు ఉన్నదని అన్నారు. అదేవిధంగా ఈ గ్రంథాలయాన్ని సర్వర్ అహ్మద్ తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది అలాగే ప్రభుత్వ ఉపాధ్యాయులుగా ఉంటూ అనేక సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్న డాక్టర్ సర్వర్ అహ్మద్ అభినందనీయులని కొనియాడారు. ఈ గ్రంథాలయాన్ని ప్రజలు విద్యార్థులు నిరుద్యోగులు, మేధావులు పక్క గ్రామాల ప్రజలు అందరూ వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈటీవీ సీనియర్ రిపోర్టర్ అబ్దుల్ రజాక్, ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కొట్టే రాజిరెడ్డి, జర్నలిస్ట్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు షఫీ అహ్మద్, కలాం ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి కొండపర్తి సదయ్య, కలాం ఫౌండేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ పెండ్యాల సలేంద్రం, కలాం ఫౌండేషన్ కోశాధికారి గడ్డం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు సుల్తానా బేగం, సభ్యులు పోలో రామ్మూర్తి , మహిపాల్ రెడ్డి ,వల్లాల రాజేందర్, అడ్వకేట్ రమేష్, నాగేశ్వరరావు, ఖైరుద్దీన్, ముస్తక్ ,బొచ్చు సమ్మయ్య, బొమ్మ కంటి రమేష్ వర్మ, దుర్గం సూరయ్య, కొండపర్తి రమేష్, రేలా విజయ్ ,తదితరులు పాల్గొని సభను విజయవంతం చేశారు

## ఇంటర్‌లో ఫెయిల్ అవుతానన్న భయంతో సూసైడ్.. కానీ మెరిట్ మార్కులతో పాస్



**ఖమ్మం:** ఇంటర్ ఫలితాల వేళ తీవ్ర విషాదం నెలకొంది. పరీక్షల్లో ఫెయిల్ అవుతాన్న భయంతో ఫస్టియర్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్నాడు. ఖమ్మం జిల్లాలో ఈ విషాద ఘటన చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళ్తే.. బోనకల్ మండలం రాంపల్లి గ్రామానికి చెందిన గంగదేవుళ్ల అక్షాంత్ ఇటీవల ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రాశాడు. కానీ పరీక్షలు సరిగ్గా రాయలేదని తెగ బాధపడ్డాడు. ఈ క్రమంలోనే రెండు రోజుల కింద మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే ఆదివారం ఇంటర్ బోర్డు విడుదల చేసిన ఫలితాలను చెక్ చేయగా అన్ని సబ్జెక్టులు పాస్ కావడం గమనార్హం. అక్షాంత్‌కు సబ్జెక్టుల వారీగా ఇంగ్లీష్‌లో 67, సంస్కృతంలో 60, మ్యాథ్స్-1లో 40, మ్యాథ్స్-2లో 58, ఫిజిక్స్‌లో 49, కెమిస్ట్రీలో 54, ఇంగ్లీష్ ప్రాక్టికల్స్‌లో 19 మార్కులు వచ్చాయి. మొత్తంగా ఫస్టియర్‌లో 470 మార్కులకుగానూ 347 మార్కులు సాధించిన బీ గ్రేడ్‌లో ఉత్తీర్ణుడయ్యాడు. కానీ ఫలితాలు రాకముందే, ఫెయిల్ అవుతాననే భయంతో అక్షాంత్ ఆత్మహత్య చేసుకున్నాడని తలిదండ్రులు విలపిస్తున్నారు. ఇవాళ ఫలితాల వెల్లడి ఉండటంతో టెన్షన్ పడిపోయాడు. పరీక్షల్లో ఫెయిల్ అవుతాననే భయంతో మధిరలో రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే కొద్దిసేపటి క్రితం విడుదలైన ఫలితాల్లో 347 మార్కులు సాధించి, ఇంటర్ ఫస్టియర్ పాసయ్యాడు. ఈ విషయం తెలిసి విలపిస్తున్నారు.

# మండే ఎండల్లో హైదరాబాద్ డార్జిలింగ్.. తక్కువ ధరకే సూపర్ ఆఫర్

**హైదరాబాద్:** పిల్లలకు సమ్మర్ హాలీడేస్ వచ్చేస్తున్నాయి. ఓవైపు ఎండలు మండిపోతున్నాయి. ఈ క్రమ ంలో ఫ్యామిలీ మొత్తం ఎక్కడికైనా చల్లని ప్రదేశాలకు టూర్ వెళ్లాలని అనుకుంటున్నారా..? అయితే తక్కువ ధరకే డార్జిలింగ్ టూర్ కు వెళ్లే అవకాశం ఉంది. ఇక్కడి చల్లని వాతావరణం, ఎత్తయిన కొండలు, దట్టమైన అటవీ ప్రాంతం పర్యటకుల్ని అబ్బురపరుస్తోంది. ఈ మండే వేసవిలో శీతల ప్రాంతాల్లో ఎంజాయ్ చేయాలని అనుకుంటున్నారా..? అయితే మీకో గుడ్ న్యూస్. ఇప్పుడు తక్కువ ధరకే ఇండియన్ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొ



రేషన్ డార్జిలింగ్ టూర్ ను అందుబాటులోకి తీసుకొచ్చింది. పశ్చిమ్ బెంగాల్ లోని డార్జిలింగ్ ప్రాంతం ఎత్తయిన మంచు కొండలు, పచ్చని లోయలు, అద్భుతమైన తేయాకు పంటలకు ప్రసిద్ధి చెందింది. అందుకే వేసవిలో ఈ ప్రాంతానికి వచ్చేందుకు చాలామంది ఆసక్తి చూపిస్తుంటారు. అలాంటి వారికోసమే ఇండియన్? రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ టూరిస్ట్ తక్కువ ధరకే ప్యాకేజీని అందుబాటులోకి తెచ్చింది. మరి ఆ ప్యాకేజీ ఏంటి ఎన్ని రోజులు ఏఏ ప్రదేశాలు చూడొచ్చు? ధర ఎంత వంటి పూర్తి వివరాలు ఇక్కడ తెలుసుకుందాం.. ఈ టూర్ లో భాగంగా తొలిరోజు ఉదయం 10 గంటలకు హైదరాబాద్ ఎయిర్ పోర్టు నుంచి విమానం స్టార్ట్ అవుతుంది. బగ్ డోగ్రా ఎయిర్ పోర్ట్ చేరుకుంటారు. అక్కడి నుంచి డార్జిలింగ్ కు ప్రయాణం అవుతారు. రాత్రి డార్జిలింగ్ లో స్టే చేసిన తర్వాత రెండో రోజు తెల్లవారుజామున టైగర్ హిల్స్ కు వెళ్తారు. అక్కడ ఉన్న ఫేమస్ కాంచనజంగా పర్వత శిఖరాల నుంచి వెలువడే సూర్యుడిని చూస్తే మాటల్లో చెప్పలేని అనుభూతి కలుగుతుంది. ఆ తర్వాత హిమాలయన్ మౌంటెనిరింగ్ ఇన్ స్టిట్యూట్, జూపార్క్ ను సందర్శిస్తారు. టీ గార్డెన్ ను కూడా విజిట్ చేస్తారు. ఇక మూడో రోజు కాలింపాంగ్, మంగల్ ధామ్, డర్పిన్ ధారా హిల్స్ ను సందర్శిస్తారు. ఇక నాలుగోరోజు గ్యాంగ్‌టక్ చేరుకుంటారు. ఐదోరోజు కూడా గ్యాంగ్‌టక్ లోని అనేక టూరిస్టు సందర్శిస్తారు.

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ వరం, ఇక కొత్త రూపు..

**హైదరాబాద్:** కేంద్రం తెలుగు రాష్ట్రాలకు గుడ్ న్యూస్ చెప్పింది. సుదీర్ఘ కాలంగా ప్రతిపాదనలకు పరిమితం అయిన ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈ ప్రాజెక్టు ద్వారా రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణి కుల అవసరాలను తీరను న్నాయి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పూర్తయితే శ్రీశైలం ప్రయాణ ముఖ చిత్రమే మారి పోను ంది. ఇరు రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ మెరు గుపడుతుంది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి అధికారిక ప్రకటన దిశగా తుది కసరత్తు జరుగుతోంది. శ్రీశైలం ఘాట్ రోడ్డులో సుమారు 41 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ (ఆకాశ మార్గం) ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ వచ్చింది. దీని ద్వారా శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లే భక్తులు.. పర్యాటకులకు రానున్న రోజుల్లో ప్రయాణం మరింత సులభతరం కావడమే కాకుండా, ప్రకృతి అందాలను సరికొత్త కోణ ంలో చూసే అవకాశం లభించనుంది. నల్లమల అడవుల గుండా సాగే ఈ ప్రయాణం లో వన్యప్రాణులకు




ఎటువంటి ఆటంకం కలగకుండా, పర్యావరణాన్ని కాపాడుతూనే ఈ భారీ ప్రాజెక్టును చేపట్టాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గడమే కాకుండా, ప్రమాదాల ముప్పు కూడా తప్పుతుంది. అడవికి పైన పిల్లర్లపై నిర్మించే ఈ రహదారి వల్ల కింద ఉండే జంతువుల సంచారానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా డిజైన్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఇప్పటికే ప్రాథమిక సర్వేలు పూర్తయ్యాయి. శ్రీశైలం భక్తులకు వెసులుబాటుకేంద్ర ప్రభుత్వ సహకారంతో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ నిర్మాణ బాధ్యతలను చేపడుతోంది. తెలంగాణ, ఇటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దులను అనుసంధానిస్తూ సాగే ఈ రహదారి వల్ల ఇరు రాష్ట్రాల మధ్య రవాణా వ్యవస్థ మెరుగుపడుతుంది. పర్యాటక రంగ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఈ కారిడార్‌పై వ్యూ పాయింట్లు, ఇతర వసతులను కూడా కల్పించాలని ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. కేవలం రవాణా సౌకర్యమే కాకుండా, నల్లమల అటవీ ప్రాంత సౌందర్యాన్ని పర్యాటకులు ఆస్వాదించేలా ఈ ప్రాజెక్టును డిజైన్ చేస్తున్నారు. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించడం ద్వారా ఆధ్యాత్మిక పర్యాటకంతో పాటు ఎకో-టూరిజంకు కూడా భారీగా ఊతం లభిస్తుంది. త్వరలోనే ఈ నిర్మాణానికి సంబంధించిన పనులు పట్టాలెక్కనుంది. ఇందుకోసం రూ.18,500 కోట్ల బడ్జెట్ అవసరమవుతుందని అధికారులు అంచనాలు వేశారు. ఇది అందుబాటులోకి వస్తే శ్రీశైలం వెళ్లే భక్తులకు ప్రయోజనం చేకూరనుంది

## ఇంటర్ ఫలితాలు విడుదల.. రిజల్ట్ కోసం క్లిక్ చేయండి




**హైదరాబాద్:** ఇంటర్ వార్షిక పరీక్షల ఫలితాలు ఆదివారం విడుదలయ్యాయి. నాంపల్లిలోని ఇంటర్‌బోర్డు కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా ఈ ఫలితాలను విడుదల చేశారు. ఇంటర్ ఫలితాల్లో ఫస్టియర్‌లో 66.20 శాతం, సెకండియర్‌లో 70.58 శాతం మంది ఉత్తీర్ణులయ్యారు. ఇక ఇంటర్ ఫలితాల్లో మేడ్చల్ జిల్లా 82.73 శాతంతో టాప్‌గా నిలిచింది. 58.69 శాతంతో రాజన్న సిరిసిల్ల జిల్లా చివరలో ఉంది. ఇక బాలికలు 74.4 శాతం మంది ఉత్తీర్ణు లయ్యారు. బాలురు 57.69 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ పరీక్షలకు మొత్తం 9.5 లక్షల మంది హాజరవ్వగా.. ఫస్టియర్‌లో 3,23,807 మంది ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 3,58,490 మంది ఉత్తీర్ణత సాధించారు. తొలుత మధ్యాహ్నం 12:30 గంటలకు విడుదల చేస్తామని తెలిపిన అధికారులు, ఆ తర్వాత 11గ ంటలకే ముహూర్తాన్ని ఖరారు చేశారు. వాస్తవానికి ముఖ్యమంత్రి చేతులు మీదుగా రిలీజ్ చేయించాలని విద్యాశాఖ అధికారులు భావించినప్పటికీ సమయాభావం వల్ల వీలు కాలేదని తెలిసింది. ఇంటర్ ఫలితాలను వాట్సాప్‌లోనూ చెక్ చేసుకోవచ్చు. విద్యార్థులు 80969 58096 సెల్ నంబర్‌కు 'హాయ్' అని సందేశం పంపాలి.

## ఐపీఎల్ మ్యాచ్.. ఉప్పల్‌లో ట్రాఫిక్ ఆంక్షలు..



**హైదరాబాద్, ఏప్రిల్ 12:** ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ స్టేడియంలో ఇవాళ క్రికెట్ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో స్టేడియం పరిధిలో ట్రాఫిక్ ఆంక్షలు విధించారు పోలీసులు. స్టేడియం వద్ద ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేస్తున్నారు ట్రాఫిక్ పోలీసులు. ఉప్పల్ స్టేడియంలో క్రికెట్ మ్యాచ్ జరిగే రోజుల్లో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యే అవకాశం ఉన్నందున.. ఆయా రోజుల్లో ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నారు నగర పోలీసులు.

ఐపీఎల్ 2026 సీజన్‌లో ఏప్రిల్ 5వ తేదీ నుంచి మే 22వ తేదీ వరకు మొత్తం 7 మ్యాచ్‌లు ఉప్పల్ స్టేడియంలో షెడ్యూల్ అయ్యాయి. ఇప్పటికే ఒక మ్యాచ్ పూర్తవగా.. ఏప్రిల్ 13వ తేదీన మరో మ్యాచ్ ఉంది. ఎస్‌ఆర్‌హెచ్ - రాజస్థాన్ రాయల్స్ మధ్య ఈ మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో 13వ తేదీన మధ్యాహ్నం 12 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు ఉప్పల్ జంక్షన్ వైపు భారీ వాహనాల రాకపోకలపై ఆంక్షలు విధించారు. వరంగల్ - హైదరాబాద్ మధ్య ప్రయాణించే భారీ వాహనాలు ఘట్‌కేసర్ వద్ద ా== ఎక్కాలని పోలీసులు సూచించారు. స్టేడియం పరిసరాల్లో 5 ప్రధాన పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. సాధారణ ప్రజలకు స్టేడియం బయట 4 పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయగా.. స్టేడియం లోపల ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేశారు. స్టేడియానికి వచ్చేవారు మెట్రో, ఆర్టీసీ బస్సులను వినియో గించు కోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# ఇదెక్కడి మాస్ రా మావా. బటన్ నొక్కితే బండి నంబర్ ప్లేట్ ఛేంజ్

**హైదరాబాద్:** అర్ధరాత్రి సమయం.. జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్-1లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ వద్ద పోలీసులు డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా చేస్తున్నారు. అంతలో ఒక విలాసవంతమైన 'బీఎండబ్ల్యూ' కారు దర్జాగా దూసుకొచ్చింది. రొటీన్ తనిఖీల్లో భాగంగా పోలీసులు ఆ కారును ఆపారు. కానీ, ఆ కారు డోర్ తెరిచిన తర్వాత వెలుగు చూసిన విషయాలు చూసి ఖాకీలకే చెమటలు పట్టాయి కారు నడుపుతున్న వ్యక్తికి బ్రీత్ ఎనలైజర్ పరీక్ష చేయగా.. ఆల్కహాల్ స్థాయి ఏకంగా 137గా నమోదైంది. ఇక్కడి వరకు అంతా మామూలే




అనుకున్న పోలీసులకు.. కారు నంబర్ ప్లేట్లను గమనించినప్పుడు అసలు షాక్ తగిలింది. ఆ వాహనానికి ముందు భాగంలో ఢిల్లీ రిజిస్ట్రేషన్ (ఖా 6జవీ 7097) ఉండగా, వెనుక మాత్రం తెలంగాణ నంబర్ మెరుస్తోంది. ఇదేం విచిత్రం అని పోలీసులు ఆరా తీయగా.. నిందితుడు గౌతమ్ పొంతన లేని సమాధానాలు చెబుతూ వారిని తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశాడు. పోలీసులు కారును క్షుణ్ణంగా పరిశీలించగా.. స్టీరింగ్ పక్కనే ఒక రహస్య బటన్ కనిపించింది. ఆ బటన్ నొక్కగానే పోలీ కళ్లు బైర్లు కమ్మే సీన్ కనిపించింది. ఒక్క క్లిక్‌తో కారు ముందు, వెనుక ఉన్న నంబర్ ప్లేట్లు ఆటోమేటిక్‌గా ఫ్లిప్ అవుతూ మారిపోతున్నాయి! అంటే.. పోలీసుల కళ్లు గప్పి, చలానాల నుంచి తప్పించుకోవడానికి నిందితుడు కారులో ఒక ప్రత్యేకమైన 'ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ చేంజింగ్' టెక్నాలజీని అమర్చుకున్నాడు. నగర చరిత్రలోనే ఇలాంటి టెక్నాలజీని పట్టుకోవడం ఇదే మొదటిసారి అని పోలీసులు వెల్లడి ంచారు. నిజానికి ఆ కారు అసలు నంబర్ ఖా 6జవీ 7097. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించినప్పుడు కెమెరాలకు దొరక్కుండా ఉండేందుకు, ఆ ఫేక్ నంబర్ ప్లేట్ టెక్నాలజీని గౌతమ్ వాడుతున్నట్లు తేలింది. డ్రంకెన్ డ్రైవ్ కేసుతో పాటు, ఫోర్జరీ కేసు నమోదు చేశారు.

# వియత్నాం ఫ్రూట్ మన దగ్గర...

**హైదరాబాద్:** ఎర్రగా దోసకాయలా ఉంది. కొబ్బరి కాయలా రెండు ముక్కలు చేసి, దానిలోని ఎర్రని గుజ్జును స్పూన్‌తో తీసి జ్యూస్ చేశారు. జ్యూస్ రుచి కొంచెం వగరు, పులుపుగా ఉంది. అం తర్జాతీయ మార్కెట్‌లో ఈ 'వియత్నాం ఫ్రూట్'కు యమా డిమాండ్ ఉంది. అది మనదగ్గర కూడా పండుతోందంటే నమ్ముతారా కొవిడ్ అనంతరం ఆరోగ్యంపై శ్రద్ధ పెరుగుతున్న ఈ కాలంలో 'సూపర్ ఫుడ్స్' అనే పదం కొత్తగా వినిపిస్తోంది. అంటే... శరీరానికి ఎక్కువ పోషకాలు అం దించే ఆహా



రాలన్నమాట. బ్లూబెర్రీ, అవకాడో, క్వినోవా వంటి పంటలు ఇప్పటికే ప్రపంచ మార్కెట్లను ఆక్రమించాయి. తాజాగా ఆ జాబితాలో చేరిన మరో పండు 'గ్యాక్ ఫ్రూట్'. దక్షిణ ఆసియా అడవుల్లో పుట్టిన ఈ పండు, ఇప్పుడు పోషకాహార శాస్త్రవేత్తలు, వైద్యులు, ఆరోగ్య పరిశ్రమల దృష్టిని ఆకర్షిస్తోంది. ఎర్రగా మెరుస్తూ కనిపించే ఈ పండులో పోషక విలువలు అసాధారణం. ఫ్రూట్' తీగజాతి మొక్క. వియత్నాం, థాయ్‌లాండ్, లావోస్, కం బోడియా వంటి దేశాలలో ఇది సహజంగా పెరుగు తుంది. బయటకు పనసపండులా మెత్తని ముళ్లతో ఉన్నట్టుగా కనిపించినప్పటికీ, గట్టి పొరతో ఉంటుంది. పండిన తర్వాత ఇది చిక్కని నారింజ, ఎరుపు రంగులో మెరి సిపోతుంది. దీని లోపల గింజల చుట్టూ ఉన్న గుజ్జులో అత్యధిక పోషకాలు ఉంటాయి. అందుకే పోషకాహార నిపుణులు దీనిని 'ప్రకృతి ఇచ్చిన పోషకాల ఖజానా'గా పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, ఇమా మ్‌గూడ గ్రామస్తుడు బుచ్చిరెడ్డి గత 30 ఏళ్లుగా ద్రాక్ష సాగు చేస్తున్నారు. ఆయన సన్నిహితుల్లో ఒకరు క్యాన్సర్‌తో బాధపడటం చూసి దానికి నివారణగా పనికొస్తుందని ఈ పండు గురించి యూట్యూబ్ వీడియోల్లో చూశారు. ఆ మొక్కల కోసం సెర్చ్ చేయగా తెలుసు కున్నారు.

## సింగూర్ నీటిని విడుదలపై మంత్రి ఉత్తమ్‌కు లేఖ రాసిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి



**హైదరాబాద్ :** సింగూర్ నీటి విడుదలపై నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు నీటిపారుదల ?మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. నీటి విడుదలపై అధికారుల మధ్య సమన్వయ లోపంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంజీరా డ్యామ్ అధికారులకు సరైన ఆదేశాలు ఇవ్వకపోవడం వల్లే సమస్యలు తలెత ్తుతు న్నాయని పేర్కొన్నారు. ఘన్‌పూర్ ఆనకట్ట పరి ధిలో వరి పొలాలు ఎండిపోతున్నాయని తెలి పారు. నీరు అందకపోతే సుమారు 60 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేపట్టారు. పెట్టుబడులు పెట్టిన రైతులను అప్పుల పాలు చేయొద్దు: సు నీత లక్ష్మారెడ్డి. పంటల చివరి తడి కోసం వెంటనే లిఖితపూర్వక ఆదేశాలు ఇవ్వాలని వినతి.

## హైదరాబాద్ రాజేంద్రనగర్‌లో భారీ అగ్నిప్రమాదం..



**హైదరాబాద్:** రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శివరాంపల్లిలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సర్వారెడ్డి కాలనీ గ్రీన్ ప్రాంతంలో ఉన్న ఒక గోదాంలో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. స్థానికుల సమాచారం ప్రకారం, ఆ గోదాంలో డెకరేషన్ సామాగ్రి నిల్వ ఉంచారు. ప్లాస్టిక్ వస్తువులు, ఫ్లెక్సీలు, థర్మాకోల్ వంటి వస్తువులు ఎక్కువగా ఉండటంతో మంటలు క్షణాల్లోనే భారీగా వ్యాపించాయి. మంటలు తీవ్రరూపం దాల్చడంతో గోదాం పక్కనే ఉన్న నివాస గృహానికి కూడా వ్యాపించాయి. పొగ దట్టంగా వ్యాపించడంతో స్థానికులు భయపడి వెంటనే తమ ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది.

సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. అధికారులు సమయానికి స్పందించడంతో పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలుస్తోంది. అయితే ఈ అగ్నిప్రమాదానికి గల అసలు కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## సిలిండర్ కష్టాలకు చెక్.. ఇక నేరుగా ఇళ్లకే గ్యాస్ పైపులైన్లు..

**హైదరాబాద్:** పశ్చిమాసియా యుద్ధం కారణంగా ఎల్పీజీ సరఫరాలో తలెత్తే ఇబ్బందులను అధిగమి ంచడానికి రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో పైపుల ద్వారా సహజ వాయువు పంపిణీని ప్రభుత్వం వేగవంతం చేసింది. గోదావరి బేసిన్ నుంచి పూడూరు ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను తీసుకుని ఇళ్లకు సరఫరా చేసేందుకు భాగ్యనగర్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు సిద్ధమవుతున్నాయి. పైప్‌లైన్ల నిర్మాణానికి 24 గంటల్లోనే వాట్సప్ ద్వారా అనుమతులు ఇచ్చేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఇరాన్-ఇజ్రెయిల్ యుద్ధం, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలతో ప్రస్తుతం గ్యాస్ కొరత ఏర్పడింది. బుక్ చేసిన నెల రోజులకు కూడా సిలిండర్ దొరకని పరిస్థితి. గ్యాస్



కోసం ఏజెన్సీల ముందు బారులు తీరుతున్నారు. మారుతున్న అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా ఇంధన భద్రతపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రస్తుతం ఎల్పీజీ సరఫరాకు ఆటంకాలు కలగకుండా ఉండేందుకు.. పైపుల ద్వారా సహజ వాయువును నేరుగా ఇళ్లకు సరఫరా చేయాలని రాష్ట్రాలను ఆదేశించింది. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ శివారు జిల్లాలైన రంగారెడ్డి, మేడ్చల్‌లో ఈ ప్రాజెక్టును వేగవంతం చేస్తో ంది. గోదావరి బేసిన్ నుంచి గ్యాస్ సరఫరాఈ భారీ ప్రాజెక్టుకు మూలం గోదావరి బేసిన్. కాకినాడ నుంచి ముంబై మీదుగా అహ్మ దాబాద్ వరకు సాగే ప్రధాన గ్యాస్ పైప్‌లైన్ మేడ్చల్ జిల్లా పూడూరు గ్రామం మీదుగా వెళ్తోంది. ఇక్కడ ఉన్న ఎల్పీజీ నిల్వ ప్లాంట్ ద్వారా గ్యాస్‌ను సేకరించి అక్కడి నుంచి భాగ్యనగర్ గ్యాస్ ఏజెన్సీ లిమిటెడ్, మెగాసిటీ గ్యాస్ ఏజెన్సీలు వినియోగదారులకు పంపిణీ చేయ నున్నాయి. దీనివల్ల సిలిండర్ల బుకింగ్, డెలివరీ కోసం వేచి చూడాల్సిన అవసరం ఉండదు. ప్రాజెక్టు వేగంగా పూర్తి కావడానికి రంగారెడ్డి, మేడ్చల్ కలెక్టర్లు సి.నారాయణరెడ్డి, మనుచౌదరిలు ప్రత్యేక చొరవ తీసుకు ంటున్నారు. పైప్‌లైన్ల నిర్మాణానికి రోడ్లు తవ్వా ల్సి ఉంటుంది. దీని కోసం దరఖాస్తు చేసిన 24 గంటల్లోనే అనుమతులు ఇచ్చేలా ప్రత్యేక కమిటీని నియమించారు. అనుమతుల ప్రక్రి యను సులభతరం చేస్తూ ఒక ప్రత్యేక వాట్సప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఏజెన్సీలు తమ దరఖాస్తులను ఇందులోనే పంపవచ్చు. మొదటి విడతలో భాగంగా సైబరాబాద్, మల్కాజిగిరి కార్పొరేషన్లతో పాటు రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని తొమ్మిది మున్సిపాలిటీలకు ప్రాధాన్యత ఇస్తున్నారు. పీఎన్‌జీ వల్ల ఖర్చు ఉంటుంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పేద ప్రజలకు బిగ్ రిలీఫ్.. ప్రభుత్వ ఆస్పత్రులలో శిశువుల కోసం ఫోటోథెరపీ యూనిట్లు..

**అనకాపల్లి:** ప్రభుత్వ ఆస్పత్రులలో శిశువులను మరింత మెరుగైన వైద్యం అందించేందుకు ఏపీ ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. అందులో భాగంగా కామెర్లు సోకిన శిశువుల కోసం ప్రభుత్వ ఆస్పత్రులలో ఫోటోథెరపీ యూనిట్లు అందుబాటులోకి తెస్తోంది. ఈ క్రమంలోనే అనకాపల్లి జిల్లా ఎలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రిలో ఆరు ఫోటోథెరపీ యూనిట్లు ఏర్పాటు చేశారు. దీంతో శిశువులకు ఫోటోథెరపీ చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి జేబులు గుల్ల చేసుకోవాల్సిన అవసరం లేదని.. ఎలమంచిలి వాసులు హర్షం వ్యక్తం చేస్తునారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్య సౌకర్యాల మెరుగుదలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. మెరుగైన వైద్య



సౌకర్యాల కల్పన ద్వారా.. పేద ప్రజలకు మరింత మెరుగైన వైద్యం అందించేందుకు చర్యలు చేపడుతోంది. ఇదే సమయంలో ప్రభుత్వ ఆస్పత్రులలో శిశువులు, చిన్నారులకు మెరుగైన వైద్యం అందించటంపై ఏపీ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. సాధారణంగా ప్రసవం అనంతరం శిశువులకు కామెర్లు సోకటం ఈ మధ్యకాలంలో సర్వసాధారణంగా మారిపోయింది. మరీ ముఖ్యంగా సిజేరియన్ ద్వారా కాన్పు చేసిన క్రమంలో పిల్లలు పుట్టిన ఒక రోజు తర్వాత వారికి కామెర్లు సోకుతుంటాయి. వీరికి మందులు, ఔషధాల బదులుగా వైద్యులు ఫోటోథెరపీ చేస్తుంటారు. ఫోటోథెరపీ చికిత్స ద్వారా కామెర్లు తగ్గుతాయి. అయితే ప్రభుత్వ ఆస్పత్రులలో ఫోటోథెరపీ యూనిట్లు అందుబాటులో లేని పరిస్థితులలో శిశువుల కుటుంబాలు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తుంటాయి. అయితే ఫోటోథెరపీకి కోసం గంటల చొప్పున భారీగా వసూలు చేస్తుంటాయి ప్రైవేట్ ఆస్పత్రులు. ఈ నేపథ్యంలో ఇలాంటి సమస్యలకు పరిష్కారం చూపుతూ అనకాపల్లి జిల్లా ఎలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రిలో ఫోటోథెరపీ యూనిట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. మొత్తం ఆరు ఫోటోథెరపీ యూనిట్లను ఎలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రిలో అందుబాటులోకి తెచ్చారు. దీని ద్వారా ఒకేసారి ఆరుగురు పిల్లలకు వైద్యం అందించేందుకు వీలువుతుందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. సాధారణంగా కామెర్లు సోకిన శిశువులను రెండు నుంచి మూడు రోజుల పాటు ఈ ఫోటోథెరపీ యూనిట్లలో ఉంచుతారు. కేవలం తల్లిపాలు తాగే సమయంలో మాత్రమే బయటకు అనుమతిస్తారు. ఈ ఫోటోథెరపీ చికిత్స ద్వారా కామెర్లు నయమవుతాయని ఆస్పత్రి వైద్యులు చెప్తున్నారు. మరోవైపు పుట్టుకతోనే కామెర్లు ఉన్న శిశువులను విశాఖ కేజీహెచ్ ఆస్పత్రికి పంపిస్తామని ఎలమంచిలి ప్రభుత్వ ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి.

## అమెరికాలో బొబ్బిలి టెకీ మృతి.. పుట్టినరోజు నాడే విషాదం



**అమరావతి:** అమెరికాలో విషాదం నెలకొంది. ఏపీకి చెందిన యువకుడు స్నానానికి చెరువులో దిగి మరణించాడు. పుట్టిన రోజు నాడే ప్రాణాలు కోల్పోవడంతో అతని స్వగ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.
విజయనగరం జిల్లా బొబ్బిలి మండలం పిరిడి గ్రామానికి చెందిన సింగిరెడ్డి శ్రీనివాస్, రమ దంపతుల కుమారుడు సాయి శ్రీ హరికృష్ణ ఇంజినీరింగ్ పూర్తి చేశాడు. అనంతరం ఎంఎస్ చేసేందుకు అమెరికా వెళ్లాడు. చదువు పూర్తి కాగానే మూడు నెలల కిందట అక్కడే ఉద్యోగం కూడా సంపాదించాడు. ఇదిలా ఉంటే శనివారం తన పుట్టిన రోజు కావడంతో స్నేహితులతో కలిసి బయటకు వెళ్లాడు. అక్కడే చెరువులో స్నానం చేస్తుండగా అందులో మునిగి చనిపోయాడు.

## దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శాంతి సస్పెన్షన్‌పై వేటు



**అమరావతి:** దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ కె.శాంతిపై సస్పెన్షన్ వేటుపడింది. ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లుగా ఏసీబీ కేసు నమోదైన నేపథ్యంలో ఆమెను సస్పెండ్ చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్ కె.రామ చంద్రమోహన్ ఆదేశాలు జారీ చేశారు. ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారనే సమాచారం మేరకు శాంతిపై ఈ నెల 6వ తేదీన కేసు నమోదు చేశారు. అనంతరం 7వ తేదీ ఉదయం శాంతికి సంబంధించిన ఆస్తులపై మూడు చోట్ల తనిఖీలు చేశారు. వీటిలో రూ.1.37 కోట్ల మేర ఆదాయానికి మించిన ఆస్తులు ఉన్నట్లు గుర్తించారు. దీంతో ఆమెను అదే రోజు అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచగా.. ఈ నెల 21 వరకు జ్యుడీషియల్ కస్టడీ విధించారు. అనంతరం విజయవాడ జిల్లా జైలుకు తరలించారు.
ఏపీ సివిల్ సర్వీస్ రూల్స్ ప్రకారం.. ప్రభుత్వ ఉద్యోగి 48 గంటలకు మించి కస్టడీలో ఉంటే వాళ్లను సస్పెండ్ చేయాలి. ఈ నేపథ్యంలోనే సహాయ కమిషనర్ శాంతిని సస్పెండ్ చేశారు. ఈ ఉత్తర్వులు ఈ నెల 7 నుంచే అమలులోకి వచ్చాయని తెలిపారు.

# ఏపీలో భూములకు ఆన్‌లైన్ రికార్డ్ లాకింగ్.. చాలా సింపుల్, రైతులు ఇలా చేస్తే చాలు

**అమరావతి:** ఏపీలో భూ రికార్డులకు ఆన్‌లైన్ లాక్ విధానాన్ని ప్రభుత్వం తీసుకొచ్చింది. పట్టాదారుల హక్కుల పరిరక్షణకు ఈకేవైసీ, ఆధార్ అనుసంధానంతో అమలు చేయనున్నారు. ఒకవేళ ఎవరైనా వివరాలు మార్చాలని ప్రయత్నిస్తే వెంటనే రైతు మొబైల్‌కు మెసేజ్ వెళుతుంది. ఈ మేరకు రికార్డు లాకింగ్ మెకానిజాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీచేసింది. లాకింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులు, ప్రజల భూముల రికార్డులకు



సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై భూములకు సంబంధించి యజమానులు వెబ్‌ల్యాండ్‌లో రికార్డులకు లాకింగ్ మెకానిజం తీసుకొచ్చింది. ఒకసారి భూములకు సంబంధించి లాక్ చేస్తే.. యజమాని అనుమతి ఉంటేనే ఆ భూమి మ్యుటేషన్లు, రిజిస్ట్రేషన్లకు అనుమతి ఉంటుంది. ఈ మేరకు పట్టా భూముల 1బీ, అడంగల్‌ను లాక్ చేసుకునే విధానం అందుబాటులోకి వచ్చింది. ఒకవేళ ఎవరైనా అక్రమంగా భూమిని ఏదైనా తారుమారు చేయాలనుకుంటే రైతు మొబైల్‌కు మెసేజ్ వెళుతుంది. రాష్ట్రవ్యాప్తంగా ఈ రికార్డ్ లాకింగ్ మెకానిజాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల్లో ఈ సేవ అందుబాటులోకి వచ్చింది. ఈ మేరకు మార్గదర్శకాలు కూడా జారీ అయ్యాయి. అయితే ఈ లాకింగ్ ప్రభావం కౌలుదారులకు సంబంధించిన సేవలపై ఉండదు. ఈ రికార్డ్ లాకింగ్ విధానం కోసం భూమికి సంబంధించిన యజమాని స్వర్ణ గ్రామ, స్వర్ణవార్డు సచివాలయాలకు వెళ్లాలి. అక్కడ వీఆర్వో ఐరిస్, వేలిముద్రలు, ఫేస్ రికగ్నేషన్‌తో ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేస్తారు. మొబైల్ ఓటీపీ ద్వారా ఈ ప్రక్రియకు అనుమతి లేదు. ఈ ప్రక్రియలో వెబ్‌ల్యాండ్‌లో యజమానికి సంబంధించిన భూమి వివరాలు ఆధార్‌తో లింక్ అయ్యాయో లేదో పరిశీలిస్తారు.

## కొత్త గ్రీన్‌ఫీల్డ్ హైవేలో వాహనాలకు అనుమతి.. 56 కిమీ దూరం తగ్గింది, విశాఖపట్నం టు హైదరాబాద్ 8 గంటలే



**అమరావతి:** తెలుగు రాష్ట్రాలను అనుసంధానం చేస్తున్న దేవరపల్లి టు ఖమ్మం గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ముగింపు దశకు వచ్చాయి. అయితే ఈ కొత్త హైవేపై వైరా వరకు ట్రయల్ రన్‌కు అధి కారులు అనుమతి ఇచ్చారు. ప్రస్తుతం ఈ హైవేపైకి వాహనాలను అనుమతిస్తున్నారు. ఖమ్మం దగ్గర కొన్ని పనులు పెండింగ్ ఉన్నాయి.. అందుకే ఈ హైవేను పూర్తిస్థాయిలో ప్రారంభించలేదు. ఈ హైవేతో విశాఖపట్నం నుంచి హైదరాబాద్ త్వరగా వెళ్లొచ్చు.
ఆంధ్రప్రదేశ్ తెలంగాణను కలుపుతూ గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే (ఎన్‌హెచ్-365బీజీ)పై వాహనాల రాకపోకలు మొదలయ్యాయి. ఏపీలోని తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి నుంచి తెలంగాణలోని ఖమ్మం వరకు మొత్తం 162 కి.మీటర్ల నాలుగు లైన్ల హైవేలో వైరా వరకు పనులు పూర్తి చేశారు. ఈ క్రమంలో ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి నుంచి వైరా (సోమవరం) వరకు వాహనాలను హైవేపైకి అనుమతిస్తున్నారు. ఈ హైవేలో స్టాపర్లు తొలగించి ట్రయల్ రన్‌కు వాహనాలను అనుమతిస్తున్నారు. విశాఖపట్నం నుంచి ఖమ్మం, హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు ఈ కొత్త హైవేపై నుంచి వెళుతున్నారు. ఈ హైవేకు సంబంధించి ఖమ్మం దగ్గర కొన్ని పనులు పూర్తికాలేదు.. అందుకే ఖమ్మం వరకు వాహనాలను అనుమతించడం లేదు. ఈ హైవేలో టోల్‌ప్లాజాలు, సీసీ కెమెరాలు, ఫాస్టాగ్ పనులు కొనసాగుతున్నాయి. ఈ జాతీయ రహదారిలో ఎంత దూరం ప్రయాణిస్తే అంతవరకు టోల్ వసూలు చేస్తారు. అలాగే యాక్సెస్ కంట్రోల్డ్ హైవే కావడంతో ఇంటర్ ఛేంజ్‌లు దగ్గర ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల నుంచి మాత్రమే వాహనాలు రాకపోలకు అవకాశం ఉంటుంది. ఈ హైవేపైకి లారీలు, బస్సులు, కార్లు, ఇతర భారీ వాహనాలకు మాత్రమే అనుమతి ఉంటుంది.. బైక్‌లు, ఆటోలు, ట్రాక్టర్లకు అనుమతి లేదు. ఈ జాతీయ రహదారిలో కార్లు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో వెళ్లొచ్చు.. లారీలతో పాటుగా ఇరత వాహనాలు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించొచ్చు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వైపు వెళ్లాలంటే విజయవాడ మీదుగా వెళ్లాల్సిందే.. 620కిపైగా 12 గంటల సమయం పడుతుంది.

## వైజాగ్ ఆఫీస్ ఇదే మంత్రి లోకేష్ ట్వీట్ వైరల్




**అమరావతి:** సిటీ ఆఫ్ డెస్టినీ విశాఖపట్నం ఇప్పుడు గ్లోబల్ ఐటీ హబ్‌గా మారే దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఐటీ సంస్థ తన నూతన కార్యాలయాన్ని విశాఖలోని ప్రతిష్టాత్మకమైన లాన్సమ్ స్క్వేర్ భవనంలో ఏర్పాటు చేసింది. ప్రముఖ కో-వర్కింగ్ స్పేస్ ప్రొవైడర్ భాగస్వామ్యంతో ఈ సెంటర్ కార్యకలాపాలు సాగనున్నాయి. ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ఈ విషయాన్ని వేదికగా ధృవీకరిస్తూ.. హ్యాష్‌ట్యాగ్‌తో సాగరనగరానికి సాదరంగా ఆహ్వానించారు. గత కొన్నేళ్లుగా ఐటీ కంపెనీల రాక లేక వెలవెలబోయిన విశాఖకు, ×డీవీ రాక కొత్త ఊపిరి పోసింది. సాధారణంగా ×డీవీ వంటి దిగ్గజ సంస్థ ఒక నగరంలో అడుగుపెట్టిందంటే, దానిని అనుసరించి అనేక అనుబంధ సంస్థలు, ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు కూడా అటువైపే మొగ్గు చూపుతాయి. ఇది విశాఖను ఐటీ గమ్యస్థానంగా మార్చడంలో కీలక పాత్ర పోషించనుంది. ఉత్తరాంధ్ర యువతకు గొప్ప అవకాశం..
×డీవీ తన గ్లోబల్ డెలివరీ సెంటర్ల ద్వారా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, కన్సల్టింగ్ సేవలను అందిస్తుంది. తాజా సెంటర్ ప్రారంభంతో వందలాది మంది సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు స్థానికంగానే ఉపాధి లభించనుంది. ఫలితంగా ఉత్తరాంధ్రకు చెందిన యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన అవసరం లేకుండా, సొంత గడ్డపైనే అంతర్జాతీయ స్థాయి కెరీర్‌ను నిర్మించుకునే అవకాశం లభించింది.
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఐటీ, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో పెట్టుబడులను ఆకర్షించడంపై ప్రత్యేక దృష్టి సారించింది. మంత్రి లోకేష్ స్వయంగా అంతర్జాతీయ కంపెనీల ప్రతినిధులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతుండటం, ప్రభుత్వ విధానాల్లో పారదర్శకత ఉండటంతో ఫలితాలు ఇప్పుడు క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నాయి. ×డీవీ రాకతో విశాఖ ఐటీ రంగం మళ్ళీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందని ఐటీ నిపుణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## గోదావరి పుష్కరాల ముహూర్తం, నిర్వహణ పై ప్రభుత్వం కీలక ప్రకటన

**గోదావరి:** గోదావరి పుష్కరాల ముహూర్తం ఫైనల్ అయింది. అనేక చర్చల తరువాత పండితుల సూచనల మేరకు ముహూర్తాన్ని ఖరారు చేసారు. కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. ఇప్పటికే కేంద్రం నిధులను మంజూరు చేసింది. రైల్వే శాఖ ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ఏపీ ప్రభుత్వం పనుల నిర్వహణ కోసం కమిటీ ప్రకటించింది. కాగా, పుష్కరాలు ఖరారు అయ్యాయి. ఈ సారి గోదావరి పుష్కరాలకు పలు ప్రత్యేకతలు ఉన్నాయి. గోదావరి పుష్కరాలకు ఏర్పాట్లు మొదలు పెట్టారు. 2027 జూన్ 26 నుంచి జులై 7 వరకు ఈ పుష్కరాలను నిర్వహించాలని సర్కారు నిర్ణయించారు. దాదాపు 8 కోట్ల మంది భక్తుల వస్తారన్న అంచనాతోపాటు, ప్రత్యేక



రోజుల్లో గరిష్ఠంగా 75,000 మంది వరకూ వస్తారని భావిస్తున్నారు. కాగా, గోదావరి పుష్కరాలకు పలు దేవాలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. అన్ని దేవాలయాలను పునః నిర్మాణం చేస్తున్నామని పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై ఇప్పటికే మూడు సమీక్ష సమావేశాలు జరిగాయని తెలిపారు. పుష్కరాలకు సంబంధించి రాజమండ్రిలో రూ.9.55 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశామని వివరించారు. రాజమండ్రితోపాటు గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న అన్ని దేవాలయాలను గోదావరి పుష్కరాలకు అభివృద్ధి చేస్తామని చెప్పారు. కుంభమేలా తరహాలో ప్రభుత్వం ఏర్పాట్లుకాగా, ఇప్పటికే 43 దేవాలయాల పునః నిర్మాణం కోసం రూ.51 కోట్ల నిధులు మంజూరు చేశామని మంత్రి ఆనం తెలిపారు. హాజరయ్యే భక్తుల అంచనాతోపాటు వివిధ సౌకర్యాల గురించి చర్చలు జరిపారు. రాష్ట్రంలో అల్లూరి సీతారామరాజు, చూస్తుంది.

## నా తండ్రి తప్పు చేస్తే.. నన్ను తిడుతూ ఎందుకు కామెంట్స్ పెడుతున్నారు.. మాచర్ల ఏఎస్సై కూతురు

**పల్నాడు జిల్లా:** ఏపీలో పల్నాడు జిల్లా లోని పర్యాటక ప్రాంతాల్లోని పార్కుల్లో ఏకాంతంగా గడుపుతున్న జంటలను మాచర్ల ఏఎస్సై శ్రీనివాస్ రహస్యంగా వీడియోలు తీసి బ్లాక్‌మెయిల్ చేస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. ఏఎస్సై దందాకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. ఇదిలా ఉంటే నిందితుడైన ఏఎస్ఐ శ్రీనివాస్ చేసిన తప్పుకు అతని కూతురు, యూట్యూబ్ ఇన్‌ఫ్లూయెన్సర్ నందిని ట్రోల్స్ రౌండప్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో నా తండ్రి తప్పు చేస్తే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయండి కానీ నా వీడియోల కింద నన్ను తిడుతూ కామెంట్లు ఎందుకు పెడుతున్నారంటూ నందిని వాపోయింది. ఈ మేరేకు నందినీ ఓ వీడియోను షేర్ చేసింది. నేను



డ్రోన్‌తో ప్రేమ జంటల వీడియోలు తీసి మా నాన్నకు ఇచ్చినట్లు ప్రూఫ్స్ ఉన్నాయా..? ఉంటే అవి తీసుకొని నా దగ్గరికి రండని కామెంట్స్ పెడుతున్న వారిని సవాలు విసిరింది. యూట్యూబ్‌లో తన వీడియోల కింద అసభ్యకరంగా కామెంట్లు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేసిన నందిని తన వీడియోల కింద తిడుతూ కామెంట్లు పెడుతున్న ఎవ్వరిని వదిలి ఎట్టను అంటూ వార్నింగ్ ఇచ్చింది. ఏఎస్సై శ్రీనివాస్ మాచర్ల నియోజకవర్గ పరిధిలోని పర్యాటక ప్రాంతాలకు వచ్చే ప్రేమికులు, కళాశాల విద్యార్థులే లక్ష్యంగా దందాలకు పాల్పడుతున్నాడు. జమ్మల మడగుకు చెందిన ఓ ఆటోడ్రైవర్‌తో జంటలు సన్నిహితంగా ఉన్న వీడియోలు తీయించి, వారిని స్టేషన్‌కు తీసుకెళ్తానంటూ వసూలు చేస్తున్నాడు.

## తిరుమల ప్లాన్ చేసుకుంటున్న వారికి రైల్వే బిగ్ అప్డేట్, కొత్తగా అందుబాటులలోకి



**తిరుమల:** తిరుమల భక్తులకు రైల్వే శాఖ గుడ్ న్యూస్ చెప్పింది. వేసవిలో సాధారణంగా తిరుమలకు వచ్చే వారి సంఖ్య ఎక్కువగా ఉంటుంది. పెరగుతున్న డిమాండ్ కు అనుగుణంగా రైల్వే అధికారులు ప్రత్యేక రైళ్లను ప్లాన్ చేసారు. రెగ్యులర్ రైళ్లలో ఇప్పటికే వెయిటింగ్ లిస్టు కొనసాగుతోంది. దీంతో.. పలు ప్రాంతాల నుంచి తిరుపతికి రైళ్లను ఖరారు చేసారు. స్పెషల్స్ రైళ్లను రెగ్యులర్ మార్పు చేస్తూ నిర్ణయించారు. ఈ మేరకు అధికారులు స్పష్టత ఇచ్చారు. తిరుపతికి వేసవిలో ప్రత్యేక రైళ్లను అధికారులు ప్రకటించారు. అందులో భాగంగా తిరుపతి-చర్లపల్లి, చర్లపల్లి-తిరుచానూరు, తిరుపతి-అకోలా, నాందేడ్-తిరుచానూరు, కాకినాడ టౌన్-మైసూర్ మధ్య ప్రత్యేక రైళ్లను ప్రవేశపెట్టింది. ఏప్రిల్ 10వ తేదీ నుంచి 17వ తేదీ వరకు ఈ రైళ్లు ఉండనున్నాయి.

## ప్రజలు సహకరించాలి, ఏపీ ప్రభుత్వం ప్రత్యేక వినతి

**అమరావతి:** రాష్ట్ర ప్రజలకు ఏపీ ప్రభుత్వం ప్రత్యేక వినతి చేసింది. జనగణన వేళ సహకరించాలని కోరింది. ఈ మేరకు జనగణన పై మార్గదర్శకాలు జారీ అయ్యాయి. దేశవ్యాప్తంగా 2027 జనగణన ప్రక్రియ ప్రారంభానికి కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేపట్టింది. నిబంధనల ప్రకారం జనగణన సిబ్బందికి ప్రశ్నలు అడిగే అధికారం ఉందని, వారు కోరిన సమాచారాన్ని సరైన విధంగా అందించాలని ఏపీ ప్రభుత్వం తెలిపింది. జనగణన కోసం ప్రజల నుంచి సేకరించే సమాచారం పై స్పష్టత ఇచ్చింది.
రాష్ట్రంలో జరగబోయే 2027 జనగణన ప్రక్రియకు ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కూటమి ప్రభుత్వం కోరింది. 1948 జనగణన చట్టం ప్రకారం ప్రజల విధులు, బాధ్యతలను స్పష్టంగా తెలియజేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 12న కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. జనగణన నిర్వహణ కోసం వచ్చే సిబ్బందికి ప్రజలు తప్పనిసరిగా సహకరించాలని ప్రభుత్వం సూచించింది. నిబంధనల ప్రకారం జనగణన సిబ్బందికి ప్రశ్నలు అడిగే అధికారం ఉందని, వారు కోరిన సమాచారాన్ని సరైన విధంగా అందించాలని తెలిపింది. అలాగే, సెన్సస్ అధికారులు అడిగే ప్రశ్నలకు సరైన సమాచారాన్ని ఇవ్వడం ప్రతి ఒక్కరి బాధ్యతగా పేర్కొంది.



తప్పుడు సమాచారం ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని ప్రభుత్వం హెచ్చరించింది. మార్గదర్శకాలు జారీ
అదే విధంగా ఇంటి యజమానులు సెన్సస్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని, ఇళ్లకు వేసే గుర్తులు లేదా నంబర్లు తొలగించడం నేరమని స్పష్టం చేసింది. అలాగే సెన్సస్ ఫారమ్‌లను సరిగ్గా నింపడం కూడా ప్రజల బాధ్యతగా పేర్కొంది. సెన్సస్ చట్టం 1948 ప్రకారం నిబంధనలు పాటించని వారికి జరిమానాలు విధించనున్నట్లు వెల్లడించింది. జనగణన అధికారులకు సహకరించని వారికి రూ.1000 వరకు జరిమానా విధించే అవకాశం ఉందని తెలిపింది. కొన్ని సందర్భాల్లో జైలు శిక్ష కూడా ఉండొచ్చని హెచ్చరించింది. అయితే, జనగణన కోసం సేకరించిన వ్యక్తిగత వివరాలను ఇతరులు పరిశీలించే అధికారం ఎవరికీ లేదని స్పష్టం చేసింది. జనగణన ప్రక్రియ విజయవంతంగా అత్యంత పేర్కొంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# అధిక ఉష్ణోగ్రతలతో తగ్గుతున్న శారీరక చురుకుదనం..
# పరిశోధకుల అధ్యయనంలో వెల్లడి..



కాలమాన మార్పుల ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. ఈ అధిక ఉష్ణోగ్రతలు భవిష్యత్తులో మనిషి ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం చూపవచ్చని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. ది లాన్సెట్ గ్లోబల్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం, 2050 నాటికి పెరుగుతున్న వేడి కారణంగా ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మంది శారీరక చురుకుదనం కోల్పోయే ప్రమాదం ఉందని వెల్లడైంది. ఈ అధ్యయనం అంచనా ప్రకారం అధిక ఉష్ణోగ్రతల వల్ల ప్రతి సంవత్సరం అదనంగా సుమారు 7 లక్షల ముందస్తు మరణాలు సంభవించే అవకాశం ఉంది. అలాగే ఉత్పాదకతలో సుమారు 3.68 బిలియన్ డాలర్ల నష్టం కలగవచ్చని పేర్కొంది. ముఖ్యంగా ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔనూ) నిర్దేశించిన శారీరక చురుకుదనాన్ని 2030 నాటికి 15 శాతం పెంచాలన్న లక్ష్యానికి ఇది పెద్ద అడ్డంకిగా మారవచ్చని పరిశోధకులు అభిప్రాయపడ్డారు.ప్రతి లక్ష మందికి 10.62 మరణాలు..

లాటిన్ అమెరికా దేశాలకు చెందిన శాస్త్రవేత్తలు, ముఖ్యంగా అర్జెంటీనాలోని పాంటిఫికల్ కాథలిక్ యూనివర్శిటీ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. ఇందులో భారత్ పరిస్థితిని కూడా విశ్లేషించారు. తక్కువ ఉద్గారాలు, ప్రస్తుత ధోరణులు అలాగే కొనసాగడం, అధిక ఫాసిల్ ఇంధన వినియోగం వంటి మూడు భవిష్యత్ పరిస్థితుల్లో 2050 నాటికి భారత్‌లో శారీరక చురుకుదనం లోపంతో ప్రతి లక్ష మందికి సుమారు 10.62 మరణాలు సంభవించే అవకాశం ఉందని అంచనా వేశారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచం మరింత వేడెక్కుతోంది. ఈ పెరుగుతున్న వేడి మనుషులు వ్యాయామం చేయగల సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. ఎన్విరాన్మెంటల్ రీసెర్చ్ హెల్త్ జర్నల్‌లో ప్రచురితమైన మరో అధ్యయనం ప్రకారం ఉష్ణమండల, ఉపఉష్ణమండల ప్రాంతాల్లో అత్యధిక వేడి, తేమ ఉన్న సమయాల్లో యువత, వృద్ధులు సురక్షితంగా శారీరక కార్యకలాపాలు చేయలేకపోతున్నారు. అటువంటి పరిస్థితుల్లో కూర్చోవడం లేదా పడుకోవడం మాత్రమే సాధ్యమవుతుంది.వ్యాయామం చేయట్లేదు..ప్రస్తుతం కూడా శారీరక చురుకుదనం లోపం ఒక ప్రధాన ప్రపంచ ఆరోగ్య సమస్యగా ఉంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రతి ముగ్గురిలో ఒకరు వారానికి అవసరమైన వ్యాయామ ప్రమాణాలను చేరుకోలేకపోతున్నారు. ఔనూ సూచనల ప్రకారం 18-64 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్నవారు వారానికి కనీసం 150 నిమిషాల మోస్తరు వ్యాయామం లేదా 75 నిమిషాల తీవ్రమైన వ్యాయామం చేయాలి. అలాగే వారానికి కనీసం రెండు రోజులు కండరాల బలపరిచే వ్యాయామాలు చేయాలని సూచిస్తోంది. 2000 నుంచి 2022 వరకు 156 దేశాల డేటాను విశ్లేషించిన ఈ అధ్యయనం, 2050 వరకు ఉష్ణోగ్రతల ప్రభావాన్ని అంచనా వేసింది. దీని ప్రకారం, సగటు ఉష్ణోగ్రత 27.8 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉన్న ప్రతి అదనపు నెలకు ప్రపంచవ్యాప్తంగా శారీరక చురుకుదనం లోపం 1.5 శాతం పెరగనుంది. తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లో ఇది 1.85 శాతం వరకు పెరగవచ్చని అంచనా.

7 లక్షల వరకు మరణాలు సంభవించే ప్రమాదం..

2050 నాటికి ఈ పరిస్థితులు 4.7 లక్షల నుంచి 7 లక్షల వరకు అదనపు మరణాలకు దారి తీసే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. ముఖ్యంగా ఉష్ణమండల ప్రాంతాల్లో ఇది మరింత ప్రభావం చూపవచ్చని హెచ్చరించారు. ఈ సమస్యకు పరిష్కారంగా పలు చర్యలను కూడా పరిశోధకులు సూచించారు. వ్యాయామ మార్గదర్శకాల్లో వేడి ప్రమాదాలపై అవగాహన కల్పించడం, నీడ కలిగిన నడక మార్గాలను అభివృద్ధి చేయడం, ప్రమాదంలో ఉన్న వర్గాల కోసం చల్లని వ్యాయామ సదుపాయాలను అందుబాటులోకి తేవడం, ఉద్యోగ స్థలాల్లో వేడి భద్రతా ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయడం వంటి చర్యలు అవసరమని పేర్కొన్నారు. శారీరక చురుకుదనం లోపాన్ని కేవలం జీవనశైలి ఎంపికగా కాకుండా, వాతావరణ మార్పులతో సంబంధం ఉన్న ముఖ్యమైన ఆరోగ్య సమస్యగా చూడాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. లేకపోతే భవిష్యత్తులో హృదయ సంబంధిత వ్యాధులు, మెటబాలిక్ సమస్యలు పెరగడంతోపాటు ఆర్థిక నష్టాలు కూడా పెరిగే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

# మహిళల్లో విటమిన్ డి లోపం ఎక్కువ.. ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయొద్దు..



ఇప్పటి కాలంలో చాలామంది నిరంతర అలసటతో బాధపడుతున్నారు. శరీరంలో శక్తి తగ్గడం, జుట్టు రాలడం, కండరాల నొప్పులు వంటి సమస్యలు సాధారణంగా కనిపిస్తున్నాయి. సాధారణంగా ఇలాంటి లక్షణాలు కనిపించినప్పుడు రక్త పరీక్షలు చేయించుకోవడం మొదటి అడుగు. అయితే చాలా సందర్భాల్లో రిపోర్టులు సాధారణంగానే వస్తాయి. అప్పుడు అసలు సమస్య ఏమిటో తెలియక గందరగోళం మొదలవుతుంది. వైద్యుల ప్రకారం ఈ అనూహ్య లక్షణాలకు ప్రధాన కారణాల్లో ఒకటి విటమిన్ డి లోపం అయ్యే అవకాశాలు ఉంటాయి. ముఖ్యంగా మహిళల్లో ఇది చాలా సాధారణంగా కనిపిస్తోంది. విటమిన్ డి స్థాయిలను పరీక్షించుకోవడాన్ని చాలా మంది మహిళలు నిర్లక్ష్యం చేస్తున్నారు.మహిళల్లోనే ఎక్కువ..విటమిన్ డి సాధారణ విటమిన్ మాత్రమే కాదు, ఇది శరీరంలో హార్మోన్‌లా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు. కాల్షియం శోషణకు ఇది కీలకం. ఎముకల బలాన్ని కాపాడటంలో, రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, కండరాల పనితీరును నియంత్రించడంలో, శరీర ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో విటమిన్ డి ముఖ్య పాత్ర పోషిస్తుంది. అలాగే విటమిన్ డి స్థాయిలు తగ్గినప్పుడు శరీరం కొన్ని చిన్న సంకేతాలు ఇస్తుంది. నిరంతర అలసట, జుట్టు రాలడం, కండరాల నొప్పులు, మూడ్ మార్పులు, శక్తి లేమి వంటి లక్షణాలు కనిపిస్తాయి. తీవ్రమైన పరిస్థితుల్లో ఇది వంధ్యత్వ సమస్యలకు దారి తీసే అవకాశం ఉంటుంది. అలాగే భవిష్యత్తులో ఆస్టియోపోరోసిస్ ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. అంతేకాకుండా మహిళలు విటమిన్ డి లోపానికి ఎక్కువగా గురవుతారని వైద్యులు చెబుతున్నారు. పురుషులతో పోలిస్తే ఎముకల సాంద్రత తక్కువగా ఉండటం, జీవన దశల్లో హార్మోన్ల మార్పులు, గర్భధారణ, బాలింత దశలు ఇందుకు కారణాలు. అంతేకాకుండా ఆధునిక జీవనశైలి కూడా దీనిపై ప్రభావం చూపుతోంది. ఎక్కువ సమయం ఇంటి లోపల గడపడం, సూర్యకాంతి తక్కువగా పొందడం వంటి కారణాలు కూడా లోపాన్ని పెంచుతున్నాయి.వైద్య పరీక్షలు అవసరం..

విటమిన్ డి స్థాయిలను తెలుసుకోవడానికి ప్రత్యేకంగా 25-హైడ్రోక్సీ విటమిన్ డి పరీక్ష చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ పరీక్ష ద్వారా శరీరంలో విటమిన్ డి పరిమాణాన్ని కచ్చితంగా అంచనా వేయవచ్చు. సాధారణంగా ఈ స్థాయిలు 30 నుంచి 50 నానోగ్రాముల మధ్య ఉండటం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. విటమిన్ డి స్థాయిలను సరిగా ఉంచుకోవడానికి కొన్ని సులభమైన మార్గాలను కూడా నిపుణులు సూచిస్తున్నారు. వైద్యుల సలహాతో సప్లిమెంట్లు తీసుకోవడం, రోజూ 15 నుంచి 20 నిమిషాలు సూర్యరశ్మిలో గడపడం, ఆరోగ్యకరమైన కొవ్వులు ఉన్న ఆహారంతో కలిసి విటమిన్ డి తీసుకోవడం ఉపయోగకరం. సాధారణంగా పెద్దలకు రోజుకు 800 నుంచి 1200 ఐయూ వరకు విటమిన్ డి అవసరం అవుతుందని సూచిస్తున్నారు. విటమిన్ డి లోపాన్ని చిన్న సమస్యగా తీసుకోవద్దని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇది ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తి, హార్మోన్ సమతుల్యతపై దీర్ఘకాలిక ప్రభావం చూపుతుంది. కాబట్టి అవసరమైన పరీక్షలను సమయానికి చేయించుకోవడం ద్వారా భవిష్యత్తులో పెద్ద సమస్యలను నివారించవచ్చు.

# మొటిమలు అసలు ఎందుకు వస్తాయి.. అవి ఏర్పడేందుకు కారణాలు ఏమిటి..



మొటిమలు అనేది సాధారణంగా కనిపించే చిన్న సమస్యలా అనిపించినా, చాలా మందికి ఇది దీర్ఘకాలిక చర్మ సమస్యగా మారి వారి నిత్యజీవితం, ఆత్మవిశ్వాసంపై ప్రభావం చూపుతుంది. చర్మ రంధ్రాలు (పోర్స్) అధిక ఆయిల్, మృత కణాలు, బ్యాక్టీరియాతో మూసుకుపోవడం వల్ల మొటిమలు, బ్లాక్‌హెడ్స్, వైట్‌హెడ్స్ ఏర్పడతాయి. ఇవి ముఖం, ఛాతీ, వెన్నుపై ఎక్కువగా కనిపిస్తాయి. యువతలో హార్మోన్ మార్పుల వల్ల ఇది ఎక్కువగా కనిపించినా, పెద్దవారిలో కూడా కొనసాగుతుంది. అయితే మొటిమలు కేవలం స్కిన్‌కేర్ సమస్య మాత్రమే కాకుండా, శరీరంలో లోపల జరిగే మార్పుల ఫలితం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మొటిమలు బయట కనిపించే ముందు లోపలే ప్రారంభమవుతాయి. చర్మం సమస్య చూపడం అంటే అది శరీరం పంపించే హెచ్చరిక సంకేతం అని నిపుణులు చెబుతున్నారు. ఇక మొటిమలు రావడానికి ప్రధానంగా నాలుగు కారణాలు ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.అధిక ఇన్సులిన్ స్థాయిలు..మొదటిది ఇన్సులిన్ స్థాయిల పెరుగుదల. అధిక చక్కెర, రిఫైన్డ్ కార్బ్స్ ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ త్వరగా పెరుగుతుంది. దీంతో ఇన్సులిన్ స్థాయిలు పెరిగి హార్మోన్ పెరుగుదలకి దారితీస్తుంది. ఇది సెబమ్ (ఆయిల్) ఉత్పత్తిని పెంచి, పోర్స్ మూసుకుపోయి మొటిమలకు కారణమవుతుంది. వైట్ బ్రెడ్, పాస్తా, స్వీట్స్, షుగర్ డ్రింక్స్ వంటి ఆహారాలు, తక్కువ ప్రోటీన్ తీసుకోవడం, ఒత్తిడి వంటి అంశాలు దీనికి కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. రెండవది ఆండ్రోజెన్ హార్మోన్ల అసమతుల్యత. ఈ హార్మోన్లు సెబేసియస్ గ్రంథులను ఉత్తేజపరిచి అధిక ఆయిల్ ను ఉత్పత్తి చేస్తాయి. ఫలితంగా మొటిమలు పెరుగుతాయి. నిద్రలేమి, రాజుూా/రాజుూణ, ప్రాసెస్డ్ ఫుడ్స్, అసమాన మానసిక చక్రం వంటి కారణాలు దీనికి దారితీస్తాయి.

జీర్ణ వ్యవస్థలో సమస్యలు..మూడవది గట్ ఇంబ్యాలెన్స్. జీర్ణక్రియ సరిగా లేకపోవడం వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు) పెరిగి హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. తక్కువ ఫైబర్ ఉన్న ఆహారం, ఫుడ్ ఇంటాలరెన్స్, తరచుగా యాంటీబయోటిక్స్ వాడటం వంటి కారణాలు గట్ ఆరోగ్యాన్ని ప్రభావితం చేసి మొటిమలకు కారణమవుతాయి. నాలుగవది మైక్రోన్యూట్రియెంట్ లోపాలు. కొన్ని పోషకాలు చర్మ ఆరోగ్యానికి కీలకం. ఐరన్ లోపం వల్ల చర్మం వెలవెలబోయి కనిపిస్తుంది. జింక్ లోపం వల్ల మొటిమలు ఎక్కువకాలం తగ్గవు. విటమిన్ ఎ చర్మ కణాల పునరుత్పత్తికి అవసరం, దీని లోపం వల్ల పోర్స్ మూసుకుపోతాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని రక్షించి ఇన్‌ఫ్లమేషన్ తగ్గిస్తాయి. ఇవి తక్కువగా ఉంటే చర్మ సమస్యలు పెరుగుతాయి. ఇలా మొటిమలు రావడానికి అనేక కారణాలు ఉంటాయని, మొటిమలు కేవలం బయటికి కనిపించే సమస్య కాదని, శరీరంలో లోపల జరిగే తెలియజేస్తున్నారు.

## గాంధీనగర్‌లో అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**- అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాలి: కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 12:** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దళిత వర్గాలకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాంధీనగర్‌లో ఆదివారం నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి స్థానిక మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం స్థాపనకు చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. దళితులకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని తెలిపారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లి గ్రామంలో కావలి మునిస్వామి, కావలి సువర్ణ కుమారుడి వివాహానికి హాజరైన

**- వైయస్సార్సీపి రైతు విభాగపు రాష్ట్ర కార్యదర్శి ఎం శ్రీనివాస్ రెడ్డి**



**తుగ్గలి ఏప్రిల్ 12 :-**
తుగ్గలి మండల పరిధిలోని చెన్నంపల్లి గ్రామంలో కావలి మునిస్వామి, కావలి సువర్ణ దంపతుల కుమారుడు రాజేష్ మరియు జయంతి వివాహ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ శుభకార్యానికి ముఖ్య అతిథిగా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎం. శ్రీనివాస్ రెడ్డి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో గ్రామస్థులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు.

## పోరాటానికి సిద్ధమవుతాం

**- టి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్దబోయిన వీరబాబు**



**చిన్న గూడూరు :**
చిన్న గూడూరు మండల కేంద్రంలో టి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద బోయిన వీరబాబు మాట్లాడుతూ విద్యార్థులకు కస్తూరిబా గాంధీ హాస్టల్ విద్యార్థులకు భవనం ఏర్పాటు చేయాలని విద్యాశాఖ అధికారులకు వినతి పత్రం ర్యాలీలు రాస్తారోకో ధర్నా లు చేయడం వలన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కస్తూర్బా గాంధీ హాస్టల్ నూతన భవనం కట్టుటకు శ్రీకారం చుట్టింది కానీ భవన నిర్మాణం మాత్రం పూర్తిస్థాయిలో నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వీరబాబు మాట్లాడుతూ అన్నారు విద్యా సంవత్సరం ప్రారంభానికి విద్యార్థులు విద్యను అభ్యసించుటకు ప్రారంభానికి నోచుకోకుండా ఉంటది కాబట్టి అధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి పనులు వేగవంతంగా జరిగే విధంగా ఏర్పాటు చేయాలని టి ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు పెద్ద బోయిన వీరబాబు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ ఐ గర్ల్స్ కమిటీ నాయకులు స్వప్న స్వాతి నిహారిక ప్రీతి రేణుక జమున లహరి ఝాన్సీ సుప్రియ జాహ్నవి

## మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి**





**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ శివారు మహిమాన్విత మాకుల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ జాతర, పారువేట సందర్భంగా ఆలయ సమీపంలోని బోరు పంపులకు చేపట్టిన మరమ్మత్తు పనులను, ఆలయ పరిసరాల్లో కొనసాగుతున్న పారిశుధ్య పనులను ఆదివారం పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వీసారపు శ్రీపాల్ రెడ్డి.15-04-2026 న జరుగు జాతరకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు తరలివచ్చి, మొక్కులు చెల్లించి స్వామి వారి దీవెనలు పొందాలని ఆయన కోరారు.వారి వెంట.కాంగ్రెస్ పార్టీ నాయకులు.షేక్ తాజోద్దీన్ షేక్ ఆఫ్జల్ అలువాల ఉపేందర్ ప్రజాపతి గంధసిరి భిక్షపతి.చెన్నూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే.డిఎస్ రెడ్యానాయక్



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని బోడ అమృతండాకు చెందిన గుగులోత్ వీరన్న భారతి గార్ల కుమార్తె సాయి ప్రియ వెడ్స్ పవన్ కుమార్ ల వివాహ వేడుకకు.హాజరై.నూతన.వధూవరులను ఆశీర్వదించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే.డిఎస్ రెడ్యానాయక్ పానుగోతు వెంకన్న.బోడ భాస్కర్ బోడ రెడ్డి జాటోతు బాలాజీ.కేలోతు వస్రం అజ్మీర రెడ్డి.లూనావత్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# కుర్మ సంఘం అధ్యక్షులుగా చిన్నం యాదగిరి.



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్, 12** యాదాద్రి భువనగిరిజిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు కురుమ సంఘం నూతన కమిటీ ఎన్నికలు ఆదివారం నిర్వహించగా, అధ్యక్షుడిగా చిన్నం యాదగిరి ఎన్నికయ్యారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, మాజీ కురుమ సంఘం అధ్యక్షుడు ఎగ్గిడి శ్రీశైలంపై విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆలేరు కురుమ సంఘం తరపున నూతనంగా ఎన్నికైన చిన్నం యాదగిరికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా జూకంటి ఐలయ్య, పేరపు సిద్దులు, మైల వెంకటేష్, కొన్నె మల్లేష్, ఇక్కిరి శ్రీనివాస్, జూకంటి వెంకటేష్, పత్తి వెంకటేష్, జల్లి నర్సింహులు, మల్లెల శ్రీకాంత్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద కురుమ ఎగ్గిడి శ్రీనివాస్, చిమ్మి అబ్బసాయిలు, బల్దే రాములు, మంగ నర్సింహులు, బుడిగే సిద్దులు, ఎగ్గిడి యాదగిరి, జెట్టా సిద్దులు, ఎగ్గిడి బాలరాజు , అలాగే సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మనసున్న మనుషులు ఉన్నంత వరకు మానవత్వం నిలుస్తూనే ఉంటుంది



**(గోదావరిఖని) ఏప్రిల్ 12** :స్థానిక స్వర్ణకారుడు బొజ్జ శంకరయ్య పక్షవాతంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారి కుటుంబం చేసిన విజ్ఞప్తికి స్పందించిన రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం సభ్యులు ముందుకు వచ్చారు అధ్యక్షుడు కొండపర్తి నరహరి , ప్రధాన కార్యదర్శి కట్ట నగేష్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణకార సభ్యుల నుండి రూ 41,116/- సేకరించి ఈ రోజు వారి కుటుంబానికి అందించడం జరిగింది ఈ సేవా కార్యక్రమంలో పెద్దపెల్లి జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు రంగు శ్రీనివాస్ , గౌరవ అధ్యక్షులు శ్రీరామోజు సత్యనారాయణ , కోశాధికారి కట్ట శ్రీధర చారి, అలాగే కమిటీ సభ్యులు శ్రీరామోజు జగన్, బొజ్జ రవి, సద్దనపు రవి, ఉట్ల తిరుపతి పాల్గొన్నారు కష్టకాలంలో తోడుగా నిలిచిన అందరికీ హృదయపూర్వక అభినందనలు మనుషుల మధ్య ఈ బంధం ఎప్పటికీ నిలవాలి

# లింగాపూర్ అభివృద్ధికి మరో ముందడుగు



**(గోదావరిఖని) ఏప్రిల్ 12** :29వ డివిజన్ లింగాపూర్‌లో ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు అందేలా కృషి చేస్తానని కార్పొరేటర్ నిమ్మరాజుల రజిని రవి హామీ ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకం కింద, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ , మేయర్ మహంకాళి స్వామి మార్గదర్శకత్వంలో, ఈ రోజు మోతుకూరి రాజేశ్వరి కొత్త ఇంటి నిర్మాణానికి శుభారంభం జరిగింది పేదల ముఖాల్లో చిరునవ్వులు చిగురించేలా...ప్రతి కుటుంబానికి ఓ సొంత ఇంటి కల నిజం చేసే దిశగా ఇది మరో గొప్ప అడుగు

# షుగర్ ఉన్నవారికి ఎంతో మేలు చేసే గ్రీన్ టీ.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

గ్రీన్ టీని చాలామంది కేవలం బరువు తగ్గించే పానీయంగా మాత్రమే భావిస్తారు. కానీ అంతకంటే ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలను గ్రీన్ టీ కలిగి ఉంది. గ్రీన్ టీ లో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, పాలీఫినాల్స్ ముఖ్యంగా కాటెకిన్స్ శరీరానికి అనేక విధాలుగా మేలు చేస్తాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో, వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.అలాగే L-థియానిన్ కారణంగా మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుంది. ముఖ్యంగా చక్కెర కలిపిన టీకి బదులుగా గ్రీన్ టీని తీసుకోవడం డయాబెటిస్ ఉన్నవారికి మంచి ఎంపికగా భావిస్తున్నారు. గ్రీన్ టీ రక్తంలో చక్కెర స్థాయిలపై ఎలా ప్రభావం చూపుతుందో పరిశోధనలు వివరిస్తున్నాయి. మానవ పరీక్షలు, మెటా-అనాలిసిస్‌ల ఆధారంగా గ్రీన్ టీ గ్లూకోజ్ నియంత్రణకు పలు విధాలుగా సహాయపడుతుందని తేలింది.ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచేందుకు..గ్రీన్ టీ ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో సహాయపడుతుంది. ఇందులో ఉండే ఈజీసీజీ (EGCG) అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్ కణాలు ఇన్సులిన్‌ను సమర్థంగా ఉపయోగించుకునేలా చేస్తాయి. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండటానికి తోడ్పడుతాయి. ఇంకా గ్రీన్ టీ కార్బోహైడ్రేట్ల శోషణను నెమ్మదింపజేస్తుంది. కాటెకిన్స్ కారణంగా ఆహారం తీసుకున్న తర్వాత చక్కెర రక్తంలోకి వేగంగా ప్రవేశించకుండా నిరోధించబడుతుంది. దీంతో చక్కెర స్థాయిలు ఒక్కసారిగా పెరగడం తగ్గుతుంది. ఇది మాత్రమే కాదు, గ్రీన్ టీ శరీరంలోని మాక్రోఫేజ్ కణాల పనితీరును మెరుగుపరుస్తుంది. ఇవి మెటబాలిజం ప్రక్రియలో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ కణాల పనితీరు మెరుగుపడితే గ్లూకోజ్ సమతుల్యత కూడా మెరుగుపడుతుంది. అలాగే గ్రీన్ టీ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కలిగి ఉంటుంది. దీర్ఘకాలిక వాపు (ఇన్‌ఫ్లమేషన్) ఇన్సులిన్ రెసిస్టెన్స్‌కు కారణమవుతుందిగ్రీన్ టీ వాడకం వల్ల ఈ వాపు తగ్గి ఇన్సులిన్ వినియోగం మెరుగుపడుతుంది. HbA1c స్థాయిలు కూడా..పరిశోధనల ప్రకారం గ్రీన్ టీ వాడకం ఫాస్టింగ్ చక్కెర స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. అలాగే HbA1c స్థాయిలు కూడా తగ్గుతాయని గుర్తించారు. ఇవి దీర్ఘకాలికంగా చక్కెర నియంత్రణకు కీలక సూచికలు. బరువు నియంత్రణలో కూడా గ్రీన్ టీ కొంతవరకు సహాయపడుతుంది. మెటబాలిజాన్ని స్వల్పంగా పెంచడం, కొవ్వు కరిగే ప్రక్రియను ప్రోత్సహించడం ద్వారా ఇది టైప్-2 డయాబెటిస్ నియంత్రణకు ఉపయోగపడుతుంది. అయితే గ్రీన్ టీ వాడకంలో కొన్ని జాగ్రత్తలు కూడా అవసరమని నిపుణులు చెబుతున్నారు.జాగ్రత్తలు అవసరం..చక్కెర కలిపిన గ్రీన్ టీ తీసుకుంటే దాని ప్రయోజనాలు తగ్గిపోతాయి. కొంతమందిలో ఇందులో ఉన్న కెఫీన్ కారణంగా చక్కెర స్థాయిలు తాత్కాలికంగా పెరగవచ్చు లేదా నిద్రలో అంతరాయం కలగవచ్చు. కొన్ని మందులతో (బ్లడ్ థిన్నర్స్, బీటా బ్లాకర్స్) ఇది ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అలాగే ఐరన్ శోషణపై కూడా ప్రభావం చూపవచ్చు. రోజుకు 3-4 కప్పుల వరకు గ్రీన్ టీ తీసుకోవడం సరిపోతుందని నిపుణులు సూచిస్తున్నారు. అయితే అధికంగా తీసుకోవడం మంచిది కాదు. ముఖ్యంగా చక్కెర లేదా స్వీటెనర్లు కలపకుండా తాగడం ఉత్తమం. గ్రీన్ టీ రక్తంలో చక్కెర నియంత్రణకు సహాయకంగా ఉంటుంది. కానీ ఇది పూర్తి చికిత్సకు ప్రత్యామ్నాయం కాదు. సమతుల్య ఆహారం, వైద్యుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని నిపుణులు తెలియజేస్తున్నారు.

# అపరిచితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**జగిత్యాల, ఏప్రిల్12 :** జనాభా లెక్కలు, ప్రభుత్వ సర్వే పేరుతో ఇండ్లలోనికి వచ్చే వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వెల్లడించారు. ఇటీవల నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం ప్రారంభించని జనాభా లెక్కలను నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ సర్వేలు నిర్వహిస్తున్నామని చెప్పి ఇళ్లకు వెళ్లి చోరీకి పాల్పడం జరిగిందని ఈలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఇళ్లలోకి ప్రవేశించే వ్యక్తులపై ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిజమైన ప్రభుత్వ సిబ్బంది ఎప్పుడూ అధికారిక గుర్తింపు కార్డులు, నియామక పత్రాలు కలిగి ఉంటారని, వాటిని చూపించకుండా ఎవరినీ ఇంట్లోకి అనుమతించ కూడదన్నా రు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో ఒంటరిగా నివసించే వృద్ధులు, మహిళలు ఎక్కువగా లక్ష్యంగా మారే అవకాశం ఉన్నందున కుటుంబ సభ్యులు వారికి ముందుగానే అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వం తరపున ఎలాంటి సర్వేలు నిర్వహించినా, ముందుగా సంబంధిత శాఖలు ప్రజలకు సమాచారం అందిస్తాయని, అటువంటి అధికారిక ప్రకటనలు లేకుండా వచ్చే వ్యక్తులపై అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ వారి సూచనలు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ఎలాంటి జనాభా లెక్కలు లేదా ఇలాంటి ఇంటింటికి వెళ్లే అధికారిక కార్యక్రమాన్ని ప్రారంభించలేదన్నారు. అందువల్ల ఈ పేరుతో ఎవరైనా మీ ఇంటికి వచ్చినట్లయితే వెంటనే అనుమానించాలన్నారు. ప్రభుత్వ అధికారులుగా చెప్పుకునే వ్యక్తులు తప్పనిసరిగా అధికారిక గుర్తింపు కార్డుచూపించాలని, సరైన ధృవీకరణ లేకుండా ఎవరినీ ఇంట్లోకి అనుమతించరాదన్నారు. అనుమానాస్పద వ్యక్తులు ఇంటికి వచ్చినప్పుడు, వారితో ఒంటరిగా మాట్లాడకుండా పొరుగువారిని సమాచారం ఇవ్వడం, కుటుంబ సభ్యులను సంప్రదించడం మంచిదన్నారు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరం లేకుండా తలుపులు తెరవకుండా, అపరిచితులను లోపలికి అనుమతించకుండా ఉండాలన్నారు. అనుమానాస్పద వ్యక్తులు గమనించిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్ 100 కు సమాచారం ఇవ్వాలని, ప్రజల అప్రమత్తతతోనే ఇలాంటి మోసాలు, చోరీలు నివారించవచ్చని, పోలీసులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారని ఎస్పీ తెలిపారు. ఇలాంటి మోసపూరిత చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, ప్రజల భద్రత కోసం జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని ఎస్పీ తెలిపారు.

# జంగాలపల్లి లో ధ్వజస్తంభన నవగ్రహ ప్రతిష్ట

**-గోవిందా నినాదాలతో మార్మోగిన జంగాలపల్లి లక్ష్మీనరసింహ ఆలయం**

**-భక్తులతో కిటకిట లాడిన నరసింహస్వామి ఆలయం**



**(గోదావరిఖని) ఏప్రిల్ 12 :**పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం జంగాలపల్లి (ఎన్టీపిసి)లోని స్వయంభూ శ్రీ లక్ష్మీనారసింహస్వామి దేవాలయంలో జరిగిన సంప్రోక్షణ సహిత ధ్వజస్థంభ, నవగ్రహ, నాగదేవత ప్రతిష్ఠా మహోత్సవాలు భక్తి పరవశాన్ని తలపించాయి. ఏప్రిల్ 9 నుండి 12 వరకు నిర్వహించిన ఈ మహోత్సవాలు వేదఘోషల మధ్య అద్భుతంగా కొనసాగి, ప్రాంతమంతా ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించాయి.ఉదయం నుంచి సాయంత్రం వరకు యాగశాలలో జరిగిన పూజలు, హవనాలు, విష్ణుసహస్రనామం పారాయణాల తో ఆలయ పరిసరాలు మంత్ర ముగ్ధంగా మారాయి. వేద పండితుల ఘోషలు, హోమగుండాల నుండి ఎగిసిన పవిత్ర అగ్నిజ్వాలలు భక్తుల్లో అపారమైన భక్తిశ్రద్ధలను నింపాయి. మహోత్సవాల చివరి రోజు అయిన ఏప్రిల్ 12న ఉదయం 11 నుండి 12 గంటల మధ్య కుంభప్రోక్షణ, ప్రతిష్ఠా కార్యక్రమాలు అశేష భక్తుల నడుమ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పవిత్ర క్షణాన్ని ప్రత్యక్షంగా దర్శించేందుకు ప్రాంతం నలుమూలల నుండి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం "గోవిందా... గోవిందా..." నినాదాలతో మార్మోగింది.ప్రతిష్ఠ అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేయగా, అన్నదాన కార్యక్రమం ఘనంగా జరిగింది. భక్తులు ఆనందభాష్పాలతో స్వామివారి కృపను పొందామని భావిస్తూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ మహోత్సవాలు జంగాలపల్లి ప్రాంతంలో అపూర్వ ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపగా, నిర్వాహకుల శ్రమ, భక్తుల సహకారం విశేషంగా ప్రశంసలు అందుకుంది. ప్రధానార్చకులు ఏటూరి శ్రావణాచార్యులు, యాగ్నికాచార్యులు శాస్త్రి, వనమామలై రామాచార్యులు తమ సేవలను అందించారు. ధ్వజస్థంభ దాత మేకల శ్రీధర్, విగ్రహాల దాతలు జంగాలపల్లి గ్రామస్తులు, అలాగే కమిటీ సభ్యులు ధర్మాజీ లక్ష్మణ్, మేకల నారాయణ, బోగే నారాయణ, నర్సింగ్, నవీన్, నాగరాజు, చెప్యాల సత్యనారాయణ రావు, సాగి కిషన్ రావు, కె ఎస్ ఎన్ రావు తదితరులు విశేషంగా కృషి చేశారు.ఈ కార్యక్రమంలో. రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి కార్పొరేటర్ వెంగళ పద్మలత మారెల్లి రాజు రెడ్డి ఏ బి సి శ్రీనివాస్ రెడ్డి మెరుగు అభిషేక్ సాదుల రాంబాబు శంకర్ గౌడ్ ఈదునూరి మల్లేష్ పెద్ద ఎత్తున భక్తులు, గ్రామ యువత పాల్గొని మహోత్సవాలను విజయవంతం చేశారు. చివరగా "జై బోలో లక్ష్మీ నరసింహ స్వామి" నినాదాలతో స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలకు రామగుండం సిద్ధం

**-మాల జాతి ఐక్యతకు మహా పిలుపు**




**(గోదావరిఖని) ఏప్రిల్ 12** :మహనీయుల జయంతి ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 14 జరిగే అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించేందుకు రామగుండం మాల సంఘం కమిటీ సన్నాహాలు పూర్తి చేసింది ఈ మేరకు ఆదివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నాయకులు పలు ముఖ్య విషయాలను వెల్లడించారు. రామగుండం నియోజకవర్గ అధ్యక్షులు పాలెం మధు టీం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు బద్దం డేనియల్ మాట్లాడుతూ 14వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రధాన చౌరస్తా నుండి బైక్ ర్యాలీ ప్రారంభమవుతుంది ఈ ర్యాలీ 5 ఇంక్లైన్ విటల్ నగర్ తిలక్ నగర్ రమేష్ నగర్ శ్రీనివాస్ టాకీస్ ఏరియా కళ్యాణ్ నగర్ లక్ష్మీ నగర్ మార్గాల్లో సాగి తిరిగి చౌరస్తాకు చేరుకుంటుంది అనంతరం ఐక్యత పాదయాత్ర ప్రారంభమై మున్సిపల్ ఆఫీస్ ఎదుట ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిస్తారు. తర్వాత భాస్కర్ రావు భవన్ లో జరిగే సభలో ప్రఖ్యాత కవి గాయకుడు రేంజర్ల రాజేష్ మందల భాస్కర్ మాదాసు రాహుల్ ముఖ్యఅతిథిగా పాల్గొని తమ సందేశాన్ని అందించనున్నారు. పార్టీలకు ప్రాంతాలకు అతీతంగా రామగుండం నియోజకవర్గంలోని ప్రతి మాల సోదరుడు సోదరి ఈ కార్యక్రమంలో పాల్గొని మాల జాతి ఐక్యతను ప్రపంచానికి చాటాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం సభ్యులు మద్రి ఐలయ్య ఎరుకల లక్ష్మణరావు కడమండ శ్రీహరి పిట్టల వెంకటి కత్తెరమల్ల రమేష్ మల్లేపల్లి నగేష్ కొండ సురేష్ జూపాక పోశం నూకల మొండి అందుగుల లింగయ్య నంది నగేష్ ఎరుకల లింగమూర్తి దాసరి కిష్టయ్య కందుగల రాజు కోడి సంజీవరావు దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని డీజీపీ కి వినతి



**(గోదావరిఖని) ఏప్రిల్ 12** :2లక్షల కు పైగా జనాభా ఉన్న గోదావరిఖని లో మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేయాలని గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఆదివారం తెలంగాణ డీజీపీ బి.శివధర్ రెడ్డి కి బార్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం సమర్పించారు.ఈ మేరకు డీజీపీ ని బార్ అసోసియేషన్ నాయకులు ఎన్టీపీసీ లో ని జ్యోతిభవన్ లో కలిసి మొదట డీజీపీ ని శాలువతో ఘనంగా సత్కరించారు.అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు అమరేందర్ రావు మాట్లాడుతూ ...జనాభా అధికం గా గోదావరిఖనిలో మహిళా పోలీస్ స్టేషన్ లేక పోవటం తో ఇక్కడి బాధితులు జిల్లా కేంద్రం లోని పెద్దపల్లికి వెళ్లాల్సి వస్తుందని అన్నారు.దీంతో ఇక్కడి బాధితులకు ఆర్థిక భారం తో పాటు,సమయం వృధా అవుతోందన్నారు.ఎన్నో ఏళ్లుగా ఇక్కడ మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటు పెండింగ్ లో ఉందని తెలిపారు.దీనికి స్పందించిన డీజీపీ అక్కడి ఉన్న సీపీ అంబర్ కిషోర్ ఝా కు మహిళా పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు.ఇక్కడ నార్త్ జోన్ ఐజీ చంద్రశేఖర్ రెడ్డి ,పెద్దపల్లి డీసీపీ భూక్యా రాంరెడ్డి ,మంచిర్యాల్ డీసీపీ భాస్కర్ ఉండగా .బార్ అసోసియేషన్ ,ప్రధాన కార్యదర్శి గుజ్జేటి సత్యనారాయణ,సంయుక్త కార్యదర్శి కుమార్ ముచ్చకుర్తి,కమిటీ సభ్యులు చిదురాల రమేష్,మార్కాపురి తిలక్ ఉన్నారు.

# ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షల తేదీ ఖరారు

**- జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి**




**వనపర్తి, ఏప్రిల్ 12, :** ఇంటర్మీడియట్ పరీక్షలలో వివిధ సబ్జెక్టులలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ఇంటర్మీడియట్ బోర్డు అడ్వాన్సుడ్ సప్లమెంటరీ పరీక్ష తేదీలను ఖరారు చేసింది. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. మొదటి రెండవ సంవత్సరం విద్యార్థుల రాత పరీక్ష మే 13 నుండి 21వ తేదీ వరకు రెండు పూటల నిర్వహించబడునని, ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల 30 నిమిషాల నుండి 5 గంటల 30 నిమిషాలు వరకు నిర్వహించబడునని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు మే 22 నుండి 25 వరకు రెండుపూటల నిర్వహిస్తారు. ఈ పరీక్షలకు హాజరగు విద్యార్థులు ఫీజు చెల్లింపులు నేటి నుండి 20వ తేదీ వరకు విద్యార్థులు చదివిన కళాశాలలో మాత్రమే చెల్లించాలని తెలిపారు. పరీక్ష ఫీజు ఆన్లైన్ ద్వారా చెల్లించకూడదన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక

www.news9-india.com

news9.india News9India_ news9telugudaily

# విలేకరి ముసుగులో వసూళ్లు ..

- కత్తితో బెదిరించి ఫోన్ పే ద్వారా వసూలు
- వేములవాడలో నకిలీ జర్నలిస్టు అరెస్ట్, రిమాండ్
- బాధితులను బెదిరిస్తే కఠిన చర్యలు తప్పవు
- వేములవాడ టౌన్ సీఐ వీర ప్రసాద్ హెచ్చరిక



**వేములవాడ : ఏప్రిల్ 12,** :విలేకరుల ముసుగు లో కొంత మంది నకిలీ జర్నలిస్టు లు వసూళ్ల పర్వం కొనసాగిస్తున్నారు.తాజా గా వేములవాడ పట్టణం లోని ఓ సూపర్ మార్కెట్ యజమానిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన నిందితుడిని వేములవాడ టౌన్ పోలీసులు ఆది వారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు వేములవాడ టౌన్ సీఐ బి. వీర ప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటకు చెందిన గోడిశేల మహేష్ అనే వ్యక్తి జర్నలిస్టుగా పరిచయం చేసుకుని, సూపర్ మార్కెట్ యజమానిని భయభ్రాంతులకు గురిచేశాడు. అధికారులతో తనిఖీలు చేయిస్తానని, పత్రికల్లో వ్యతిరేక వార్తలు రాస్తానని బెదిరింపులకు పాల్పడ్డాడు. కత్తితో ప్రాణహాని తలపెడతానని హెచ్చరించి బాధితుడి నుండి ఫోన్ పే ద్వారా రూ. 42,000 వసూలు చేశాడు. నిందితుడు మళ్లీ డబ్బుల కోసం వేధిస్తుండటంతో బాధితుడు పోలీసులను ఆశ్రయించారు.ఎస్ఐ రామ్మోహన్, కానిస్టేబుల్ గోపాల్ దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్ట్ చేసి సాక్ష్యాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కోర్టులో హాజ రుపరచగా న్యాయస్థానం రిమాండ్ విధించింది. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఎవరైనా మీడియా ముసుగు , అధికారుల పేరుతో బెదిరింపులకు పాల్పడితే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని ప్రజలను కోరారు.చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.నిందితుడు మహేష్ చేతిలో మరె వరైనా మోసపోయి ఉంటే స్టేషన్‌లో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు.

## పార్వతీపురం మన్యం జిల్లా ఎల్. ఐ. సి ఉద్యోగుల సంఘ సెక్రటరీ టెక్కలి ధర్మారావు కు శుభాకాశీక్షలు



**పార్వతీపుర్ మన్యం జిల్లా, సాలూరు,ఏప్రిల్ 12** జీవిత భీమా సశీస్థ ఎంప్లాయస్ యూనియన్ పార్వతీపురం బేస్ యూనిట్ సెక్రటరీ టెక్కలి ధర్మారావు కుమార్తెచందన,తనూజ్ దంపతులకు పాప పుట్టిన సందర్భంగా, ఎల్. ఐ. సి.అధికారులు, విశాఖ డివిజన్ యూనియన్‌నాయుకులు, పలువురుప్రముఖులు, శుభాకాశీక్షలు తెలియజేశారు.తిరిగివారందరికీ ధర్మారావుధన్యవాదాలు తెలిపారు.౦

## ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం ఫలితాలలో సత్తా చాటిన గుర్రంపోడు కేజీబీవీ విద్యార్థినులు



**గుర్రంపోడు:ఏప్రిల్ 12,** :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో గుర్రంపోడు కస్తూర్బా గాంధీ బాలికల కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కేజీబీవీ ప్రత్యేక అధికారిణి డి.విజయశ్రీ తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇంటర్మీడియట్ కంప్యూటర్ సైన్స్ గ్రూపు ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే తమ విద్యార్థినులు 100% ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు.టి అశ్విని 458/500, పి మౌనిక 456/500 మార్కులు సాధించారని,ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేసిన కళాశాల అధ్యాపక బృందానికి,ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థినులకు పాఠశాల ప్రత్యేక అధికారిణి డి. విజయశ్రీ అభినందనలు తెలిపారు.

## ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు హృదయపూర్వక శుభాకాంక్షలు : దబ్బటి శేఖర్



**చౌటుప్పల్ : ఏప్రిల్ ,12, :** సమాచార హక్కు రక్షణ చట్టం -2005 యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పత్రిక ప్రకటన లో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో యాదాద్రి భువనగిరి విద్యార్థిని విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన వారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఈ పరీక్ష ఫలితాల్లో ఫెయిల్ అయిన వారు మానసికంగా కుంగిపోయి అనారోగ్య పాలు కాకుండా మళ్లీ సప్లమెంటరీ పరీక్షలు ఉంటాయి కావున ఆ పరీక్షల్లో బాగా చదివి ఉత్తీర్ణత సాధించాలని జిల్లా ప్రజలందరికీ పత్రిక ప్రకటనలో తెలియజేశారు.

## భారతీయ జనతా పార్టీ సాలూరు నియోజకవర్గం బి ఎల్ ఏ 1 గా డాక్టర్ బి హేమా నాయక్



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు ఏప్రిల్ 12,** పార్వతిపురం మన్యం జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా తన సేవలను అందిస్తూ పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేస్తూ పార్టీలో అందరికీ తలలో నాలుకలాగా వ్యవహరిస్తూ బిజెపి నేతగా తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ బిజెపి స్టేట్ ప్రెసిడెంట్ పీవీఎన్ మాధవ్ కు, పార్వతిపురం మన్యం డిస్ట్రిక్ట్ ప్రెసిడెంట్ ద్వారపురెడ్డి శ్రీనివాస రావు కు ,భారతీయ జనతా పార్టీ పెద్దలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు ఏప్రిల్ 12 ఆదివారం సాలూరు నియోజకవర్గ బి.ఎల్. ఏ -1/ ఇంచార్జ్ గా డాక్టర్ వి. హేమా నాయక్ ను నియమించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారికి ఎప్పుడు రుణపడి ఉంటాను. భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని మాటిచ్చారు.

# కాంగ్రెస్ తోనే బడుగు బలహీన వర్గాలు బాగు

- సాలూరు నియోజకవర్గ కోఆర్డినేటర్ గేదెల రామకృష్ణ



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు రూరల్, ఏప్రిల్ 12,** కాంగ్రెస్ పార్టీతోనే బడుగు బలహీన వర్గాలు బాగుపడతాయని కాంగ్రెస్ పార్టీ సాలూరు నియోజకవర్గం కోఆర్డినేటర్ గేదెల రామకృష్ణ అన్నారు. ఆదివారం సాలూరు మండలంలోని దత్తివలస గ్రామంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి గ్రామస్థాయిలో నాయకులు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. మండల, పంచాయతీ కమిటీలను తక్షణమే పూర్తి చేయాలన్నారు. బి ఎల్ ఎ ల నియామకం పై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో బడులు, రోడ్లు, గ్రామాలకు కరెంటు, పొలాలకు నీరు, రేషన్ కార్డులు, చదివిన వారికి ఉద్యోగాలు, ఉపాధి హామీ చట్టం, అభయహస్తం పింఛన్, గ్రామాలకు బస్సు సౌకర్యం, ఆర్టిఐ చట్టం, ఆసుపత్రులు, అంగన్వాడీలు, ఇందిరమ్మ ఇల్లు, పోడు భూములు పట్టాలు, అనగారిన వర్గాలకు రిజర్వేషన్లు, ఆరోగ్య శ్రీ ఇలా అన్నీ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో హరిజన, గిరిజన, బీసీ, మైనారిటీ, అగ్రవర్ణాల పేదలకు, బడుగు బలహీన వర్గాలకు ఎటువంటి తేడా చూపకుండా బ్రతుకు పెట్టిందన్నారు. ఈ విషయంలో వైసిపి కూటమి ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని ఆరోపించారు. మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల బతుకులు బాగుపడతాయని ఆయన అన్నారు. అందుకే కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేసి మళ్లీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి కార్యకర్త సైనికుడీలా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మైనార్టీ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



**గుర్రంపోడు: ఏప్రిల్12,** :మండలంలోని పిట్టలగూడెం గ్రామంలో గల మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంచి ప్రతిభను కనపరిచినట్లు ప్రిన్సిపాల్ మహ్మద్ పారూక్ తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో 36 మందికి గాను 36 మంది ఉత్తీర్ణత సాధించి నూరుశాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ప్రథమ సంవత్సరంలో 38 మందికి గాను 36 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఎంఈసీ ఇంటర్ విద్యార్థి మామిళ్ల శరత్‌కుమార్ 940 మార్కులు సాధించారు. సీఈసీ విభాగంలో షేక్ సాజిద్ 839 మార్కులు సాధించి ప్రతిభ కనపర్చారు. సీఈసీ మొదటి సంవత్సరంలో అయిటిపాముల శివచరణ్ 451 మార్కులు సాధించాడు. ఎంఈసీ విభాగంలో జీడిమెట్ల సాయికుమార్ 418 మార్కులు సాధించాడు. కళాశాల విద్యార్థులను పిన్సిపాల్ పారూఖ్, అధ్యాపకబృందం అభినందించారు.

## రామభద్ర పురంలో ఘనంగా సింహగిరి ఎంటర్ప్రైజెస్ ప్రారంభం



**విజయనగరం జిల్లా,రామభద్రపురం, ఏప్రిల్ 12,**ఆదివారం ఉదయం విజయనగరం జిల్లా రామభద్రపురం మెయిన్ రోడ్ లో శివాలయం ఎదురుగా సింహగిరి ఎంటర్ప్రైజెస్ నూతనంగా ప్రారంభించబడింది ఈ సింహగిరి ఎంటర్ప్రైజెస్ సాలూరు వాస్తవ్యులు అప్పికొండ సత్యనారాయణ మెంటాడ వీధి వాస్తవ్యులు వ్యాపార రంగంలో ఈ సింహగిరి ఎంటర్ప్రైజెస్ ఐరన్ , సిమెంట్ వర్తకులు ఈ సింహాగిరి ఎంటర్ప్రైజెస్ ఏర్పాటు చేయడం జరిగింది . ఈ ప్రారంభోత్సవం లో కొట్టక్కి గొల్లాది, రామభద్రపురం పరిసర గ్రామాల్లో తాపీ మేస్త్రిలు కాంట్రాక్టర్లు అధిక సంఖ్యలో హాజరై సాలూరు మెంటాడ వీధి పెద్దలు, కాంట్రాక్టర్లు హాజరై ఈ ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఈస్గం ఎమ్మార్పీఎస్ జెండా గద్దె స్థల వివాదం



- ఈస్గం ఎమ్మార్పీఎస్ జెండా గద్దె స్థలాన్ని ఆక్రమించు వారిపై చర్యలు తీసుకోవాలని.... ఎమ్మార్పీఎస్ ఎం ఎస్ పి జాతీయ నాయకులు రేగుంట కేశవ్ రామ్ మాదిగ డిమాండ్.

**కొమరంబీమ్ ఆసిఫాబాద్ :ఏప్రిల్ 12,:** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా ఈస్గం గ్రామంలో ఎమ్మార్పి ఎస్ జాతీయ నాయకులు, రేగుంట కేశవ్ రావు, పిట్టల సత్యనారాయణ, నక్కమ నోహర్ ఏమ్మార్పి ఎస్ జెండా స్థలాన్ని ఆక్రమించు కుంటున్నారని సమాచారం మేరకు పర్యటించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎమ్మార్పీ ఎస్ జెండా గద్దె స్థలాన్ని ఆక్రమించి కోవడం ఆత్మ గౌరవం తీయడమే అని,కాగజ్ నగర్ మండలంలోని ఇస్గాం లో గత 15 సంవత్సరాలుగా మాదిగ, మాదిగ ఉప కులాలు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ దం'డోరా జండా ఎగురవేస్తూ అట్టి స్థలములో దళిత నేత భారతదేశ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకొని ప్రతి ఏటా మహనీయుల జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించుకుంటున్నాము.

గత 15 సంవత్సరాలుగా మాదిగల ఆధీనంలో ఉన్న భూమిపై కన్ను వేసి కొంతమంది అట్టి స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తూ నాన ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రెవిన్యూ అధికారులను మంచిగా చేసుకుని ఇట్టి స్థలములో ఇల్లు కట్టుకోవటానికి జెసిబి తో గుంతలు తోడడం,ఫెన్సింగ్ చేయడం,ఇట్టి స్థలము ఎలాగైనా ఆక్రమించుకోవాలని చూస్తు న్నారని, మాదిగ - మాదిగ ఉపకులాలైన మాస్తిన్, సింధు కులస్తులము కలిసి ప్రతి సంవత్సరం డాక్టర్ బాబు జగ్జీవన్ రావు,బిఆర్ అంబేద్కర్ జయంతి వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు.15 సంవత్సరాలుగా మాదిగ - మాదిగ ఉపకురాలు కాపాడుతూ వస్తున్నటువంటి స్థలాన్ని ఎమ్మార్వో అట్టి స్థలాన్ని వేరే వారికి అప్పగించడం,అట్టి స్థలం చుట్టూ ఫెన్సింగ్ పెట్టించడం, మాదిగల ఆత్మ గౌరవాన్ని దెబ్బతీయటమేఅని అన్నారు.
ఎమ్మార్వో, ఆర్డీవో, మానవత్వంతో ఆలోచించి అట్టి స్థలాన్ని మాదిగ - మాదిగ ఉపకులాలకు అప్పగించాలని అన్నారు.సిర్పూర్ కాగజ్నగర్ ఎమ్మెల్యే స్పందించి రెవిన్యూ అధికారులతో మాట్లాడి ఆస్థలాన్ని మాదిగ - మాదిగ ఉపకు లాలకు ఇవ్వాలని లేని పక్షంలో ఆందోళన, రాస్తారోకో, ధర్నా కార్యక్రమాలు చేపడుతమని హెచ్చరిస్తూ ఒకప్రకటనలో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు రేగుంట కేశవ రావు పేర్కొన్నారు..ఈ కార్యక్రమం లో పిట్టల సత్య నారాయణ మాదిగ, నక్క మనోహర్ మా దిగ ,గ్రామ మాదిగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో ఇంటర్ ఫలితాలు విడుదల




**తెలంగాణ : ఏప్రిల్ 12,** :మొదటి సంవత్సరం ఉత్తీర్ణత శాతం - 66.20 అమ్మాయిలు - 74.40 శాతం అబ్బాయిలు - 57.69 శాతంఇంటర్ సెకండ్ ఇయర్ ఉత్తీర్ణత శాతం - 70.58 అమ్మాయిలు - 78.65 శాతం అబ్బాయిలు - 62.50 శాతం

## ఇంటర్ ఫలితాలో మాలోతు బ్రదర్స్ హావ



**సూర్యాపేట జిల్లా,మట్టంపల్లి మండలం ఏప్రిల్ 12** :మఠంపల్లి మం డలంలోని మంచ్యాతండా గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ మాలోతు రవి నాయక్ - సంధ్య దంపతుల పెద్ద కుమారుడు మాలోతు గౌతమ్ నాయక్ కు ఇంట ర్మీడి యట్ ద్వితీయ సంవత్సరంలో ఎంపిసి గ్రూప్ లో 1000 మార్కులకు గాను 988 మార్కులు సాధించారు.అలాగే జెఈఈ మెయిన్స్ లో అర్హత సాధిం చారు.అదేవిధంగా రెండవ కుమారుడు మనోజ్ నాయక్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం పరీక్ష లో ఎంపిసి గ్రూప్ లో 470 కు గాను 467 మార్కులు సాధించినందుకు గ్రామ ప్రజలు,స్నేహితులు బంధువులు అభినందనలు తెలిపారు.

## స్టేట్ ర్యాంక్ సాధించిన సోమపంగు శర్మని




**సూర్యాపేట జిల్లా, కోదాడ : ఏప్రిల్ 12, :** ఆదివారం విడుదలైన జూనియర్ ఇంటర్ ఫలితాలలో కోదాడ పట్ట ణంలోని గాంధీనగర్ కు చెందిన సోమపంగు శర్మని 470 మార్కులకు గాను 462 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచారు. శర్మని తల్లి నడిగూడెం కేజీవీబీ ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహిస్తుండగా తండ్రి నాగరాజు ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ పిల్లలను ఉన్నతంగా చదివించాలని భావించారు. తల్లిదండ్రుల కష్టాన్ని చూసి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని కష్టపడి చదివి రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచటం పట్ల కళాశాల యజమాన్యం, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు పట్టణంలోని పలువురు శర్మనీకి ప్రశంసలు అందజేశారు.

# కేజీబీవీ ధర్మసాగర్ విద్యార్థినుల ఘన విజయం

**- ఇంటర్ ఫలితాల్లో మెరిసిన ప్రతిభ -- 100% ఉత్తీర్ణతతో ఎంపిహెచ్డబ్ల్యు రికార్డు**




**ధర్మసాగర్, ఏప్రిల్ 12**
తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు విడుదల చేసిన ఫలితాల్లో హన్మకొండ జిల్లా ధర్మసాగర్‌లోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయం (కేజీబీవీ) విద్యార్థినులు ప్రతిభ చాటారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్ మాధవి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు.గ్రూపుల వారీగా విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు.సీఈసీ ప్రథమ సంవత్సరంలో 84 శాతం, ద్వితీయ సంవత్సరంలో 90 శాతం ఉత్తీర్ణత నమోదైంది. ముఖ్యంగా ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) విభాగంలో ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించి రికార్డు సృష్టించారు.సీఈసీ ద్వితీయ సంవత్సరంలో వల్లెపు జ్వాల 943 మార్కులతో ప్రథమ స్థానం, పల్లపు సిరి 932 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరంలో కొత్తకొండ పావని 461 మార్కులతో మొదటి స్థానం దక్కించుకోగా, ఈటిల హరిణి, సందెల కీర్తన 456 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచారు.ఎంపీహెచ్‌డబ్ల్యూ (ఎఫ్) ద్వితీయ సంవత్సరంలో సొంపెల్లి హర్షప్రియ 956 మార్కులతో ప్రథమ స్థానం, తాడిశెట్టి కావ్య 942 మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ప్రథమ సంవత్సరంలో గంజుల స్పందన 485 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, పిట్టల రమ్య, తేగల శ్రీవిద్య 483 మార్కులతో ద్వితీయ స్థానం పొందారు.ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను స్పెషల్ ఆఫీసర్ మాధవి అభినందించారు.విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల బోధన ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు.

# పేదల ఇంటి కల సాకారం -- తానేదార్ పల్లిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం

**సిసి రోడ్ల ప్రారంభం -- ఎమ్మెల్యే కడియం శ్రీహరి**









**స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 12**
పేద ప్రజలు స్వంత ఇంటి కలను కాంగ్రెస్ ప్రభుత్వంతో సాకారం చేసుకుంటున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు.పేదల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలే నిదర్శనమని పేర్కొన్నారు.స్టేషన్ ఘనపూర్ మండలం తానేదార్ పల్లి గ్రామంలో సిసి రోడ్లు మరియు ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రూ.35 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తానేదార్ పల్లిని పైలట్ గ్రామంగా ఎంపిక చేసి 91 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని తెలిపారు. ఈ ఒక్క గ్రామంలోనే రూ.4 కోట్ల 55 లక్షల వ్యయంతో ఇళ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని వివరించారు. రాష్ట్రంలోనే మన నియోజకవర్గంలో వేగంగా ఇళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయని చెప్పారు.సర్పంచులు, అధికారులు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, లబ్ధిదారుల వద్దకు వెళ్లి సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు. మే 31లోపు మొదటి విడత ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి గృహ ప్రవేశాలు నిర్వహించాలని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదల సంక్షేమానికి కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా రూ.22,500 కోట్లతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో ఇళ్ల నిర్మాణాలు కనిపిస్తున్నాయని చెప్పారు.ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం పంపిణీ, రేషన్ కార్డులు, రైతు భరోసా, సన్నాలకు బోనస్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వంటి పథకాలను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు.ఘనపూర్ రిజర్వాయర్ పరిధిలో కాలువలను మరమ్మతు చేసి సాగునీరు అందిస్తున్నామని, దాంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగిందని చెప్పారు.ప్రస్తుతం లక్ష ఎకరాల్లో వరి, 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు జరుగుతోందని వివరించారు. దేవాదుల ద్వారా గోదావరి జలాలను ప్రతి ఎకరానికి అందిస్తున్నామని తెలిపారు.కొంత మంది అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో అవకాశం ఉన్నప్పుడు పనులు చేయని వారే ఇప్పుడు విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎవరెన్ని విమర్శలు చేసినా నియోజకవర్గ అభివృద్ధే తన ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, సర్పంచ్ హరిత ఇంద్రారెడ్డి, బలిదే వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, హౌసింగ్, పీఆర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ కడియం కావ్య



**హనుమకొండ (కాజీపేట), ఏప్రిల్ 12**
వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య 47వ డివిజన్ డీజిల్ కాలనీకి చెందిన రిటైర్డ్ రైల్వే ఉద్యోగి కీ॥శే॥ పోగుల రంగయ్య కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. ఇటీవల రంగయ్య మరణించడంతో వారి నివాసానికి చేరుకున్న ఎంపీ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా నిలుస్తామని హామీ ఇస్తూ, వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సిరిల్ లారెన్స్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులకు సేవలో దాతల భాగస్వామ్యం -- ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

**జనగామ ఏప్రిల్ 12**
జనగామ జిల్లా, దేవరుప్పుల మండలంలోని సీతారామపురం వృద్ధాశ్రమంలో ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ వారం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయి.దాతల సహకారంతో జరుగుతున్న ఈ కార్యక్రమాలు వృద్ధులకు ఆపన్నహస్తంగా నిలుస్తున్నాయి.ఈ వారం స్పాన్సర్‌గా కొడకండ్ల మండలానికి చెందిన కొలిపాక నరేష్ మౌనిక దంపతులు ముందుకొచ్చి ఆశ్రమంలోని 20 మంది వృద్ధులకు అల్పాహారం అందించారు.అంతేకాకుండా, ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వృద్ధులు ఉపశమనం పొందేలా ఒక వారం రోజులకు సరిపడే విధంగా సుమారు 10 కిలోల పెరుగు బకెట్‌ను అందించారు. ఈ పెరుగు ద్వారా వృద్ధులు ప్రతిరోజూ మజ్జిగ తయారు చేసుకుని ఉపయోగించుకోగలుగుతున్నారు.ఈ సహాయం పట్ల వృద్ధులు ఆనందం వ్యక్తం చేస్తూ దాతలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఆశ్రమ నిర్వాహకులు మాట్లాడుతూ, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు వృద్ధులకు ఎంతో



ఉపశమనం కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. దాతల సేవాభావాన్ని అభినందించారు.ఫౌండేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ, కొలిపాక నరేష్ -- మౌనిక దంపతులను అభినందిస్తూ, వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ముఖ్య కారణాల వల్ల వారు కార్యక్రమానికి హాజరుకాలేకపోయినా, ఫౌండేషన్ తరఫున కార్యక్రమాన్ని



విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.అలాగే, వృద్ధులకు సేవ చేయాలనుకునే వారు ప్రత్యక్షంగా రాలేకపోయినా తమ వంతుగా స్పాన్సర్ చేస్తే, వారి తరఫున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.ప్రత్యక్షంగా వచ్చి సేవ చేయాలని కూడా కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఎన్ వెంకటయ్య



**వర్ధన్నపేట/ఏప్రిల్ 12**
వరంగల్ జిల్లా:వర్ధన్నపేట మండలం,కట్ర్యాల ఎక్స్ కళ్యాణ లక్ష్మీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన కట్ర్యాల గ్రామానికి చెందిన వేమునూరి స్వాతి-బ్రహ్మం కూతురు సంజనడసురేష్ వివాహ మహోత్సవ కార్యక్రమానికి వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య కట్ర్యాల ఉపసర్పంచ్ నంపెల్లి రవీందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వధించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు తీగల సునీత గౌడ్, మైనార్టీ మండల అధ్యక్షుడు ఎం డి అక్బర్, యూత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్రాతి సంతోష్, పెండ్లి కుమార్తె సంజన పెద్ద బాపు వేమునూరి జయప్రకాశ్, లు పాల్గొన్నారు.

# రైతుల భద్రతకు తమ్మడపల్లి జి పంచాయతీ ఆదర్శ చర్యలు

**- రెడ్ సిగ్నల్ పాయింట్లతో ప్రమాదాలకు చెక్**

**జఫర్గఢ్ ఏప్రిల్ 12**
జనగామ జిల్లా జఫర్గఢ్ మండలం తమ్మడపల్లి జి గ్రామంలో రైతులు రోడ్లపై ధాన్యాలను ఎండబెట్టే సమయంలో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ తీసుకున్న చర్యలు ప్రశంసలు అందుకుంటున్నాయి.ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు, గ్రామ యువతకు కలిగే ప్రమాదాలను నివారించేందుకు ముందడుగు వేసి రెడ్ సిగ్నల్ పాయింట్లను అందుబాటులోకి తీసుకురావడం గ్రామస్థుల అభినందనలు పొందుతోంది.రైతులు రోడ్డుపై వడ్లు లేదా ఇతర ధాన్యాలను ఎండబెట్టే సందర్భంలో ఈ సిగ్నల్ పాయింట్లను ఉపయోగించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పంచాయతీ అధికారులు తెలిపారు.ధాన్యం ఎండబెట్టే ప్రదేశంలో రెండు వైపులా సిగ్నల్ పాయింట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఇంకా రైతులకు అనుకూలంగా మొదటి ఐదు రోజుల పాటు ఈ సౌకర్యాన్ని ఉచితంగా అందించడం విశేషం. అనంతరం రోజుకు 100 రూపాయల తక్కువ చార్జీలతో కొనసాగించే విధానం కూడా రైతులకు సహాయకరంగా ఉందని గ్రామస్తులు అభిప్రాయపడుతున్నారు.సిగ్నల్ పాయింట్లు తీసుకునే సమయంలో తీసుకునే డిపాజిట్ వెయ్యి రూపాయలు మొత్తాన్ని తిరిగి ఇవ్వడం ద్వారా పారదర్శకతను పాటిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి నాయకత్వంలో చేపట్టిన ఈ చర్యలు ఇతర గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు కొనియాడుతున్నారు.గ్రామంలో భద్రతతో పాటు రైతులకు సహకారం అందించే దిశగా తీసుకున్న



ఈ నిర్ణయం గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు.

# పరీక్షల్లో ఇలా రాద్దాం!



పరీక్షల్లో సమాధానాలు ఒక ప్రవాహంలా వెళుతుంటాయి. అలా రాయడం వల్ల ముఖ్యమైన అంశాలు కొన్ని ఎగ్జామినర్ల దృష్టిలో పడకపోవచ్చు. అందువల్ల ముఖ్యమైన అంశాలు వారి దృష్టిలో పడటానికి కొన్ని ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి. అలాంటి వాటిలో ముఖ్యంగా ముఖ్యమైన అంశం కింద అండర్‌లైన్ చేయడం ఒకటి. పిల్లలందరూ ఒకేలా రాస్తారు అనే భావన కొంతమంది ఎగ్జామినర్లలో సహజంగానే ఉంటుంది. అయితే, అండర్‌లైన్ చేయడం ద్వారా ఆ భావనకు తావు లేకుండా చేయవచ్చు. అండర్‌లైన్ చేయడానికి వీలైతే కలర్ పెన్స్ వాడవచ్చు. లేదంటే మామూలుగా రాస్తున్న బ్లాక్ లేదా బ్లూ పెన్‌తోనే అండర్‌లైన్ చేయాలి. ప్రతి ఆన్సర్‌నూ కొన్ని సబ్‌హెడింగ్‌లుగా (ఉపశీర్షిక) విడదీయడం కూడా అంతే ముఖ్యం. వేర్వేరు అంశాలను ఒకే పేరాగ్రాఫ్‌లో ప్రస్తావించడం వల్ల ఒక్కోసారి అవి ఎగ్జామినర్ దృష్టిలో పడవు. అందువల్ల ప్రతి కొత్త విషయాన్నీ ఒక కొత్త సబ్‌హెడింగ్ పెట్టడం ఎక్కువ ప్రయోజనకరం. సబ్‌హెడింగ్స్ మధ్యలో కూడా ముఖ్యమైన అంశాలు వస్తే అక్కడ కూడా అండర్‌లైన్ చేయాలి. జవాబులకు సంబంధించిన బొమ్మలు వేయడంలో ఎప్పుడూ అలక్ష్యం చేయకూడదు. నిజానికి ఒక పెద్ద పేరాగ్రాఫ్ రాస్తే వచ్చే వాటికన్నా ఎక్కువ మార్కులు ఒక్క డయాగ్రమ్ తెచ్చిపెడుతుంది. వాక్యం మధ్యలో అండర్‌లైన్ చేయడం ఒక పద్ధతైతే, వాక్యం ప్రారంభంలోనే నక్షత్రం గుర్తు పెట్టడం మరో పద్ధతి. ఇది కూడా ఎక్కువ మార్కులు స్కోర్ చేయడానికి తోడ్పడుతుంది. అండర్‌లైన్ చేయడం, నక్షత్రం గుర్తు పెట్టడం వంటి అలవాటు ముందే లేనప్పుడు ఆన్సర్ షీట్‌లోనే అలా చేయాలంటే గుర్తుకు రాకపోవచ్చు. అందువల్ల ఇంటి వద్ద ఉన్నప్పుడే అప్పుడప్పుడు ప్రాక్టీస్ చేయాలి.

# దైవానికి ఇలా నమస్కరించాలి

అనునిత్యం ఆలయానికి వెళ్లి దైవ దర్శనం చేసుకునేవాళ్లు కొందరైతే, పర్వదినాల్లో విశేషమైన రోజుల్లో మాత్రమే ఆలయానికి వెళ్లి స్వామి వారికి పూజాభిషేకాలు జరిపించేవాళ్లు కొందరు. ఆలయానికి వెళ్లిన ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలనే ఎక్కువగా కోరుకుంటూ వుంటారు. అయితే ఈ సమయంలో భక్తులు స్వామివారికి ఎదురుగా నుంచుని ఆయన దర్శనం చేసుకుంటూ వుంటారు. అలా కాకుండా భక్తులు ఒక వైపున పక్కకి నిలబడాలని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. గర్భాలయంలోని మూలమూర్తికి కుడి వైపున అర్చక స్వామి ఉండి పూజాభిషేకాలు నిర్వహించి హారతి ఇస్తాడు. అదంతా స్పష్టంగా కనిపించాలంటే, భక్తులు గర్భాలయం వెలుపల స్వామివారికి ఎడమపక్కన నిలబడవలసి ఉంటుంది. ఇక పెద్దలకి ఎదురుగా నిలబడి ఎలాగైతే నమస్కరించమో, అలాగే భగవంతుడికి కూడా ఎదురుగా నిలబడి నస్కరించ కూడదు. ఒక పక్కకి నిలబడే నమస్కరించవలసి ఉంటుంది. ప్రధాన దైవానికి ఎదురుగా హనుమంతుడు గరుత్మంతుడు నంది వంటి ప్రతిమలు ఉంటాయి. వాటికి స్వామికి మధ్యలో నుంచోరాదనేది మరో కారణంగా పెద్దలు చెబుతుంటారు.

# ఖాళీ కడుపుతో మజ్జిగ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు మీకు తెలుసా..



ప్రస్తుతం మండే వేడి నుంచి తప్పించుకోవడానికి ప్రజలు వివిధ రకాల శీతల పానీయాల వైపు మొగ్గు చూపుతున్నారు. కానీ, వాటన్నింటిలో మజ్జిగ అత్యంత ప్రయోజనకరమైనది. మజ్జిగ తాగడం వల్ల శరీరం చల్లబడుతుంది. ఇది కడుపు ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. రోజు ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగితే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవెంటో ఇప్పుడు తెలుసుకుందాం.వేసవి వేడి నుండి ఉపశమనం పొందడానికి ప్రజలు ఐస్ క్రీం, శీతల పానీయాలు తీసుకుంటారు. కానీ, కొన్ని శారీరక రుగ్మతల తో బాధపడేవారు వీటికి దూరంగా ఉండటం మంచిది. కడుపు సమస్యలు ఉన్నవారు అల్పాహారంగా మజ్జిగ తాగవచ్చు. ఉదయం ఖాళీ కడుపుతో మజ్జిగ తాగడం వల్ల మలబద్ధకం, అజీర్ణం, గ్యాస్ వంటి కడుపు సమస్యలు తొలగిపోతాయి. మజ్జిగలో పోషకా లు పుష్కలంగా ఉంటాయి, మజ్జిగ తాగడం వల్ల ఎముకలు బలపడతాయి. ఇందులో కాల్షియం, విటమిన్ బి12, జింక్, రిబోఫ్లేవిన్, ప్రోటీన్లు పుష్కలంగా ఉన్నాయి. ఆయుర్వేదం ప్రకారం, మజ్జిగను పగటిపూట ఎల్లప్పుడూ తీసుకోవాలి. దీనితో పాటు కడుపు సంబంధిత వ్యాధులు ఉన్నవారు కూడా దీనిని తీసుకోవచ్చు.

# టెక్నికల్ అద్భుతం... న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జి... విశేషాలు ఇవిగో!



తమిళనాడు సమీపంలో సముద్రంలో ఉన్న రామేశ్వరం ప్రాంతాన్ని ప్రధాన భూభాగంతో అనుసంధానించేలా నిర్మించిన టెక్నికల్ అద్భుతంగా న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జిని అభివర్ణించవచ్చు. త్వరలోనే ఈ బ్రిడ్జిపై రాకపోకలు ప్రారంభం కానున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ ఈ అత్యాధునిక వారధిని ప్రారంభించనున్నారు. ఇది దేశంలోనే తొలి వర్టికల్ లిఫ్ట్ రైల్వే సీ బ్రిడ్జి. దేశంలో ఎక్కడా లేని విధంగా అత్యాధునిక టెక్నాలజీని ఈ బ్రిడ్జి నిర్మాణంలో వినియోగించారు. 2019లో న్యూ పంబన్ రైల్వే బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. నాలుగున్నరేళ్లలో నిర్మాణం పూర్తయింది.పాత పంబన్ బ్రిడ్జి కాలం చెల్లిపోవడంతో కొత్తది నిర్మించారు.బ్రిడ్జి సముద్రంలో ఉండడం, కొరోజన్ అధిక స్థాయిలో ఉండడం, గాలి వేగం ఎక్కువగా ఉండడం వంటి సమస్యలు తట్టుకునేలా న్యూ పంబన్ బ్రిడ్జి నిర్మాణంలో హై స్ట్రెంగ్త్ మెటీరియల్, పెయింట్స్ వినియోగించారు.పాత పంబన్ బ్రిడ్జిపై కేవలం డీజిల్ ఇంజిన్లతో కూడిన రైళ్లు మాత్రమే వెళ్లే వీలుండేది. దాంతో కాలుష్యంతో పాటు, అధిక వ్యయం అయ్యేది. కొత్త పంబన్ బ్రిడ్జిని ఎలక్ట్రిక్ ఇంజిన్లతో కూడిన రైళ్లు వెళ్లేలా తీర్చిదిద్దారు. ఈ బ్రిడ్జిని లండన్ లోని టవర్ బ్రిడ్జి నమూనాను అనుసరించి నిర్మించారు. కొన్ని స్పానిష్ డిజైన్లను కూడా పరిశీలించారు.ఈ బ్రిడ్జి ప్రధాన ప్రత్యేకత ఏంటంటే... ఇది సముద్రంపై నిర్మించిన వంతెన. కాబట్టి... సముద్రంలో షిప్ లు వచ్చినప్పుడు ఇది పైకి వెళుతుంది. దాని కింద నుంచి షిప్ లు వెళ్లిపోతాయి. గతంలో ఉన్న పాత బ్రిడ్జి స్ప్లిట్ విధానంలో ఉండేది. ఏవైనా నౌకలు వచ్చిన పుడు బ్రిడ్జిని మాన్యువల్ గా ఆపరేట్ చేసేవారు. బ్రిడ్జి రెండుగా విడిపోగానే, ఆ గ్యాప్ లోంచి నౌకలు వెళ్లిపోయేవి. దాంతో 45 నిమిషాల సమయం పట్టేది. ఇప్పుడు కొత్త బ్రిడ్జి నిర్మాణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించారు. ఏదైనా నౌక వచ్చినప్పుడు ఈ బ్రిడ్జి కేవలం ఐదున్నర నిమిషాల్లో పైకి లేస్తుంది. దాని కింద నుంచి ఎలాంటి అంతరా యాలు లేకుండా నౌకలు ప్రయాణి స్తాయి.పాత బ్రిడ్జిపై రైళ్లు 50 కిలోమీటర్ల కంటే ఎక్కువ వేగం ప్రయాణించేందుకు వీలయ్యేది కాదు. కానీ కొత్త బ్రిడ్జిని అధికవేగంతో రైళ్లు ప్రయాణించేందుకు అనువుగా నిర్మించారు. పాత పంబన్ బ్రిడ్జి ఉన్నప్పుడు 18 రైళ్లు నడిచేవి. కొత్త బ్రిడ్జి నిర్మించిన నేపథ్యంలో డిమాండ్ కు అనుగుణంగా ఎక్కువ రైళ్లు నడిచే అవకాశం ఉంది.

# విశ్వంలో మరో సూర్యుడు ఉన్నాడా, ఉంటే ఏమయ్యాడు?



గెలాక్సీలో చాలా నక్షత్రాలు జంటలుగా ఉన్నాయి. కానీ, మన సూర్యుడు మాత్రం అందుకు మినహాయింపు. ఎందుకంటే, సూర్యుడు ఒక్కడే. అయితే, ప్రస్తుతం శాస్త్రవేత్తలు ఒక ఆసక్తికరమైన సంకేతాన్ని కనుగొన్నారు.సూర్యుడికి తోడు ఉండి ఉండొచ్చనేందుకు ఆధారాలను శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇప్పుడు ప్రశ్న ఏంటంటే..మరి ఈ కవల నక్షత్రం ఎక్కడికి వెళ్లింది? అంతరిక్షంలో ఒంటరిగా ప్రయాణిస్తుండే నక్షత్రం సూర్యుడు. పాలపుంతలోని వర్తులాకారపు కక్ష్యలో ఒంటరిగా తిరుగుతూ 23 కోట్ల సంవత్సరాలకు ఒకసారి గెలాక్సీ చుట్టూ ప్రయాణం చేస్తుంటాడు. సూర్యునికి అత్యంత సమీపంలో ఉన్న నక్షత్రం ప్రాక్సిమా సెంటారై. ఇది భూమికి 4.2 కాంతి సంవత్సరాల దూరంలో ఉంది. ఇప్పటి వరకు నిర్మించిన వాటిలో అత్యంత వేగంగా ప్రయాణించే అంతరిక్ష నౌకలో ప్రయాణించినా ప్రాక్సిమా సెంటూరికి చేరుకోవడానికి 7వేల ఏళ్లకు పైగా పడుతుంది. మన గెలాక్సీలో, సౌర కుటుంబం మధ్యలో ఒక నక్షత్రం చాలా అసాధారణంగా కనిపిస్తుంది. గెలాక్సీ చుట్టూ జంటలుగా పరిభ్రమించే బైనరీ నక్షత్రాలు మాత్రం సాధారణంగా కనిపిస్తుంటాయి. అయితే, పాలపుంత మధ్యలో సూపర్ మాసివ్ బ్లాక్ హోల్‌కు సమీపంలో తిరుగుతున్న ఒక జంటను ఇటీవల ఖగోళ శాస్త్రవేత్తలు గుర్తించారు. ఆ జంటను గుర్తించిన ప్రాంతంలో బ్లాక్ హోల్‌కు చెందిన తీవ్రమైన గురుత్వాకర్షణ వల్ల ఒకప్పుడు నక్షత్రాలు ఒకదానికొకటి విడిపోయి లేదా కలుసుకుని ఉండొచ్చని ఖగోళ శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. బైనరీ నక్షత్ర వ్యవస్థలో కొత్త విషయాలను కనుగొనడం సాధారణం. ఒకప్పుడు అన్ని నక్షత్రాలు బైనరీ రిలేషన్‌షిప్‌లో ఉండొచ్చని, అవన్నీ జంటలుగానే పుట్టి ఉండొచ్చని కొందరు శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అంటే ప్రతి నక్షత్రానికి మరో తోబుట్టువు ఉంటుంది. ఇదే ఇప్పుడు ఆసక్తికరమైన ప్రశ్నకు తెరతీసింది. ఒకప్పుడు బైనరీ నక్షత్రమైన సూర్యుడికి కూడా చాలా కాలం కిందట ఒక తోడు ఉందా? సూర్యుడు తన సహచరుడిని ఎప్పుడు కోల్పోయి ఉండొచ్చు అనే ప్రశ్నలు వస్తున్నాయి. కచ్చితంగా అవకాశం ఉండొచ్చని అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో పనిచేసే ఖగోళ శాస్త్రవేత్త గాంగ్జీ లీ అన్నారు. ఇది చాలా ఆసక్తికరమైన అంశమని చెప్పారు. అయితే, అదృష్టత్తువశాత్తూ సూర్యుడికి తోడు లేకపోవడం మనకు నిజంగా మంచి విషయం. ఒకవేళ ఉండి ఉంటుంటే.. ఆ రెండో సూర్యుడి గురుత్వాకర్షణ వల్ల భూమితో పాటు ఇతర గ్రహాల కక్ష్యల్లో తరచు మార్పు వస్తూ ఉండేది. అంతే కాకుండా భూమి మీద ఉష్ణోగ్రతలతో పాటు చలి పెరగడం, పగటి కాలం ఎక్కువగా ఉండటం లాంటి అనేక సమస్యలు ఏర్పడేవి. భూమికి సమీపంలో ఉన్న బైనరీ నక్షత్రాలు అల్ఫా సెంటూరి ఎ,బి. ఈ రెంటి మధ్య దూరం భూమి సూర్యుని మధ్య ఉన్న దూరంతో పోలిస్తే 24 రెట్లు ఎక్కువ. ఇవి అక్కడ తమ కక్ష్యలో పరిభ్రమిస్తున్నాయి. ప్రస్తుతం సౌర వ్యవస్థలో సూర్యునికి కూడా ఒక సహచరుడు ఉండొచ్చనే సంకేతాలు కనిపిస్తున్నాయి. అయితే, 1984 లోనే నెమెసిస్ అనే ఒక ఊహాజనిత నక్షత్రం ఉండి ఉండొచ్చని తొలిసారి ప్రతిపాదన వచ్చింది. అయితే అనేక సర్వేలు, అధ్యయనాల తర్వాత అలాంటిదేమీ లేదని తేలింది.

# డబ్బులు, లక్ కలిసి రావాలంటే ఇంట్లో ఈ పెయింటింగ్స్ పెట్టుకోవాలి.. బుద్ధుడి బొమ్మని అక్కడ పెడితే మంచిదట

Vastu Paintings : ఇంటికి మంచి లుక్?ని ఇచ్చేందుకు, ఆర్ట్స్ అంటే ఇష్టమున్నావారు ఇంట్లో పెయింటింగ్స్ పెట్టుకుంటారు. మరి కొందరు వాస్తును ఫాలో అవుతూ కొన్ని వస్తువులను ఇంట్లో డెకరేట్ చేస్తారు. అయితే మంచి లుక్?ని ఇవ్వడంతో పాటు. వాస్తు పరంగా కూడా మేలు చేసే కొన్ని పెయింటింగ్స్ ఇక్కడున్నాయి. వాటిని ఇంట్లో ఏ వైపు పెడితే ఏయే రంగాల్లో అభివృద్ధి ఉంటుందో.. ఎలాంటి పెయింట్స్ వల్ల పాజిటివిటీ పెరుగుతుందో ఇప్పుడు చూసేద్దాం. వాస్తు శాస్త్రం, జ్యోతిష్యం, ఆధ్యాత్మికతతో కూడిన పురాతన భారతీయ తత్వశాస్త్రం ప్రకారం కొన్ని పెయింటింగ్?లు జీవితాలను ప్రభావితం చేస్తాయి అంటారు. దానికి అనుగుణంగానే చాలామంది ఇళ్లల్లో ఏడు గుర్రాలు, వాటర్ ఫాల్స్, నెమలి, తామర పువ్వు వంటి పెయింటింగ్స్ వేయించుకుంటారు. ఇంతకీ ఈ పెయింటింగ్స్ పెట్టుకుంటే కలిగే లాభాలు ఏంటో.. ఏ వైపు పెడితో లక్ కలిసి వస్తుందో తెలుసుకుందాం.

**ఏడుగుర్రాలు :** ఇంట్లో ఏడు గుర్రాలు పరుగెడుతున్న పెయింటింగ్ పెట్టుకుంటే చాలా మంచిదట. ఇది కెరీర్?లో ముందుకు వెళ్లడాన్ని, సక్సెస్?ని సూచిస్తుందట. దీనిని ఇంట్లో దక్షిణాన ప్లేస్ చేస్తే మంచిది. ఏనుగులు కూడా బలం, స్థిరత్వాన్ని సూచిస్తాయి.

**తామర పువ్వు :** తామర పువ్వు స్వచ్ఛత, శ్రేయస్సును సూచిస్తుంది. దీనిని ఇంట్లో ఈశాన్యంలో పెడితే మంచి ఫలితాలు ఉంటాయట. కేవలం తామర మాత్రమే కాదు.. గులాబీలు, ఇతర పువ్వులు కూడా శ్రేయస్సును అందించి ఎమోషనల్?గా బ్యాలెన్స్?గా ఉండేలా చేస్తాయి.

**పర్వతాలు :** పర్వతాలు కలిగిన ఫోటోను ఇంట్లో నైరుతి దిశగా పెడితే మంచిది. ఇది స్థిరత్వాన్ని, మద్ధతును సూచిస్తుంది. ఇవి ప్రశాంతతను కూడా ఇస్తాయి.

**వాటర్ ఫాల్స్ :** డబ్బులు, ఆర్థిక శ్రేయస్సు కోసం వాటర్?ఫాల్స్ పెయింటింగ్?ను ఇంట్లో పెట్టుకోవచ్చు. ఈశాన్యంలో ఈ పెయింటింగ్ పెడితే అభివృద్ధి బాగుంటుంది. సానుకూలతను అందించి స్ట్రెస్?ని తగ్గిస్తాయి.

**నెమలి :** డబ్బుతో పాటు లక్ కలిసి రావాలంటే ఇంట్లో దక్షిణ దిశగా నెమలి పెయింటింగ్స్ పెడితే మంచిదట. చిలుకలు కూడా అదృష్టం, శ్రేయస్సును అందిస్తాయి.

**బుద్ధుడు :** బుద్ధుడు బొమ్మలు, పెయింటింగ్స్‌ని చాలామంది ఇంట్లో పెట్టుకుంటారు. చాలా మంది గిఫ్ట్ గా కూడా ఇస్తూ ఉంటారు. ఇంట్లో ప్రశాంతంత కావాలి, ఒత్తిడి లేకుండా ఉండాలనుకునేవారు బుద్ధుడు పెయింటింగ్?ని ఇంట్లో పెట్టుకోవచ్చు. ఈశాన్యంలో పెడితే మంచి ఫలితాలుంటాయి.


ఈ రంగులు బెస్ట్ పెయింటింగ్స్ లో కొన్ని రంగులు కచ్చితంగా ఉండేలా చూసుకోవాలి. సూర్యునితో అనుసంధానమైన పసుపును మంగళకరమైన రంగుగా చెప్తారు. ఇది సానుకూలతను ఇస్తుంది. ఆకుపచ్చ రంగు పెరుగుదలను సూచిస్తుంది. అంతేకాకుండా సామరస్యం, సమతుల్యను, శ్రేయస్సును ప్రోత్సాహిస్తాయి. ఆరెంజ్‌ను శక్తివంతమైన రంగుగా చెప్తారు. ఇవి సృజనాత్మకత, ఆనందాన్ని ప్రేరేపిస్తాయట. ఈ తరహా పెయింటింగ్స్ ని ఎక్కువగా ఇంట్లో పెట్టుకుంటారు. కాబట్టి మీరు ఇంట్లో పెట్టుకోవాలన్నా.. ఎవరికైనా మంచిని కోరుతూ గిఫ్ట్ చేయాలన్నా ఈ పెయింటింగ్స్?ని గిఫ్ట్ చేయవచ్చు. ఇంట్లో ఇవే పెట్టుకోవాలని రూల్ ఏమి లేదు. కానీ పెట్టుకుంటే పాజిటివ్ ఫలితాలు వస్తాయని చెప్తుంది వాస్తు శాస్త్రం.

# ఆత్మహత్య చేసుకునే మానవేతర ప్రాణుల వివరాలు, కారణాలు ఇవిగో!



ఆత్మహత్య ఏమాత్రం సరైన ఆలోచన కాదు.. ఏమాత్రం సహేతుకం కాదు. అది ధర్మ ప్రకారమే కాదు, చట్ట ప్రకారమూ నేరమే! ఇలాంటి ఆలోచనలు ఎవరికైనా వస్తుంటే వారికి కౌన్సిలింగ్ సెంట్రస్ ఉంటాయి. క్షణికావేశంలోనో భరించలేని బాధలోనో.. నిరాశ నిస్పృహలోనో చాలా మంది ఆత్మహత్యలకు పాల్పడుతుంటారు.అయితే.. అలాంటి ఆలోచన చేసేది కేవలం మనిషే కాదు.. ఆ జాబితాలో చాలా రకాల ప్రాణులే ఉన్నాయని అంటున్నాయి పలు అధ్యయనాలు! ఈ విషయంలో నేలపై నడిచేవి, నీటిలో బ్రతికేవి చాలా ప్రాణులే ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఆత్మహత్యలకు పాల్పడే మానవేతర ప్రాణుల వివరాలు అందుకు గల కారణాలను ఓసారి చూద్దాం...!అవును... ఆత్మహత్య చేసుకోవాలని ఎవరైనా అంటే... 'అంత కష్టం ఏమి వచ్చిందనేది' వారికి ఎదురయ్యే ప్రశ్న. 'నా కష్టాలు నీకేం తెలుసు' అనేది అటు నుంచి వచ్చే సమాధానం. అయితే ఈ విషయంలో మనిషే కాదు.. మనిషి అత్యంత సన్నిహితమైన జంతువుగా పేరున్న కుక్కలు కూడా ఈ జాబితాలో ప్రధానమైనవని అంటున్నారు పరిశీలకులు! ఒత్తిడికి, తీవ్ర నిరాశకూ గురైనప్పుడు కుక్కలు కూడా ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన చేస్తా యంట. ఈ సమయంలో వాటిని అవే గాయ పరుచుకోవడం గోడలు ఎక్కి దూకడం పూర్తి నైరాశ్యంలో ఉన్నట్లుగా ఒకే చోట పడుకుని దీర్ఘంగా ఆలోచిస్తుండటం వంటికి కుక్కలు ఆత్మహత్య చేసుకోవడానికి గల ముందస్తు లక్షణాలు అని అంటున్నారు.ఇక పందులు కూడా ఒత్తిడికి గురైనప్పుడు ఆత్మహత్య చేసుకుంటాయని పలు అధ్యయనాల్లో వెల్లడైన పరిస్థితి! ఈ క్రమంలో అవి బలమైన గోడలను, రాళ్లను తలతో బలంగా ఢీకొట్టుకుని ఆత్మహత్య ప్రయత్నం చేస్తాయంట. ఇదే క్రమంలో ఒత్తిడి, అనారోగ్యం, ఒంటరితనం వంటి సమస్యలు ఎదురైనప్పుడు ఎలుకలు, పిల్లులు కూడా ఆత్మహత్య చేసుకుని చనిపోతాయంట. ఇలా భూమిపై ఉండే మనుషులు, ఇతర ప్రాణులతో పాటు నీటిలో జీవించే తిమింగలాలు, డాల్ఫిన్లు, చేపలు కూడా ఆత్మహత్య చేసుకుంటాయని అంటున్నారు. ఇందులో భాగంగా.. తీవ్ర ఒత్తిడి కారణంగా ఉద్దేశ్యపూర్వకంగా ఒడ్డుకు కొట్టుకురావడం.. లేదా, బలవంతంగా ఊపిరి బిగ బట్టుకుని ఉండిపోవడం వంటి చర్యలతో ఈ సముద్ర జీవులు ఆత్మహత్య చేసుకుంటాయని చెబుతున్నారు.

# సోమవారం ఉపవాసం ఉంటే కలిగే ఫలితాలు ఇవే..!



ఉపవాసానికి అన్ని మతాలలో చాలా ప్రాముఖ్యత ఉంది. ఉపవాసం ఉండటం వల్ల దైవ భక్తి మాత్రమే కాకుండా ఆరోగ్య ప్రయోజనాలు కూడా ఉంటాయి. దేవుడిని ప్రసన్నం చేసుకోవడానికి దేవుడికి ప్రత్యేకమైన రోజులలో ఉపవాసం ఉండటం చాలా మంది చేస్తారు. అయితే లయ కారుడు అయిన శివుడికి సోమవారం చాలా ప్రత్యేకం. శివుడి ఆజ్ఞ లేనిదే చీమ అయినా కుట్టదు అని అంటారు. దీనికి తగినట్టే ఆ శివయ్య అనుగ్రహం ఉంటేనే ఏ పనులు అయినా జరుగుతాయి. శివుడికి ఎంతో ముఖ్యమైన రోజు అయిన సోమవారం నాడు ఉపవాసం ఉంటే ఎలాంటి ఫలితాలు ఉంటాయో. శివుడిని సోమవారం రోజు ఎలా ఆరాధించాలో తెలుసుకుంటే హిందూ మతంలో సోమవారం శివుని ఆరాధనకు చాలా పవిత్రమైన దినం. ఈ రోజున శివ భక్తులు ఉపవాసం ఉండి శివలింగానికి జలాభిషేకం చేస్తారు, మంత్రాలు జపిస్తారు, రోజంతా శివుడి ప్రార్థనలో, శివుడి స్మరణలో గడుపుతారు.మత గ్రంథాల ప్రకారం సోమవారం ఉపవాసం ఉండటం వల్ల శివుని అనుగ్రహం, ఆశీస్సులు లభిస్తాయి. జీవితంలో ఆనందం, శ్రేయస్సు, శాంతి, కోరికలు నెరవేరుతాయి.

**ఉపవాసం :**సోమవారం ఉపవాసం మతపరమైన దృక్కోణం నుండి మాత్రమే కాకుండా ఆధ్యాత్మిక, మానసిక శాంతికి కూడా చాలా ముఖ్యమైనది. శివుడిని త్రిలోకేశ్వరుడు అని పిలుస్తారు. అంటే మూడు లోకాలకు ప్రభువు. ఆయనను ఆరాధించడం ద్వారా భక్తుడు జీవితంలోని ప్రతి రంగంలోనూ విజయం సాధిస్తాడు. ఈ ఉపవాసం స్వీయ నియంత్రణ, సహనం, భక్తికి చిహ్నం. ఇది వ్యక్తికి క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని గడపడానికి ప్రేరేపిస్తుంది. శివుడిని ప్రసన్నం చేసుకోవడానికి పార్వతిదేవి తీవ్రమైన తపస్సు చేసింది. సోమవారం ప్రత్యేక ఉపవాసం పాటించిందని శాస్త్రాలలో వివరించబడింది. ఆమె తపస్సుకు సంతోషించిన శివుడు ఆమెను తన జీవిత భాగస్వామిగా స్వీకరించాడు. ఈ కారణంగా ఈ ఉపవాసం వివాహం అయిన మహిళలకు చాలా శుభప్రదమట.

**పూజా విధానం :**

సోమవారం నాడు శివుడిని ప్రత్యేక పద్ధతిలో పూజించాలి. ఉదయం సూర్యోదయానికి ముందే లేచి స్నానం చేసి శుభ్రమైన బట్టలు ధరించాలి. ఉపవాసం ఉంటానని సంకల్పం చేసుకోవాలి. ఆ తర్వాత, ఇంట్లో లేదా ఏదైనా శివాలయంలో పూజా స్థలంలో శివుని విగ్రహాన్ని లేదా శివలింగాన్ని దర్శించుకుని పూజించాలి. ముందుగా శివలింగానికి నీరు, పాలు, పెరుగు, తేనె, నెయ్యి, గంగా జలం కలిపి అభిషేకం చేయాలి. ఇదే పంచామృత అభిషేకం. ఇది శివుడిని సంతోషపరుస్తుంది. దీని తరువాత మళ్ళీ స్వచ్ఛమైన నీటితో అభిషేకం చెయ్యాలి. ఆ తరువాత బెల్వ పత్రం, ధాతుర, తుమ్మి పువ్వులు పువ్వులు, అక్షతలు, భస్మం ను సమర్పించాలి. శివుడికి తెల్లని వస్త్రాలు సమర్పించాలి. పండ్లు, తీపి పదార్థాలు నైవేద్యం పెట్టాలి. ధూపం, దీపాలు వెలిగించి, శివునికి హారతి ఇచ్చి 'ఓం నమః శివాయ' మంత్రాన్ని.. మహామృత్యుంజయ మంత్రాన్ని జపించాలి. సోమవారం నాడు శివకథ వినడం, శివ కథ పారాయణ చేయడం చాలా శుభప్రదమని, ఫలవంతమైనదని శివ పురాణంలో చెప్పబడింది. శివచాలీసా, రుద్రాష్టకం కూడా పఠించవచ్చు. ఉపవాసం ఉండలేని వారు పండ్లు, పాలు తీసుకోవచ్చు. సాయంత్రం మళ్లీ శివుడి పూజ అయిన తరువాత రాత్రికి సాత్విక ఆహారం తీసుకోవాలి. ఇలా చేస్తే మనసుకు శాంతి, పాజిటివ్ ఎనర్జీ పెరుగుతాయి. అనుకున్న పనులు నెరవేరతాయి. శివుడి అనుగ్రహం లభిస్తుంది.

# కృనాల్ పాండ్యా విసిరేసే బంతులను ముంబై బ్యాటర్లు ఎలా ఫేస్ చేస్తారో



ఐపీఎల్ 2026లో భాగంగా నేడు డబుల్ హెడ్డర్స్ జరుగనున్నాయి. ఈ మధ్యాహ్నం 3:30 గంటలకు లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడబోతోంది గుజరాత్ టైటాన్స్. లక్నోలోని అటల్ బిహారీ వాజ్ పేయి ఏక్నాస్టేడియం దీనికి వేదిక. మరో మ్యాచ్ ముంబై ఇండియన్స్- రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య జరుగనుంది. ఈ సాయంత్రం 7:30 గంటలకు జరిగే ఈ గేమ్ కు వాంఖెడే స్టేడియం ఆతిథ్యాన్ని ఇవ్వనుంది.

కేరీర్ చివరి దశలో ఉన్న రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల మధ్య పోటీగా దీన్ని చూడొచ్చు. వాళ్లే ఈ మ్యాచ్‌కు ప్రత్యేకం.. ప్రధాన ఆకర్షణ కూడా. ఐపీఎల్ లో ఇప్పటికే ఈ దిగ్గజ ఆటగాళ్లు అద్భుతంగా ఆడుతున్నారు. తమ తమ జట్లకు మూలస్తంభాల్లా నిలిచారు. ఈ రెండు జట్లు కూడా రాజస్థాన్ రాయల్స్‌తో ఓడాయి. విజయం కోసం ఆతృతగా ఎదురు చూస్తోన్నాయి. హోమ్ పిచ్ కావడం ముంబై ఇండియన్స్ కు కలిసి వచ్చే అంశం. కృనాల్ పాండ్యా మరో అట్రాక్షన్ గా నిలువనున్నాడు. స్పిన్నరే అయినా బంతులను బుల్లెట్లలా సంధిస్తోన్నాడీ మధ్య. బౌన్సర్లు వేస్తోన్నాడు. అతన్ని ఎలా ఎదుర్కొంటారనేది ఈ సాయంత్రం తేలుతుంది.

ముంబై ఇండియన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ఐపీఎల్‌లో ఇప్పటివరకు మొత్తం 34 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ముంబై 19 మ్యాచ్‌లు గెలిచింది. 15 మ్యాచ్‌లలో ఓడింది. విజయాల్లో పెద్ద తేడా లేదు. ప్రతీసారీ హోరాహోరీగా తలపడ్డాయి. స్టేడియంలో పరుగుల వరద పారించాయి. ఈ సాయంత్రం జరిగే మ్యాచ్ కూడా ఇదే రేంజ్ లో ఉండొచ్చని సగటు అభిమాని ఆశిస్తోన్నాడు. మొదట ఎవరు బ్యాటింగ్ చేసినా 200 ప్లస్ స్కోర్ ఉండొచ్చు.

పిచ్ రిపోర్ట్..ముంబై వాంఖడే స్టేడియం పిచ్ భారీ స్కోర్లకు అనువుగా ఉంటుంది. బ్యాటింగ్‌కు పూర్తిగా అనుకూలంగా ఉండే ఈ పిచ్ పై పరుగుల వరద పారడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ పిచ్ పై పడే బంతి.. పేస్, బౌన్స్ ను అద్భుతంగా క్యారీ చేస్తుంది. బ్యాటర్లు ప్రారంభం నుంచే స్వేచ్ఛగా షాట్లు ఆడగలరు. ఇది ఐపీఎల్ లో అత్యంత బ్యాటింగ్ ఫ్రెండ్లీ పిచ్ లల్లో ఒకటి.ముంబై ఇండియన్స్ తుదిజట్టులో- రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా (కెప్టెన్), నమన్ ధీర్, మిచెల్ సాంట్నర్, శార్దూల్ ఠాకూర్, దీపక్ చాహర్, ట్రెంట్ బౌల్ట్, జస్‌ప్రీత్ బుమ్రా ఆడే అవకాశం ఉంది.

# వైభవ్ సూర్యవంశీ సంపాదన, ఆస్తుల విలువ ఎంతో తెలుసా..

వైభవ్ సూర్యవంశీ. ఇప్పుడు ఈ పేరు ఓ సంచలనం. ఐపీఎల్ వైభవ్ సూర్య వంశీ పేరు కాదు.. ఒక బ్రాండ్. అతి పిన్న వయసులో దిగ్గజాలైన బౌలర్లకు చుక్కలు చూపిస్తున్నాడు. బౌలర్ ఎవరైనా సరే.. బంతిని బౌండరీకి తరలించటమే అతని లక్ష్యం. యావత్ క్రికెట్ ఫ్యాన్స్ ప్రశంసలతో ముంచెత్తున్నారు. ప్రత్యర్థి టీంలకు చెమటలు పట్టిస్తున్న వైభవ్ సూర్య వంశీ ఆదాయ లెక్కలు అంతే సంచలనం. ఈ యువ కెరటం సంపాదన లెక్కలు మరీ ఆసక్తి కరం.వైభవ్ సూర్యవంశీ. గత ఏడాది ఐపీఎల్ తో ఆరంగేట్రం చేసి.. ప్రస్తుత సీజన్ లో సంచలనంగా ఎదిగాడు. వైభవ్ సూర్యవంశీ బ్యాటింగ్ కోసం యావత్ క్రికెట్ ఫ్యాన్స్ వేచి చూస్తున్నారు. వణికించే బౌలర్లకు సైతం చుక్కలు చూపిస్తున్నాడు. 15 ఏళ్ల వయసులో ఐపీఎల్ క్రికెట్ లో సంచలనాలు నమోదు చేస్తున్న ఈ కుర్రాడి సంపాదన పైన చర్చ



జరుగుతోంది. వచ్చే ఐపీఎల్ ఆక్షనలో వైభవ్ కోసం ఫ్రాంచైజీలు ఎంత పెట్టటానికైనా సిద్ధపడటం ఖాయంగా కనిపిస్తోంది. ఇప్పటికే ఆర్సీబీ, ముంబాయి ఇండియన్స్ వైభవ్ కోసం పోటీలో ఉన్నట్లు ఇప్పటికే ప్రచారం సాగుతోంది. అయితే, అసలు రాజస్థాన్ వైభవ్ ను వదులుకుంటుందా అనేది సందేహమే. ఎక్కడా గర్వం లేకుండా పూర్తిగా పరిణితి సాధించిన తరహాలో వైభవ్ ఆటతీరు అందరి ప్రశంసలు అందుకుంటోంది. ఇక, వైభవ్ ఆదాయం పైన ఆసక్తి కర అంశాలు వెలుగులోకి వస్తున్నాయి.ఐపీఎల్ 2026 వేలంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు వైభవ్ సూర్యవంశీని రూ.1.10 కోట్లకు సొంతం చేసుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యంత చిన్న వయస్కుడైన ఆటగాడిగా రికార్డు సృష్టించిన వైభవ్ ఒక్కో మ్యాచ్‌కు రూ. 15 లక్షలకు పైగా ఆదాయం వస్తోంది. లీగ్ దశలోని 14 మ్యాచ్‌లకు వైభవ్ సూర్యవంశీ చేసుకున్న ఒప్పందం మేరకు ఒక్కో మ్యాచ్‌కు సుమారు రూ. 7.85 లక్షల ఆదాయం సమకూరుతుంది. కాగా.. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఆదే ప్రతి మ్యాచ్‌కు అదనంగా రూ. 7.50 లక్షల మ్యాచ్ ఫీజు లభిస్తుంది. ఈ రెండు రకాల ఆదాయం కలిపితే, వైభవ్ ఒక్కో మ్యాచ్‌కు సుమారు రూ. 15.35 లక్షలు సంపాదిస్తున్నాడు. అదే విధంగా వీటితో సంబంధం లేకుండా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ పట్టాడు.

# మ్యాచ్ గెలిచినా.. ఆనందం లేకపాయె

ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్ ఎట్టకేలకు ఫామ్‌ను అందిపుచ్చుకున్నాడు. సెంచరీతో ట్రాక్ ఎక్కాడు. బౌలర్లపై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. అతను ఫామ్ లోకి రావడం అభిమానులను ఊపిరి పీల్చుకునేలా చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అనూహ్యంగా పుంజుకున్న ఈ ఓపెనర్ అద్భుతమైన శతకంతో తన సత్తా చాటాడు. జట్టు భారీ స్కోరు సాధించడంలో, ఘన విజయాన్ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.ఈ ఆనందం చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ కు దక్కలేదు. ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన కారణంగా అతనిపై భారీ ఫైన్ పడింది. ఈ సీజన్ లో కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించిన కేప్టెన్ల జాబితాలో అతను మూడోవాడు. మ్యాచ్ సందర్భంగా చెన్నై సూపర్ కింగ్స్ స్లో ఓవర్-రేట్‌ను కొనసాగించినందుకు గైక్వాడ్‌పై జరిమానా



పడింది.ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం ఇది జట్టుకు తొలి తప్పు కావడంతో అతడిపై 12 లక్షల రూపాయల జరిమానా విధించింది బీసీసీఐ. ఈ సీజన్ లో ఇప్పటికే శ్రేయాస్ అయ్యర్ రెండు సార్లు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడు. మార్చి 31న న్యూ చండీగఢ్‌లో పంజాబ్ కింగ్స్, గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్-రేట్ కారణంగా అతడు సీజన్‌లో మొదటిసారి జరిమానాకు గురయ్యాడు.

ఈ నెల 2న చెన్నైతో జరిగిన తదుపరి మ్యాచ్‌లోనే అయ్యర్ మళ్లీ నియమావళిని ఉల్లంఘించాడు. ఇది రెండో నేరం కావడంతో అతను 24 లక్షల రూపాయలను జరిమానాగా చెల్లించాల్సి వచ్చింది. గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా ఏప్రిల్ 8న ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో స్లో ఓవర్-రేట్ కారణంగా ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించాడు.మరోవైపు, బీసీసీఐ ఆదివారం ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ నితీష్ రాణాకూ జరిమానా విధించింది. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో అంపైర్‌తో వాగ్వాదానికి దిగినందుకు ఈ చర్య తీసుకున్నారు. 19వ ఓవర్‌లో ట్రిస్టన్ స్టబ్స్ గ్లోవ్స్ మార్చుకోవడానికి మ్యాచ్ అధికారి అనుమతించకపోవడం దీనికి కారణమైంది. స్టబ్స్ అవుట్ అయ్యాడు. దీంతో నితీష్ అంపైర్‌తో వాగ్వాదానికి దిగాడు.రాణాకు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళిలోని లెవెల్ 1 ఉల్లంఘన కింద మ్యాచ్ ఫీజులో విధించారు.

# ట్రాక్ ఎక్కేశాడు- కాచుకోండి ఇక



ఐపీఎల్ 2026 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ బ్యాట్స్‌మెన్ సంజూ శాంసన్ ఎట్టకేలకు ఫామ్‌ను అందిపుచ్చుకున్నాడు. సెంచరీతో ట్రాక్ ఎక్కాడు. బౌలర్లపై తనదైన శైలిలో విరుచుకుపడ్డాడు. అతను ఫామ్ లోకి రావడం అభిమానులను ఊపిరి పీల్చుకునేలా చేసింది. ఢిల్లీ క్యాపిటల్స్ తో శనివారం జరిగిన మ్యాచ్‌లో అనూహ్యంగా పుంజుకున్న ఈ ఓపెనర్ అద్భుతమైన శతకంతో తన సత్తా చాటాడు. జట్టు భారీ స్కోరు సాధించడంలో, ఘన విజయాన్ని అందుకోవడంలో కీలక పాత్ర పోషించాడు.సెంచరీ కోసం సంజు శాంసన్ తీసుకున్న బంతులు 52 మాత్రమే. అతని ఇన్నింగ్స్‌లో ఏకంగా బుల్లెట్ల వంటి 14 బౌండరీలు, మూడు భారీ సిక్సర్లు ఉన్నాయి. గత మూడు మ్యాచ్‌లలో వరుసగా 6, 7, 9 పరుగులకే పరిమితమైన అతను ఈ మ్యాచ్‌తో ఒక్కసారిగా గేర్ మార్చాడు. అద్భుతంగా పుంజుకున్నాడు. ఈ శతకం అతని ఐపీఎల్ కెరీర్‌లో నాలుగోది కాగా, చెన్నై సూపర్ కింగ్స్ తరఫున సాధించిన మొదటి శతకం ఇదే కావడం విశేషం.ఈ సెంచరీ ఇన్నింగ్స్‌లో శాంసన్ మరో మైలురాయిని కూడా అందుకున్నాడు. తన టీ20 కెరీర్‌లో మొత్తం 400 సిక్సర్లను బాదాడు. 52 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఉన్నప్పుడు పథుమ్ నిశ్శంక అతని క్యాచ్‌ను జారవిడిచాడు. దీంతో అనేక రికార్డులను తిరగరాశాడు. 2021లో ఐపీఎల్ లో చివరిసారిగా సెంచరీ చేశాడు సంజు. ఆ తర్వాత మళ్లీ శతకం ముఖం చూడటం ఇదే. ఈ ఐపీఎల్ సీజన్‌లో నమోదైన మొదటి శతకమూ ఇదే.

ఈ మ్యాచ్ లో శాంసన్ ఢిల్లీ బౌలర్లపై విరుచుకుపడి 56 బంతుల్లో 115 పరుగులు సాధించాడు. ఫలితంగా సీఎస్‌కే 20 ఓవర్లలో రెండు వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ శతకం సంజూ ఐపీఎల్ కెరీర్‌లోకెల్లా అత్యంత వేగవంతమైనది. 2019లో 55 బంతుల్లో సెంచరీ సాధించిన శాంసన్.. ఈసారి 52 బంతుల్లోనే ఈ ఘనత సాధించాడు. ఈ అద్భుత ప్రదర్శనతో తన పాత రికార్డును తానే బద్దలు కొట్టాడు.ఐపీఎల్‌కు ముందు జరిగిన టీ20 ప్రపంచ కప్ 2026లో సంజూ శాంసన్ కనబరిచిన ఆత్మవిశ్వాసాన్ని పెంచింది.

# లక్నో గడ్డపై దంచేసిన గిల్, బట్లర్.. గుజరాత్‌కు రెండో విజయం..

పంతొమ్మిదో సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ వరసగా రెండో విజయం సాధించింది. ఓపెనర్ సాయి సుదర్శన్(15) త్వరగా ఔటైనా శుభ్‌మన్ గిల్(56) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను సులువుగా ఎదుర్కొన్న జోస్ బట్లర్(60), గిల్ గుజరాత్‌ను గెలుపు దిశగా నడిపారు. రెండో వికెట్‌కు అర్ధ శతక భాగస్వామ్యం నెలకొల్పిన ఈ ద్వయం వెంటవెంటనే ఔటైనా.. వాషింగ్టన్ సుందర్(21 నాటౌట్) లాంఛనం పూర్తి చేశాడు. ఏడు వికెట్లతో గెలుపొందిన గుజరాత్ ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది.సొంత మైదానంలో పంజా విసరాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్(రూ+)కు భారీ షాకిచ్చింది గుజరాత్ టైటాన్స్. తొలుత ప్రసిధ్ కృష్ణ() సంచలన స్పెల్‌తో లక్నోను 164కే కట్టడి చేసిన గుజరాత్ మోస్తరు లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది. ఓపెనర్ సాయి సుదర్శన్(15) విఫలమైనా శుభ్‌మన్ గిల్(56) కెప్టెన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. లక్నో బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని గిల్.. జోస్ బట్లర్(60) స్కోర్ బోర్డును ఉరికించారు. గిల్ కళాత్మక షాట్లతో అలరించగా.. బట్లర్ స్కూప్, రివర్స్ స్వీప్



షాట్లతో చెలరేగాడు.రెండో వికెట్‌కు 84 పరుగులు జోడించిన గిల్‌ను ప్రిన్స్ యాదవ్ వెనక్కి పంపాడు. కాసేపటికే షమీ ఓవర్లో బట్లర్ సిక్సర్‌కు యత్నించి బౌండరీ వద్ద మర్క్‌రమ్ స్టన్నింగ్ క్యాచ్ పట్టగా వెనుదిరిగాడు. వెంట వెంటనే రెండు వికెట్లు పడినా.. వాషింగ్టన్ సుందర్(21 నాటౌట్)తో కలిసి రాహుల్ తెవాటియా(10 నాటౌట్)లు ఒత్తిడికి లోనవ్వలేదు. ప్రిన్స్ ఓవర్లో 4, 6 బాదిన సుందర్ లాంఛనం పూర్తి చేశాడు. దాంతో.. వరసగా సన్‌రైజర్స్, కోల్‌కతాపై గెలుపొందిన లక్నోకు ఓటమి తప్పలేదు.ప్రసిధ్ దెబ్బకు విలవిలపంతొమ్మిదో సీజన్‌లో హ్యాట్రిక్ కొట్టాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్ మోస్తర్ స్కోర్‌కే పరిమితమైంది. సొంత మైదానంలో చెలరేగిపోవాలనుకున్న లక్నో జట్టుకు గుజరాత్ టైటన్స్ పేసర్ ప్రసిధ్ కృష్ణ(4-28) షాకిచ్చాడు. పవర్ ప్లేలోనే కగిసో రబడ(1-54), ప్రసిధ్ ధాటికి రెండు వికెట్లు కోల్పోయిన లక్నో ఏ దశలోనూ పుంజుకోలేదు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన గుజరాత్ పేసర్లు లక్నో హిట్టర్లకు బ్యాట్ ఝులిపించే అవకాశమివ్వలేదు.ప్రసిధ్ ధాటికి 69కే మూడు వికెట్లు పడిన వేళ పవర్ హిట్టర్ ఆయుశ్ బదొని(9), నికోలస్ పూరన్(19)లు లక్నోను ఆదుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఈ ఇద్దరి సైతం వెనక్కి పంపిన ప్రసిధ్ స్కోర్ వేగానికి బ్రేకులు వేశాడు. కుర్రాళ్లు అబ్దుల్ సమద్(18), ముకుల్ చౌదరీ(18) మెరవగా.. ఆఖర్లో ఇంప్యాక్ట్ సబ్ జార్జ్ లిండే(16)ధనాధన్ ఆడడంతో చేయగలిగింది.

# టాస్ గెలిచిన ముంబై.. దిగ్గజాల పోరులో గెలుపు ఎవరిది..




పంతొమ్మిదో సీజన్‌లో మరో బిగ్ మ్యాచ్‌కు వేళైంది. భారత దిగ్గజాలు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలు అమీతుమీకి సిద్ధమయ్యారు. డబుల్ హెడర్ రెండో మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వాంఖడే స్టేడియంలో ముంబై ఇండియన్స్‌ను ఢీ కొడుతోంది.ఐపీఎల్ ఆరంభం నుంచి ఈ స్టేడియంలో ఆర్సీబీపై ఆధిపత్యం చెలాయిస్తున్న ముంబై ఇప్పుడు కూడా విజయంపై కన్నేసింది. భారీ స్కోర్లు నమోదయ్యే అవకాశమున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన హార్దిక్ పాండ్యా బౌలింగ్ తీసుకున్నాడు.

ముంబై తుది జట్టు : రోహిత్ శర్మ, రియాన్ రికెల్టన్(వికెట్ కీపర్), సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా(కెప్టెన్), నమన్ ధిర్, మిచెల్ శాంట్నర్, శార్దూల్ ఠాకూర్, బౌల్ట్, మయాంక్ మార్కండే, బుమ్రా.ఇంప్యాక్ట్ సబ్స్ -- షెర్ఫానే రూథర్‌ఫోర్డ్, కార్బిన్ బాస్చ్, అశ్వనీ కుమార్, రఘు శర్మ, రజ్ బవా.

ఆర్సీబీ తుది జట్టు : ఫిలిప్ సాల్ట్, విరాట్ కోహ్లీ, దేవ్‌దత్ పడిక్కల్, రజత్ పటిదార్(కెప్టెన్), టిమ్ డేవిడ్, జితేశ్ శర్మ(వికెట్ కీపర్), రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్, జాకబ్ డఫ్ఫీ, సుయాశ్ శర్మ.ఇంప్యాక్ట్ సబ్స్ -- రసిక్ దార్ సలాం, వెంకటేశ్ అయ్యర్, జాకబ్ బెథెల్, స్వప్నిల్ సింగ్, మంగేశ్ యాదవ్.

# లక్నోను పడగొట్టిన ప్రసిధ్.. గుజరాత్‌ను ఊరిస్తున్న లక్ష్యం..



సొంత మైదానంలో దుమ్మురేపాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్ అనూహ్యంగా తడబడింది. గుజరాత్ టైటాన్స్ పేసర్ ప్రసిద్ కృష్ణ(4-28), నిప్పులు చెరగడంతో లక్నో బ్యాటర్లు చేతులెత్తారు. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా ఓపెనర్ ఎడెన్ మర్క్‌రమ్(30), కెప్టెన్ రిషభ్ పంత్(18), గత మ్యాచ్ హీరో ముకుల్ చౌదరీ(18)లు రాణించడంతో లక్నో నిర్ణీత ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 164 పరుగులు చేసింది.పంతొమ్మిదో సీజన్‌లో హ్యాట్రిక్ కొట్టాలనుకున్న లక్నో సూపర్ జెయింట్స్ మోస్తర్ స్కోర్‌కే పరిమితమైంది. సొంత మైదానంలో చెలరేగిపోవాలనుకున్న లక్నో జట్టుకు గుజరాత్ టైటన్స్ పేసర్ ప్రసిధ్ కృష్ణ(4-28) షాకిచ్చాడు. పవర్ ప్లేలోనే కగిసో రబడ(1-54), ప్రసిధ్ ధాటికి రెండు వికెట్లు కోల్పోయిన లక్నో ఏ దశలోనూ పుంజుకోలేదు. కట్టుదిట్టంగా బౌలింగ్ చేసిన గుజరాత్ పేసర్లు లక్నో హిట్టర్లకు బ్యాట్ ఝులిపించే అవకాశమివ్వలేదు.ప్రసిధ్ ధాటికి 69కే మూడు వికెట్లు పడిన వేళ పవర్ హిట్టర్ ఆయుశ్ బదొని(9), నికోలస్ పూరన్(19)లు లక్నోను ఆదుకునే ప్రయత్నం చేశారు.

# ఆఖరి మెట్టుపై తడబడినా.. రజతంతో చరిత్ర సృష్టించిన ఆయుశ్



బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో భారత యువ షట్లర్ ఆయుష్ శెట్టి ఆఖరి మెట్టుపై తడబడ్డాడు. అదిరే ఆటతో ఫైనల్ చేరిన ఆయుష్ స్వర్ణానికి బదులు రజతంతోనే సరిపెట్టుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ టైటిల్ పోరులో భారత కుర్రాడి జైత్రయాత్రకు చైనా ఆటగాడు షీ యూ కీ చెక్ పెట్టాడు. మ్యాచ్ ఆరంభం నుంచి దూకుడుగా ఆడిన షీ వరస సెట్లలో జోరు చూపించి విజేతగా నిలిచాడు.చైనా వేదికగా జరుగుతున్న బ్యాడ్మింటన్ ఆసియా ఛాంపియన్‌షిప్స్‌లో ఆయుష్ శెట్టి సిల్వర్ మెడల్ సాధించాడు. సెమీస్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఈ కుర్రాడు ఫైనల్లో మాత్రం తేలిపోయాడు. వరస సెట్లలో షీ యూ కీ(చైనా) జోరు ముందు తలవంచిన ఆయుశ్ మ్యాచ్‌ను అప్పగించేశాడు.

తొలి సెట్‌ను 8-21తో కోల్పోయిన భారత షట్లర్ రెండో సెట్‌లోనూ పుంజుకోలేదు. 21-10తో గెలుపొందిన షీ పసిడి పతకాన్ని ఎగరేసుకుపోయాడు. 61 ఏళ్ల తర్వాత ఈ లీగ్‌లో పురుషుల సింగిల్స్ ఫైనల్ ఆడిన తొలి భారతీయుడిగా రానున్నాడు

# కోల్‌కతాకు గుడ్‌న్యూస్.. యార్కర్ కింగ్ వచ్చేస్తున్నాడు..



పంతొమ్మిదో సీజన్‌లో పరాజయా పరంపర కొనసాగిస్తున్న కోల్‌కతా నైట్ రైడర్స్ గుడ్‌న్యూస్. బోణీ కోసం నిరీక్షిస్తున్న కోల్‌కతాను గెలుపు తోవ తొక్కించేందుకు మథీశ పథిరనసిద్ధమవుతున్నాడు. పొట్టి ప్రపంచకప్ గాయం నుంచి కోలుకున్న పథిరన శ్రీలంక బోర్డు కొత్తగా ప్రవేశపెట్టిన ఫిట్‌నెస్ పరీక్షలో పాసయ్యాడు. తద్వారా నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ అందుకున్న ఈ యార్కర్ కింగ్ త్వరలోనే కేకేఆర్ స్క్వాడ్‌లో కలువనున్నాడు.మాజీ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్ బౌలింగ్ కష్టాలు తీరనున్నాయి. ప్రధాన పేసర్లు హర్షిత్ రానా, ఆకాశ్ దీప్‌లు దూరమవ్వడంతో భారీ స్కోర్లు సర్పించుకుంటున్న ఆ జట్టు రాత మార్చేందుకు పథిరన వస్తున్నాడు. ఫిట్‌నెస్ పరీక్షలో గట్టెక్కిన ఈ యువ పేసర్ ఒకటి రెండు రోజుల్లో కోల్‌కతా స్క్వాడ్‌లో చేరనున్నాడు. ఏప్రిల్ 14న చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌కు పథిరన అందుబాటులో ఉండే అవకాశముంది. గత సీజన్ వరకూ చెన్నైకి ఆడిన పథిరన ఈసారి ఆ జట్టుతో ప్రత్యర్థిగా తలపడనున్నాడు.మూడింటా ఓటమి

పంతొమ్మిదో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను దురదృష్టం వెంటాడుతోంది. ఇప్పటిరకూ ఆడిన నాలుగు మ్యాచుల్లో ఒకటి రద్దవ్వగా.. మూడింటా ఓటమిపాలైన కేకేఆర్ పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉంది. ప్లే ఆఫ్స్ రేసుకు గట్టి పోటీ నెలకొన్న ఈ పరిస్థితుల్లో ఇకపై ప్రతి మ్యాచ్‌ను భారీ తేడాతో.. మంచి రన్‌రేటుతో గెలిస్తేనే అజింక్యా రహానే బృందం ముందంజ వేసే అవకాశముంది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# శాస్త్రీయ సంగీతం నుంచి పాప్ వరకు.. ఆశా భోంస్లే సంగీత ప్రస్థానం





భారతీయ చలనచిత్ర సంగీత చరిత్రలో ఒక అద్భుత స్వర శకం ముగిసింది. ఎనిమిది దశాబ్దాల పాటు తన గాత్రంతో కోట్లాది మందిని ఉర్రూతలూగించిన దిగ్గజ గాయని ఆశా భోంస్లే (92) ఆదివారం కన్నుమూసింది. శనివారం సాయంత్రం తీవ్రమైన అలసట, ఛాతీ ఇన్ఫెక్షన్‌తో ముంబైలోని బ్రీచ్ కాండీ ఆసుపత్రిలో చేరిన ఆమె, పరిస్థితి విషమించడంతో ఐసీయూలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆశా మరణవార్త తెలుసుకున్న సినీ ప్రముఖులు ఆమెకి సోషల్ మీడియా వేదికగా సంతాపం తెలుపుతున్నారు.ఆశా భోంస్లే సంగీత ప్రస్థానంభారతీయ చలనచిత్ర సంగీత చరిత్రలో ఒక ధ్రువతారగా వెలిగిన ఆశా భోంస్లే ప్రస్థానం అద్భుతంగా సాగింది. 1933 సెప్టెంబర్ 8న మహారాష్ట్రలోని సాంగ్లీలో జన్మించిన ఆమె, ప్రముఖ శాస్త్రీయ సంగీత విద్వాంసుడు దీనానాథ్ మంగేష్కర్ వారసురాలిగా చిన్నతనంలోనే సంగీత ఓనమాలు నేర్చుకున్నారు. తండ్రి మరణం తర్వాత కుటుంబ భారమై తన 10వ ఏటనే (1943) 'మాఝా బల్' అనే మరాఠీ చిత్రం ద్వారా గాయనిగా తన ప్రయాణాన్ని ప్రారంభించి, 1948లో 'చునరియా' చిత్రంలోని "సావన్ ఆయా" పాటతో హిందీ చిత్రసీమలోకి అడుగుపెట్టారు.సమకాలీన గాయనులందరిలోనూ ఆశా భోంస్లేది ఒక విలక్షణమైన శైలి. కేవలం మెలోడీలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆధునిక సంగీతానికి ఆమె గొంతు కొత్త ప్రాణం పోసింది. ముఖ్యంగా సంగీత దర్శకుడు ఆర్.డి. బర్మన్‌తో ఆమె చేసిన ప్రయోగాలు విప్లవాత్మకమైనవి. "దమ్ మారో దమ్", "పియా తూ అబ్ తో ఆజా" వంటి సాంగ్స్‌తో ఆమె పాప్ ఐకాన్‌గా ఎదిగారు. అదే సమయంలో 'ఉమ్రావ్ జాన్' చిత్రంలో ఆమె పాడిన గజల్స్ విన్నవారు, ఈమె గొంతులో ఇంతటి శాస్త్రీయ పరిణతి ఉందా అని ఆశ్చర్యపోయారు. ఆ చిత్రానికి ఆమె తొలి జాతీయ అవార్డును కూడా అందుకున్నారు. 90ల కాలంలో ఏఆర్ రెహమాన్ సంగీతంలో 'రంగీలా' వంటి చిత్రాల్లో పాటలు పాడి, ఆ తరం కుర్రకారును సైతం ఉర్రూతలూగించారు.ఆమె రికార్డుల విషయానికొస్తే.. 20కి పైగా భారతీయ మరియు విదేశీ భాషల్లో సుమారు 12,000కు పైగా పాటలు పాడి, అత్యధిక స్టూడియో రికార్డింగ్స్ చేసిన గాయనిగా 2011లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సృష్టించారు. భారత ప్రభుత్వం ఆమెను విభూషణ్‌తో గౌరవించింది.



ముంబై: ప్రఖ్యాత గాయని ఆశా భోంస్లే ఇవాళ కన్నుమూశారు. ఆ సింగర్ పాడిన దమ్ మారో దమ్ సాంగ్ ఓ సూపర్‌హిట్. హిప్ కల్చర్‌ను ప్రజెంట్ చేసిన సాంగ్ అది. ఆ రోజుల్లో ఈ పాట ఓ బంపర్ హిట్. డ్రగ్ కల్చర్‌ను.. ఆ నాటికి తగ్గ రీతిలో ఈ ఫిల్మ్‌లో చూపించారు. 1971లో రిలీజైన హరే కృష్ణ హరే రామ్ చిత్రంలో ఓ సన్నివేశంలో దమ్ మారో దమ్ సాంగ్ వస్తుంది. జీనత్ అమన్ పాత్ర ఈ సాంగ్ పాడుతుంది. ఆర్డీ బర్మన్ అందించిన సంగీతం ఓ హైలెట్. పాశ్చాత్య సంప్రదాయం వైపు మొగ్గ చూపుతున్న యువతను అడ్డుకోవాలన్న ఉద్దేశంతో ఆ సాంగ్ సీక్వెన్స్‌ను రూపొందించారు. వాస్తవానికి ఫిల్మ్‌లో ఈ పాట ముందు అనుకోలేదు. కానీ డ్రగ్ సీన్‌ను క్రియేట్ చేసే సమయంలో దాన్ని మరింత ఎఫెక్ట్‌గా ప్రజెంట్ చేయాలనుకున్నారు. ఆ సమయంలో రైటర్ ఆనంద్ భక్షీ రాసిన కొన్ని పదాలు సంగీత దర్శకుడు ఆర్డీ బర్మన్‌ను ఆకట్టుకున్నాయి. ఆ తర్వాత ఈ పాట కట్టేశారు.ఆ నాటి హిప్పీ కల్చర్‌లో ఉన్న మజాను.. సింగర్ ఆశా భోంస్లే తన వాయిస్‌లో వినిపించారు. మత్తులో చిత్తై తూగుతున్నట్లుగా ఆమె తన స్వరాన్ని పలికించారు. డ్రగ్ బానిసల భావోద్వేగాన్ని ఆశా భోంస్లే తన వాయిస్ రూపంలో అత్యద్భుతంగా ఒలికించారు. నేపాల్ బ్యాక్‌డ్రాప్‌లో ఈ పాటను షూట్ చేశారు.

## అనంత్ అంబానీ బర్త్ డే వేడుకలు.. భార్య గౌరీతో కలిసి చిందేసిన షారుఖ్



జామ్‌నగర్‌లో అనంత్ అంబానీ 31వ పుట్టినరోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగిన సంగతి తెలిసిందే. ఈ వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన భజన సంధ్యలో బాలీవుడ్ అగ్ర తారలు సందడి చేశారు. ప్రముఖ గాయకుడు కైలాష్ ఖేర్ తన అద్భుతమైన గాత్రంతో "బమ్ లహరి" పాటను పాడుతుండగా, బాలీవుడ్ బాద్‌షా షారుఖ్ ఖాన్ మరియు ఎనర్జిటిక్ స్టార్ రణవీర్ సింగ్ భక్తి పారవశ్యంలో మునిగిపోయి డ్యాన్స్ చేశారు. ముఖ్యంగా షారుఖ్ ఖాన్ తన భార్య గౌరీ ఖాన్‌తో కలిసి ఎంతో క్లాసీగా స్టెప్పులు వేయడం అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. నలుపు రంగు దుస్తుల్లో షారుఖ్, గ్రే కలర్ సూట్‌లో గౌరీ ఖాన్ జంటగా డ్యాన్స్ చేస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.

ఈ కార్యక్రమంలో కేవలం భజనలే కాకుండా, సాంప్రదాయ గర్బా డ్యాన్స్ కూడా హైలైట్‌గా నిలిచింది. నటి జాన్వీ కపూర్ మరియు రణవీర్ సింగ్ కలిసి గర్బా ఆడి వేడుకలో మరింత ఉత్సాహాన్ని నింపారు. సల్మాన్ ఖాన్, అనన్యా పాండే వంటి ఇతర ప్రముఖులు కూడా ఈ వేడుకలో పాల్గొని అనంత్ అంబానీకి శుభాకాంక్షలు తెలిపారు.

## కృష్ణంరాజు ప్రభాస్ ఆహార రహస్యాలు బయటపెట్టిన శ్యామలాదేవి.. పులస చేపల పులుసు ఫుల్ ఇష్టం..

దివంగత రెబల్ స్టార్ కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి తాజాగా కృష్ణంరాజు వ్యక్తిత్వం, ఆహార అలవాట్లు, అలాగే మేనల్లుడు ప్రభాస్ గురించి పలు ఆసక్తికర విషయాలు వెల్లడించారు. ఈ విషయాలు ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. కృష్ణంరాజు భోజనానికి ఎంత ప్రాధాన్యం ఇస్తారో శ్యామలాదేవి వివరించారు. ఇంటికి వచ్చిన అతిథుల అభిరుచులను ముందుగానే తెలుసుకుని, వారికి నచ్చిన వంటకాలను ప్రత్యేకంగా తయారు చేయించేవారని చెప్పారు. చేపల పులుసు, బిర్యానీ, రొయ్యల కూర, పులావ్--రసం కలయిక ఆయనకు ఎంతో ఇష్టమని పేర్కొన్నారు.ముఖ్యంగా పులస చేపల పులుసు అంటే కృష్ణంరాజుకు అమితమైన ఇష్టం. గోదావరి జిల్లాల నుంచి మంచి పులస చేప దొరికితే వెంటనే తెప్పించి వండించేవారని తెలిపారు. ఆ వంటకాన్ని ఎలా తయారు చేయాలో కూడా తనకే నేర్పారని ఆమె గుర్తుచేసుకున్నారు.ప్రభాస్ కూడా పులస చేపల పులుసుకు పెద్ద అభిమానినే అని శ్యామలాదేవి తెలిపారు. డైట్‌లో ఉన్నప్పటికీ, "పెద్ద బాజి.. ఈ రోజు నాకు చీట్ డే" అంటూ ఇష్టంగా తినేవాడని నవ్వుతూ చెప్పారు. కృష్ణంరాజు వంటకాలను రుచి చూడకుండానే కేవలం వాసనతోనే ఉప్పు సరిపోయిందా లేదా చెప్పగలిగేవారని శ్యామలాదేవి వెల్లడించారు. ఇది ఆయనకు ఉన్న ప్రత్యేకమైన గుణమని చెప్పారు. కృష్ణంరాజు అతిథి సత్కారంలో ఎంతో ముందుండేవారని, విదేశాల నుంచి వచ్చిన స్నేహితులకూ వారి అభిరుచులకు తగ్గ వంటకాలు చేయించేవారని చెప్పారు. షాపింగ్ విషయంలో



కూడా ఆయనకు ప్రత్యేకమైన స్టైల్ ఉండేదని, నచ్చిన వస్తువులు దొరికితే డజన్ల కొద్దీ కొనేవారని వివరించారు.విదేశీ పర్యటనల సమయంలో కుటుంబ సభ్యులకు ఎన్నో బహుమతులు తీసుకొచ్చేవారని, ముఖ్యంగా ప్రభాస్ ఇచ్చిన రోలెక్స్ వాచ్‌ను ఎంతో ప్రేమగా చూసుకునేవారని తెలిపారు. కృష్ణంరాజు మరణం తర్వాత కుటుంబం తీవ్ర మనోవేదనలో ఉన్నప్పుడు, ప్రభాస్ తనకు ఎంతో ధైర్యం ఇచ్చాడని శ్యామలాదేవి అన్నారు. కుటుంబాన్ని దగ్గరగా ఉంచి, మానసికంగా నిలబెట్టాడని చెప్పారు. ప్రభాస్ కూడా తన పెదనాన్నలా భోజనప్రియుడేనని శ్యామలాదేవి తెలిపారు. షూటింగ్ సెట్‌లో ఒంటరిగా తినకుండా, 10--20 మందితో కలిసి భోజనం చేయడం అతని అలవాటని చెప్పారు. అందరికీ భోజనం పెట్టడం అతని ప్రత్యేకత అని పేర్కొన్నారు. ప్రభాస్ కోసం ప్రత్యేక కుకింగ్ టీమ్ ఉంటుందని, రోజుకు లక్షల రూపాయల విలువైన వంటకాలు సిద్ధం చేసి యూనిట్ సభ్యులకు వడ్డిస్తారనే సమాచారం కూడా వినిపిస్తోంది. మటన్, చికెన్, చేపలు, రొయ్యలు, మెనూలో ఉంటాయని తెలుస్తోంది.

## బాక్సాఫీస్ దగ్గర 'డెకాయిట్' దూకుడు.. అడివి శేష్ కెరీర్‌లోనే భారీ ఓపెనింగ్స్

టాలీవుడ్ హీరో అడివి శేష్ నటించిన తాజా చిత్రం డెకాయిట్ బాక్సాఫీస్ వద్ద సత్తా చాటుతోంది. విడుదలైన మొదటి రోజునుంచే మంచి టాక్ తెచ్చుకున్న ఈ సినిమా, రెండు రోజుల్లోనే భారీ వసూళ్లు సాధించి ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. ఈ చిత్రం అడివి శేష్ కెరీర్‌లోనే అత్యుత్తమ ఓపెనింగ్స్ సాధించిన సినిమాగా నిలవడం విశేషం. ప్రపంచవ్యాప్తంగా తొలి రెండు రోజుల్లోనే సుమారు రూ.28 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించింది. మొదటి రోజు రూ.15 కోట్లు, రెండో రోజు రూ.13 కోట్లు రాబట్టడం ద్వారా ఈ సినిమా మంచి కలక్షన్లను కొనసాగిస్తోంది. ఇక హిందీ వెర్షన్ కూడా ఆశించిన దానికంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తోంది. మొదటి రోజు రూ.1.3 కోట్లు వసూలు చేసిన ఈ చిత్రం, రెండో రోజు



రూ.1.75 కోట్లకు పెరగడం గమనార్హం.సాధారణంగా రెండో రోజు డ్రాప్ కనిపించే సందర్భాల్లో, ఈ సినిమా మాత్రం గ్రోత్ నమోదు చేయడం ప్రత్యేకంగా చెప్పుకోవాలి. అంతేకాదు, విదేశాల్లో కూడా 'డెకాయిట్' మంచి రన్ కొనసాగిస్తోంది. ముఖ్యంగా అమెరికా మార్కెట్‌లో బలమైన వసూళ్లు సాధిస్తూ, ఇప్పటికే $1 మిలియన్ మార్క్‌ను దాటడం చిత్ర బృందానికి పెద్ద ప్లస్‌గా మారింది. ఎమోషనల్ ఫీల్ గుడ్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిన ఈ సినిమాలో మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించింది. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ ఇద్దరి నటన కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ముఖ్యంగా శేష్ తన పాత్రలో చూపిన ఇంటెన్సిటీ, భావోద్వేగాలు సినిమాకు ప్రధాన బలం అయ్యాయి.సినిమా టేకింగ్, మేకింగ్ విలువలు, కథనం అన్నీ కలిసి ఈ చిత్రాన్ని మరింత బలంగా నిలబెట్టాయి. ప్రేక్షకుల నుంచి పాజిటివ్ టాక్ రావడంతో వీకెండ్‌లో కలెక్షన్లు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాతలు సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ నిర్మించారు.

## హ్యాట్రిక్ హిట్స్ తర్వాత బ్రేక్.. 'లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ'తో ప్రదీప్ రంగనాథన్‌కు పెద్ద షాక్



ఎలాంటి సినీ బ్యాక్‌గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి, దర్శకుడిగా--హీరోగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రదీప్ రంగనాథన్ ప్రస్తుతం తన కెరీర్‌లో కీలక దశను ఎదుర్కొంటున్నట్లు కనిపిస్తోంది. వరుసగా బ్లాక్‌బస్టర్ హిట్స్ అందుకున్న ఆయనకు, తాజా చిత్రం 'లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ' ఊహించని షాక్ ఇచ్చినట్లుగా ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ సినిమాను దర్శకుడు విఘ్నేష్ శివన్ తెరకెక్కించగా, హీరోయిన్‌గా కృతిశెట్టి నటించారు. ఈ చిత్రాన్ని నయనతార నిర్మించారు. పలు వాయిదాల తర్వాత ఏప్రిల్ 10న విడుదలైన ఈ ఫ్యూచరిస్టిక్ లవ్ స్టోరీకి ప్రేక్షకుల నుంచి మిశ్రమ స్పందన వచ్చింది.కాన్సెప్ట్ కొత్తగా ఉన్నప్పటికీ, కథనాన్ని ఆసక్తి కరంగా నడిపించలేకపోయారని విమర్శలు వస్తున్నాయి. ప్రదీప్ తన పాత్రలో బాగా నటించినా, మిగతా అంశాలు సినిమాను నిలబెట్టలేకపోయాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. 'లవ్ టుడే' కేవలం రూ.5 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కి రూ.100 కోట్లకు పైగా వసూళ్లు సాధించడం విశేషం. అనంతరం వచ్చిన సినిమాలు కూడా భారీ విజయాలు సాధించడంతో, హ్యాట్రిక్ ?100 కోట్ల గ్రాస్ అందుకున్న హీరోగా అరుదైన రికార్డు సృష్టించాడు.'లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ' మొదటి రెండు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా సుమారు రూ.22 కోట్ల గ్రాస్ రాబట్టినట్లు సమాచారం. అయితే మిక్స్‌డ్ టాక్ కారణంగా ఫస్ట్ వీకెండ్ తర్వాత కలెక్షన్లు పడిపోయే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి .ప్రదీప్ రంగనాథన్ కెరీర్ ప్రారంభం నుంచే విజయవంతంగా సాగింది.కోమాలితో దర్శకుడిగా పరిచయం, లవ్ టుడేతో హీరోగా సెన్సేషన్, తరువాత వచ్చిన చిత్రాలు కూడా భారీ వసూళ్లు సాధించాయి. అయితే లవ్ ఇన్స్యూరెన్స్ కంపెనీ కాస్త నిరాశపరిచేలా ఉంది. తమిళనాడులో రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

## 'ధురంధర్ 2' నుంచి 'డెస్టినీ మన్ అత్కేయా' ఫుల్ వీడియో సాంగ్ విడుదల




ప్రముఖ దర్శకుడు ఆదిత్య ధర్ దర్శకత్వంలో రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్: ది రివెంజ్' బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పటివరకు దాదాపు రూ.1700 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది ఈ చిత్రం. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాలోని 'డెస్టినీ మన్ అత్కేయా' అనే పాటకు సంబంధించిన ఫుల్ వీడియోను చిత్రబృందం తాజాగా విడుదల చేసింది. ఈ వీడియో ప్రస్తుతం ఇంటర్నెట్‌లో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. శాశ్వత్ సచ్‌దేవ్ స్వరపరిచిన ఈ గీతం ఆధునిక ర్యాప్ మరియు సాంప్రదాయ సూఫీ సంగీతాల అద్భుత కలయికగా నిలిచింది. వైభవ్ గుప్తా, షాజాద్ అలీ, మరియు టోకెన్ తమ గాత్రంతో ఈ పాటకు ప్రాణం పోశారు. ముఖ్యంగా అండర్ కవర్ ఏజెంట్‌గా రణవీర్ సింగ్ పవర్‌ఫుల్ యాక్షన్ ఆకట్టుకుంటున్నాయి.

## 'జన నాయగన్' లీక్ వివాదం.. సెన్సార్ బోర్డు క్లారిటీ, లీక్ వార్తలు నిరాధారం

దళపతి విజయ్ నటించిన జన నాయగన్ సినిమా రిలీజ్‌కు ముందే ఆన్‌లైన్‌లో లీక్ అయిందన్న వార్తలు సినీ ఇండస్ట్రీలో తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై అభిమానులు, సినీ ప్రముఖులు ఆందోళన వ్యక్తం చేయగా.. తాజాగా సీబీఎఫ్‌సీ అధికారికంగా స్పందిస్తూ కీలక ప్రకటన విడుదల చేసింది. సెన్సార్ బోర్డు ప్రకారం.. 'జన నాయగన్' మూవీ లీక్ అయ్యిందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేసింది. తమ వద్ద ఉన్న భద్రతా వ్యవస్థలు అత్యంత కట్టుదిట్టంగా ఉంటాయని తెలిపింది. ముఖ్యంగా సినిమా కంటెంట్‌ను రక్షించేందుకు కీ డెలివరీ మెసేజ్ సిస్టమ్‌ను ఉపయోగిస్తున్నామని వివరించింది. ఈ విధానం ద్వారా సినిమా కాపీకి యాక్సెస్ పూర్తిగా పాస్‌వర్డ్ ఆధారంగా ఉండటంతో అనధికారికంగా లీక్ అయ్యే అవకాశం చాలా తక్కువగా ఉంటుందని పేర్కొంది.అలాగే, సినిమా డిజిటల్ సినిమా ప్యాకేజీ మార్చి 17న ముంబైలో అధికారికంగా నిర్మాతకు అందజేసినట్లు వెల్లడించింది. ఆ తరువాత నుంచి ఆ కంటెంట్ పూర్తిగా నిర్మాత ఆధీనంలోనే ఉందని సీబీఎఫ్‌సీ స్పష్టం



చేసింది. మరోవైపు, సినిమా లీక్ అంశంపై చిత్ర నిర్మాణ సంస్థ పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ కొనసాగుతోంది. సోషల్ మీడియాలో లింకులు షేర్ చేసిన ఐదుగురిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసినట్లు సమాచారం. వైరల్ అవుతున్న వీడియోల్లో కనిపించిన వాటర్‌మార్క్ ఆధారంగా లీక్ ఎక్కడి నుంచి జరిగిందనే దానిపై దర్యాప్తు జరుగుతోంది. చిత్ర బృందం కూడా ఈ విషయంపై కఠినంగా స్పందిస్తూ.. లీక్ అయిన కంటెంట్‌ను డౌన్‌లోడ్ చేయడం, షేర్ చేయడం, చూడడం కాపీరైట్ చట్టాల ప్రకారం నేరమని హెచ్చరించింది. ఇప్పటికే పలు లింకులను తొలగించినట్లు తెలుస్తోంది.అదే సమయంలో, ఈ సినిమా సెన్సార్ క్లియరెన్స్ విషయంలో కూడా ఆలస్యం జరుగుతోంది. మొదట సంక్రాంతికి విడుదల కావాల్సిన ఈ చిత్రం, సెన్సార్ ప్రక్రియ పూర్తికాకపోవడంతో వాయిదా పడింది. ప్రస్తుతం రివైజింగ్ కమిటీ పరిశీలనకు వెళ్లిన ఈ సినిమా క్లియరెన్స్ ఎప్పుడు వస్తుందన్నది ఇంకా అనిశ్చితంగానే ఉంది. ఈ ఘటనపై కోలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకూ పలువురు సినీ ప్రముఖులు స్పందిస్తూ.. పైరసీకి వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. సినిమాలను థియేటర్లలోనే చూడాలని, పైరసీని కోరుతున్నారు.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861